AKANDA BHOOMI
RNI : APTEL/2022/84042

# అఖండ భూమి

ఎడిటర్ : యం. ఈశ్వరయ్య
సంచలన దినపత్రిక

సంపుటి : 03 సంచిక : 147 ఛీఫ్ ఎడిటర్ : ఈశ్వరయ్య పేజిలు : 08, ఆదివారం 06-07-2025 సెల్ : 9440912389, 9490315559 వెల రూ. 2 రూ/

Published From kurnool : Circulated at Srikakulam,VishakaPatanam,Vijayanagaram, East Godavari, West Godavari, Krishna, Guntur, Prakasam, Nellore, Chittoor, Kurnool,




తదుపరి బౌద్ధమత గురువు ఎంపికపై చైనాకు దలైలామా కౌంటర్



అమరావతికి మరో 20 వేల ఎకరాలు... సీఆర్డీఏ గ్రీన్ సిగ్నల్

## ప్రకృతి వైద్య సేవలు అందుబాటులోకి వస్తాయి



- గుంటూరు జిల్లాకు కేంద్ర ప్రభుత్వం శుభవార్త
- రూ.94 కోట్ల వ్యయంతో యోగా, నాచురోపతీ కేంద్రానికి ఆమోదం
- ప్రతిపాడు మండలం నెడింపాలెంలో 15 ఎకరాల్లో ఏర్పాటు

## ఆగస్టు 7 నుంచి రాష్ట్రవ్యాప్తంగా ‘అక్షర ఆంధ్ర’ కార్యక్రమం

యూడైస్ నమోదు ప్రక్రియను పకడ్బందీగా చేపట్టాలి

ప్రతి మూడు నెలలకు ఒకసారి నియోజకవర్గాల్లో జాబ్ మేళాల నిర్వహణ

ఉద్యోగాల కల్పనకు మిషన్ మోడ్ తో తీసుకెళతాం

పది తర్వాత చదువు ఆపొద్దు...

ప్రతి విద్యార్థి కాలేజీలో చేరాలి

చదువు మానేసి ఎవరూ ఇంట్లో ఉండకూడదు

ప్రత్యేక అవసరాల విద్యార్థులకు మార్కుల విధానంలో కీలక మార్పులు

ప్రతి విద్యార్థి ఎక్కడ చేరారో ట్రాక్ చేయాలి

నైపుణ్యం పోర్టల్... ఉద్యోగాల కల్పనకు మిషన్ మోడ్ తో తీసుకెళతాం: మంత్రి నారా లోకేశ్

రాష్ట్రంలో 20 లక్షల ఉద్యోగాల కల్పనే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం చర్యలు

సెప్టెంబర్ 1 నాటికి ‘నైపుణ్యం’ పోర్టల్ ప్రారంభించాలని అధికారులకు మంత్రి లోకేష్ ఆదేశం

ఐటీఐల అభివృద్ధి కోసం కేంద్ర ప్రభుత్వం నుంచి రూ.600 కోట్ల నిధులు కేటాయింపు

విదేశీ ఉద్యోగాల కోసం దేశాల రాయబార కార్యాలయాలతో సంప్రదింపులు జరపాలని సూచన

పోర్టల్‌లో రిజిస్టర్ చేసుకుంటే ఆటోమేటిక్‌గా రెజ్యూమ్ తయారయ్యేలా ఏర్పాట్లు

పదో తరగతి పూర్తి చేసిన తర్వాత ఏ ఒక్క విద్యార్థి కూడా చదువు మానేయకుండా, ప్రతి ఒక్కరూ ఇంటర్మీడియట్ లేదా వృత్తి విద్యా కోర్సుల్లో తప్పనిసరిగా చేరేలా చర్యలు తీసుకోవాలని విద్యాశాఖ మంత్రి



## టీడీపీ ఆగడాలకు అడ్డూ అదుపు లేకుండా పోయింది




- రాష్ట్రంలో ఆటవిక పాలన నడుస్తోందని వైసీపీ నేత, మాజీ మంత్రి మేరుగు నాగార్జున ఆరోపించారు.
- మన్నవ గ్రామ సర్పంచ్, వైఎస్సార్సీపీ నేత బొనిగల నాగమల్లేశ్వరరావుపై జరిగిన దాడికి సీఎం చంద్రబాబు నాయుడు బాధ్యత వహించాలని డిమాండ్ చేశారు.

రాష్ట్రంలో ఆటవిక పాలన నడుస్తోందని వైసీపీ నేత, మాజీ మంత్రి మేరుగు నాగార్జున ఆరోపించారు.

## బిగ్ బ్యూటిఫుల్ బిల్లుకు సభ ఆమోదం

అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ కల సాకారమైంది.




వాషింగ్టన్: అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ కల సాకారమైంది. ట్రంప్ కలల మిగతా 2లో

## తాలిబాన్ ప్రభుత్వాన్ని అధికారికంగా గుర్తించిన రష్యా..

తాలిబాన్ సర్కార్‌ను గుర్తించిన మొట్టమొదటి దేశంగా రష్యా రికార్డు

మాస్కోలో కొత్త ఆఫ్ఘన్ రాయబారి నియామకానికి ఆమోదం

రష్యా నిర్ణయాన్ని స్వాగతించిన తాలిబాన్లు



ప్రపంచ రాజకీయాల్లో కీలక పరిణామం చోటుచేసుకుంది. ఆఫ్ఘనిస్థాన్ లోని తాలిబాన్ ప్రభుత్వాన్ని రష్యా అధికారికంగా గుర్తించింది. 2021లో తాలిబాన్లు అధికారాన్ని హస్తగతం మిగతా 2లో

## రష్యాకు 30 వేల మంది ఉత్తర కొరియా సైనికులు

ఉక్రెయిన్‌తో యుద్ధంలో రష్యాకు మరింత సహకారం అందించేందుకు ఉత్తర కొరియా సిద్ధమవుతోంది



ఉక్రెయిన్‌తో యుద్ధంలో రష్యాకు మరింత సహకారం అందించేందుకు ఉత్తర కొరియా సిద్ధమవుతోంది. ఉక్రెయిన్ మిలటరీ నిఘా వర్గాల సమాచారం మేరకు.. దాదాపు 30,000 మంది మిగతా 2లో

## కాంగ్రెస్ పాలన బీసీలకు న్యాయం చేయలేకపోయింది



- దేశానికి బీసీ వర్గానికి చెందిన వ్యక్తిని ప్రధానిగా చేసిన ఘనత భారతీయ జనతా పార్టీదేనని కేంద్ర హోంశాఖ మంత్రి బండి సంజయ్ కుమార్ అన్నారు.
- రాజన్న సిరిసిల్ల జిల్లా కోనరావుపేట మండలంలోని మరిమడ్ల గ్రామంలో ఉన్న ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ స్కూల్‌లో నిర్వహించిన భవన నిర్మాణ పనులు, కాంపౌండ్ వాల్ శంకుస్థాపన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు.
- స్కూల్ విద్యార్థుల వసతులు, సమస్యలు తెలుసుకునేందుకు హాస్టల్‌లో విద్యార్థులతో మాట్లాడారు. మిగతా 2లో

## పార్టీ పదవులను క్యాజువల్‌గా తీసుకోవద్దు

తెలంగాణలో వచ్చే పదేళ్లు మనదే అధికారం

2029 ఎన్నికల నాటికి కొత్త నాయకత్వం సిద్ధం కావాలి

ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లాలని పిలుపు

ఒక్కటి తగ్గినా క్షమాపణ చెబుతా : సీఎం రేవంత్ రెడ్డి సవాల్

అసెంబ్లీ, పార్లమెంట్ స్థానాలు పెరిగే అవకాశం ఉంది... శ్రేణులు సిద్ధంగా ఉండాలి: సీఎం రేవంత్ రెడ్డి

నియోజకవర్గాల పునర్విభజన, మహిళా రిజర్వేషన్లు రాబోతున్నాయన్న రేవంత్

తాను చెప్పిన లెక్కల్లో ఒక్కటి తక్కువైందని ఎవ్వరు నిరూపించినా క్షమాపణ చెబుతానని సీఎం రేవంత్ రెడ్డి సవాల్ చేశారు.

తాము అధికారంలోకి వచ్చిన మొదటి ఏడాదిలోనే 60 వేల ప్రభుత్వ ఉద్యోగ నియామక పత్రాలు అందించామని పేర్కొన్నారు.

మోడీ, కేసీఆర్, కేటీఆర్ దీనిపై చర్చ పెట్టాలని, ఒక్క ఉద్యోగం తక్కువ ఇచ్చినట్టు నిరూపించినా వారి కాళ్ళ ముందు క్షమాపణ చెప్పేందుకు సిద్ధమని ఛాలెంజ్ విసిరారు.

బీఆర్ఎస్ పాలనలో యువతను గొర్రెలు, బర్రెలు కాయాలని, చెప్పులు కుట్టుకోవాలని, చేపలు పట్టుకోవాలని వారి కులవృత్తుల్లోకి మళ్ళీ వాళ్ళని నెట్టాలని చూశారని అన్నారు.

తాము మాత్రం తెలంగాణ బిడ్డలు ప్రభుత్వ ఆఫీసర్లయి, మంచి ఉన్నత స్థానాలకు ఎదిగేందుకు ఉద్యోగ నోటిఫికేషన్లు ఇచ్చి, వాటిని సకాలంలో పూర్తి చేస్తున్నామని తెలియజేశారు.

తాను చెప్పిన లెక్కల్లో ఒక్కటి తక్కువైందని ఎవ్వరు నిరూపించినా క్షమాపణ చెబుతానని సీఎం రేవంత్ రెడ్డి సవాల్ చేశారు. హైదరాబాద్ లోని ఎల్బీ స్టేడియంలో నిర్వహించిన కాంగ్రెస్ సామాజిక న్యాయ సమర భేరి సభలో సీఎం రేవంత్ రెడ్డి పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా.. తాము అధికారంలోకి వచ్చిన మొదటి ఏడాదిలోనే మిగతా 2లో



## మగధీర డైలాగులు వద్దు రేవంత్‌రెడ్డి



- ‘రేవంత్‌రెడ్డి.. మగధీర సినిమాలో డైలాగ్‌లు వద్దు.
- 100కి ఒక్కటి తగ్గకుండ ఎమ్మెల్యేలను గెలిపిస్తా..
- నేనే సీఎంగా ఉంటా అని ఊహాలోకంలో విహరిస్తున్నారు.

‘రేవంత్‌రెడ్డి.. మగధీర సినిమాలో డైలాగ్‌లు వద్దు. 100కి ఒక్కటి తగ్గకుండ ఎమ్మెల్యేలను గెలిపిస్తా.. నేనే సీఎంగా ఉంటా అని ఊహాలోకంలో విహరిస్తున్నారు. మిగతా 2లో

## పవన్‌కు సోయి లేదు.. బాబు స్క్రిప్ట్ చదువుతున్నారు


డిప్యూటీ సీఎం పవన్‌కు రాష్ట్రంపై సోయి లేదు

చంద్రబాబు ఇచ్చిన స్క్రిప్టునే పవన్ చదువుతున్నారు

రాష్ట్రంలో దాడులు చేస్తోంది టీడీపీ గూండాలే

వైఎస్సార్సీపీ నేతలపై అక్రమ కేసులు పెడుతున్నారు

రాజకీయాలు నేర్చుకోవాలని పవన్‌కు హితవు



ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్‌కు రాష్ట్రంలో ఏం జరుగుతుందో సోయి లేదని, ఆయన ముందుగా రాజకీయాలు నేర్చుకోవాలని

## ‘స్వరాజ్యం’ రక్షణకు కట్టుబడి ఉన్నాం..



‘ఆపరేషన్ సిందూర్’ ప్రత్యక్ష ఉదాహరణ: అమిత్ షా

పూణెలో నేషనల్ డిఫెన్స్ అకాడమీలో మాట్లాడిన అమిత్ షా

‘ఆపరేషన్ సిందూర్’తో దేశ సత్తా చాటామన్న హోంమంత్రి

పహల్గామ్ దాడికి ప్రతీకారంగా పాక్ ఉగ్రశిబిరాల ధ్వంసం

దేశ సార్వభౌమత్వాన్ని కాపాడేందుకు భారత ప్రభుత్వం కట్టుబడి ఉందని కేంద్ర హోంమంత్రి అమిత్ షా అన్నారు. మిగతా 2లో

## రాష్ట్రంలోని అన్నదాతలకు తీపికబురు

పేదలు, జర్నలిస్టులకు ఇళ్లపై ప్రత్యేక దృష్టి

రూ.10 లక్షల లోపు విలువైన భూమికి వారసత్వ పత్రం కేవలం రూ.100కే జారీ

వారసత్వ సర్టిఫికెట్ల కోసం తహసీల్దార్ ఆఫీసుకు వెళ్లకుండా సచివాలయాల్లోనే అందజేత

ఆగస్టు 15న రాష్ట్రవ్యాప్తంగా క్యూఆర్ కోడ్‌తో కూడిన కొత్త పాసు పుస్తకాల పంపిణీ

పేదలు, జర్నలిస్టుల గృహ సమస్యల పరిష్కారానికి మంత్రులతో ప్రత్యేక కమిటీ ఏర్పాటు

డిసెంబర్ 2027 నాటికి రాష్ట్రంలో రీసర్వే ప్రక్రియ పూర్తి చేయాలని లక్ష్యం

అక్రమ రిజిస్ట్రేషన్లను రద్దు చేసే అధికారాన్ని కలెక్టర్లకు ఇచ్చే ప్రతిపాదన పరిశీలన

రాష్ట్రంలోని అన్నదాతలకు కూటమి సర్కార్ తీపి కబురు




చెప్పింది. అతి త్వరలోనే ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ద్వారా భూ సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోబోతున్నాయని రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ తెలిపారు. ఆయన మీడియాతో మాట్లాడుతూ.. భూములకు ఆధార్, సర్వే నంబర్లను లింక్ చేసి భూ సమస్యల పరిష్కారానికి

# ప్రభుత్వప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్య సేవలు నిర్లక్ష్యం

పిహెచ్సిలో వైద్య సేవలు అందించకుండా

సిబ్బంది విధులకు డుమ్మా!

ఖాళీగా దర్శనమిస్తున్న పీహెచ్సీ





**కొయ్యూరు అల్లూరి జిల్లా జూలై 5 (అఖండ భూమి న్యూస్):** కొయ్యూరు మండలం కంటారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో రోగులకు వైద్య సేవలు అందించడంలో సిబ్బంది నిర్లక్ష్యం చేస్తున్నారు. దీంతో రోగులు ఆందోళన చెందుతున్నారు. తాజాగా శుక్రవారం రాత్రి నుండి ఉదయం 8 గంటల వరకు విధులకు దుమ్మ కొట్టారని పలువురు రోగులు ఆరోపించారు. ఈ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఒక్క వైద్యాధికారి ఉండడం సిబ్బంది పూర్తిస్థాయిలో ఉన్నప్పటికీ 24 గంటలు వైద్య సేవలు అందించడంలో వైద్య సిబ్బంది నిర్లక్ష్యం వ్యవహరిస్తున్నారని గ్రామస్తులు రోగులు బహిరంగంగానే విమర్శిస్తున్నారు. గ్రామంలో గత కొంతకాలం నుండి జ్వరాలు కీళ్ల నొప్పులు , ప్రమాదంలో గాయపడిన రోగులు పిహెచ్సి ని ఆశ్రయించినప్పటికీ రాత్రి వేళలోను ఉదయం అత్యవసర సమయాల్లో సిబ్బంది ఆసుపత్రికి వచ్చి తన సొంత పనులు నిమిత్తం ఇష్టారాజ్యంగా ఇంటికి వెళ్ళిపోతున్నారని గ్రామస్తులు అంటున్నారు. దీంతో కనీసం అత్యవసర పరిస్థితుల్లో వచ్చిన రోగులు గంటల తరబడి వేచి ఉండి ఇంటి ముఖం, ప్రైవేట్ ఆసుపత్రులకు ఆశ్రయించాల్సిన పరిస్థితి ఏర్పడుతుందని రోగులు ఆందోళన చెందుతున్నారు. ఈ విషయమే గ్రామస్తులు మాజీ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మాకిరెడ్డి అప్పలనాయుడు మాట్లాడుతూ పిహెచ్సిలో మందులు కొరత లేకుండా చూడాలని, అత్యవసర పరిస్థితుల్లో రోగులకు వైద్య సిబ్బంది అందుబాటులో లేకుండా పోతున్నారని దీనిపై జిల్లా అధికారులు స్పందించి తగు చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. ఈ విషయమై పిహెచ్సి వైద్యాధికారి భాగ్యలక్ష్మిని వివరణ కోరగా శనివారం ఉదయం అరగంట సమయం వైద్య సిబ్బంది వ్యక్తిగత కారణాల రీత్యా కి ఇంటికి వెళ్లి వచ్చారని అందువల్ల రోగులు కు వైద్య సేవలు అందించడం ఆలస్యమైందని అన్నారు. పిహెచ్సి పరిధిలో పూర్తిస్థాయిలో వైద్య సేవలు అందిస్తున్నామని సిబ్బంది నిర్లక్ష్యం వహిస్తే వారిపై వారిపై చర్యలకు సిఫార్సు తప్పదని వైద్యాధికారి భాగ్యలక్ష్మి అన్నారు.

# దేశంలో ఎక్కడా లేని సంక్షేమాన్ని కూటమి ప్రభుత్వం రాష్ట్రంలో అమలు చేస్తోంది





తొలి అడుగు కార్యక్రమం

ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ రాజు

**బాపట్ల జిల్లా క్రైమ్ బ్యూరో బడుగు కృష్ణ జూలై 5 (అఖండ భూమి న్యూస్):** కూటమి ప్రభుత్వం ఏడాది పాలన పూర్తి చేసుకున్న నేపథ్యంలో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమాన్ని బాపట్ల పట్టణం 33వ వార్డులో బాపట్ల ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ పాల్గొని ఇంటింటికీ వెళ్లి గత ఏడాది కాలంలో నియోజకవర్గంలో చేపట్టిన అభివృద్ధి,పెట్టుబడులు సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు వివరిస్తూ సంక్షేమ పథకాలు అందుతున్నాయా లేదా అని తెలుసుకుని ప్రజలను ఆప్యాయంగా పలకరిస్తూ కరపత్రాలను ప్రజలకు అందించారు. ప్రతి కుటుంబాన్ని కలిసి వారి సమస్యలు అడిగి తెలుసుకొని వాటి పరిష్కారానికి తక్షణమే చర్యలు తీసుకోవాలని వార్డు నాయకులకు అధికారులకు సూచించారు. అభివృద్ధిని ప్రతి ఇంటికి చేరవేయాలనే సంకల్పంతో ఈ కార్యక్రమాన్ని కొనసాగిస్తున్నామని తెలిపారు. రాష్ట్ర భవిష్యత్తు గురించి ఆలోచించే నాయకుడు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అని అన్నారు. గత సంవత్సర కాలంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఎన్నో సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టారు. అవి ప్రజలకు ఏ విధంగా అందుతున్నాయో తెలుసుకునేందుకే సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం అని అన్నారు. నిరుపేదల ఆకలి తీర్చడానికి బాపట్ల పట్టణంలో అన్నాక్యాంటీన్ ఏర్పాటుచేయడం జరిగింది. సీఎం సహాయనిధి ద్వారా ఇప్పటి వరకు బాపట్ల నియోజకవర్గంలో 254 మంది అర్హులైన లబ్ధిదారులకు రూ.2కోట్ల 45 లక్షల 54వేల 150లు వైద్య ఖర్చులనిమిత్తం అందజేశామని తెలిపారు. గత ప్రభుత్వం ప్రజలకు అందించాల్సినటువంటి వైద్యంలో నిర్లక్ష్యం వహించగా కూటమి ప్రభుత్వం వచ్చిన తరువాత బాపట్లలోని ప్రభుత్వ ఆస్పత్రిలో అన్ని విభాగాలకు సంబంధించిన నిపుణులైన వైద్యులను నియమించి ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందిస్తున్నామన్నారు. ప్రస్తుతం ఉన్న 100 పడకల ఆస్పత్రి నుంచి 300 పడకల ఆస్పత్రిగా అభివృద్ధి చేయడానికి ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపించడం జరిగిందని అన్నారు. బాపట్ల మున్సిపాలిటీలో రూ. 45లక్షలతో సెంట్రల్ డివైడర్ సుందరీకరణ పనులు చేపట్టామన్నారు.బాపట్ల మున్సిపల్ పరిధిలో రూ.25లక్షలతో 5 పార్కులు సుందరీకరణ పనులు చేపట్టడం జరిగిందని అన్నారు.బాపట్ల మున్సిపాలిటీలో రూ.80లక్షలతో రోడ్లు, డ్రైయిన్లు మరమ్మత్తులు చేపట్టడం జరిగిందన్నారు. బాపట్ల మున్సిపల్ హైస్కూలు నందు రూ. 1కోటి 40లక్షలతో నూతన భవన నిర్మాణ పనులు పూర్తిచేయడం జరుగుతుందని తెలిపారు. రాష్ట్రంలో 20 లక్షల ఉద్యోగాలు కల్పనే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం ముందుకు వెళుతుందని అన్నారు. దేశంలో ఎక్కడా లేని సంక్షేమాన్ని కూటమి ప్రభుత్వం రాష్ట్రంలో అమలు చేస్తోంది. రెండు మూడు నెలలలో నిరుద్యోగులకు నిరుద్యోగ భృతి అందించేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చర్యలు చేపట్టారని అన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ నాయకత్వంలో సూపర్ సిక్స్ పథకాలు అన్ని ప్రజలకు అందే విధంగా కూటమి ప్రభుత్వం కృషి చేస్తుందని తెలియజేశారు ఈ కార్యక్రమంలో బాపట్ల మార్క్ యార్డ్ చైర్మన్ కావూరి శ్రీనివాసరెడ్డి బాపట్ల నియోజకవర్గ పరిశీలకులు బొంతు శివ సాంబి రెడ్డి, రాష్ట్ర కార్య నిర్వాహక కార్యదర్శి తాతా జయప్రకాశ్ నారాయణ బాపట్ల పట్టణ అధ్యక్షుడు గొలపల శ్రీనివాసరావు వార్డు ప్రెసిడెంట్ ఐనంపూడి షాలెం రాజు మరియు క్లస్టర్,యూనిట్ బూత్ ఇన్ ఛార్జ్ తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# నవవిధ భక్తి మార్గాల ద్వారా భగవంతుని చేరుకోవచ్చు

-శ్రీ గోవిందగిరి స్వామి శిష్యుడు

శ్రీ రాఘవేంద్ర స్వామి






**నిజామాబాద్ జిల్లా బాల్కొండ నియోజకవర్గం జూలై 5 (అఖండ భూమి న్యూస్):** నిజామాబాద్ జిల్లా వేల్పూర్ శ్రీ షిరిడి సాయిబాబా దేవాలయ ప్రాంగణంలోని గోవిందగిరి కళ్యాణ మండపంలో 3వ రోజు శనివారం "అఖండ గురునామ సప్తహస్మరణ" బృహత్తర కార్యక్రమాన్ని అత్యద్భుతంగా నిర్వహిస్తున్నారు. కార్యక్రమంలో కనుకున్నాల రాజేశ్వర్ మాట్లాడుతూ వేల్పూర్ మండల్ పరిధిలో నిర్వహించిన కార్యక్రమానికి సామి గారి సేవలకు భక్తులు అందరూ రావడం కార్యక్రమానికి విజయవంతం చేసిన భక్తులకు పేరుపేరునా ధన్యవాదాలు తెలిపిన రాజేశ్వర్ శ్రీ రాఘవేంద్ర స్వామీజీ ఆధ్యాత్మిక ప్రసంగం చేశారు. తమ ప్రసంగంలో భక్తి ఒక పవిత్రమైన భావన. దైవం పట్ల భక్తి భావన కలవారిని భక్తులు అంటారు. భక్తి యోగం గురించి భగవద్గీతలో వివరించి ఉంది. ఆ ప్రకారంగా భక్తియోగం వేదాంతల సారమని తెలుస్తోంది. భగవంతుని చేరుకోవడానికి నారద భక్తి సూత్రాలు పలు రకాల భక్తి విధాల గురించి పేర్కొన్నది. బమ్మెర పోతనామాత్యుడు రచించిన భాగవతం ప్రకారం భగవంతుని చేరుకోవడానికి నవవిధభక్తి మార్గాలు ఉన్నాయి. నవ అనగా 9 రకాలైన భక్తి మార్గాలు భాగవతం లోని ప్రహ్లాద చరిత్ర ఘట్టంలో ఉంది. "శ్రవణం కీర్తనం విష్ణో: స్మరణం పాద సేవనం అర్చనం వందనం దాస్యం! సత్యమాత్మ నివేదనం" అంటారు. సత్పురుషుల వాక్యాలు, సత్ గ్రంథాలు విన్న మానవుడు మంచివాడిగా మారడానికి అవకాశం ఉంది. శ్రవణం సులభమైన మార్గం. మహిమలను నిరంతరం కీర్తించుట కీర్తనా భక్తి విధానం. భగవంతుని లీలలను మనసులో నిలుపుకొని ఆ లీలలను నిరంతరం స్మరించడమే స్మరణ భక్తి విధానం. భగవంతుని సర్వావయవాలలో ప్రధానమైనది పాదాలు అని రాఘవేంద్ర స్వామీజీ తెలిపారు. ఇట్టి సత్కార్యములో గోవిందగిరి స్వామి శిష్యులు, సాయి సేవకులు, వివిధ గ్రామాల నుండి విచ్చేసిన భక్తజనులు తదితరులు పాల్గొన్నారు.

# బిజెపి ప్రభుత్వ మనుగడకు తప్ప కార్మిక వర్గానికి ఎలాంటి ఉపయోగం లేని 4 లేబర్ కోడ్ లను రద్దు చేయాలి




జులై 9 న దేశవ్యాప్త సమ్మెను విజయవంతం చేయండి.

ఏఐటీయూసి జిల్లా ప్రధాన కార్యదర్శి

మేకల దాసు

**బెల్లంపల్లి జూలై 5 (అఖండ భూమి న్యూస్):** ఈనెల 9న దేశవ్యాప్త సమ్మెను విజయవంతం చేయాలనీ శనివారం ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ...బిజెపి ప్రభుత్వానికి వారి పార్టీ మనుగడకు తప్ప కార్మిక వర్గానికి ఎలాంటి ప్రయోజనం లేని 4 లేబర్ కోడ్ లను తీసుకొచ్చి కార్మిక వర్గానికి హక్కులు లేకుండా చేస్తున్న బిజెపి ప్రభుత్వం తన కార్మిక వ్యతిరేక విధానాలు మానుకోవాలని బెల్లంపల్లి వ్యవసాయ మార్కెట్ లో సివిల్ సప్లై హమాలీ కార్మికుల సమావేశంలో ఏఐటీయూసి జిల్లా ప్రధాన కార్యదర్శి మేకల దాసు విమర్శించారు. 4లేబర్ కోడ్ లను రద్దు చేయాలని వారు డిమాండ్ చేశారు. దేశంలో ఉన్న బడా కార్పొరేట్ వ్యాపార వర్గాలకు అనుకూలమైన చట్టాలు తేవడంవల్ల వారు చేసుకునేటువంటి వ్యాపారం సులభతరం చేసేందుకు మాత్రమే ఈ 4 లేబర్ కోడ్ లు ఉపయోగపడతాయని,కార్మికులు మాత్రం హక్కులు కోల్పోతారన్నారు.సమ్మె చేసే హక్కు సంఘం పెట్టుకునే హక్కు వేతనాలు పెంచుకునే హక్కు బోనస్ యాక్ట్,ఏ హక్కులు లేకుండా చేసే ఈ బీజేపీ కార్మిక వ్యతిరేక విధానాలను వెనక్కి తీసుకోవాలని జులై 9 జరుగుతున్న దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో అన్ని రంగాల కార్మికులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారూ.ఈ కార్యక్రమంలో సిపిఐ పట్టణ కార్యదర్శి ఆడేపూ రాజమొగిలి,కొంకుల రాజేష్,విజ్జగిరి చంద్రశేఖర్, రమేష్,కే. నరేష్,డి.రవి, జి.మొగిలి,కే.శ్రీనివాస్,కే. సతీష్,ఎన్.సత్తయ్య తదితరులు పాల్గొన్నారు...

# 'పచ్చని పల్లెల్లో విచ్చలవిడిగా గొలుసు దుకాణాలు"

చూసి చూడనట్లు..

మామూళ్ల మత్తులో ఆబ్కారీ..?

స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో మరిన్ని గొలుసు దుకాణాలు..?



**నిజామాబాద్ జిల్లా ప్రతినిధి మనోహర్ జూలై 5 (అఖండ భూమి న్యూస్):** ఆర్మూర్, టెండర్లను దుకాణాలను దక్కించుకున్న మద్యం వ్యాపారులు అడ్డదారులతొక్కుతున్నారు. నిబంధనలు అతిక్రమించి గ్రామాల్లో పదుల సంఖ్యలో గొలుసు దుకాణాలు సాగిస్తున్నారు. గ్రామాల్లో ఎల్లప్పుడు మద్యం లభిస్తుండడంతో అనేకమంది తాగుడుకు బానిసలవుతున్నారు. ఇది కుటుంబాల్లో గొడవలు, ఆత్మహత్యలకు దారితీస్తోంది. స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో దుకాణాల సంఖ్య పెంచుకునేందుకు సిద్ధమవుతున్నారు.

## "మామూళ్ల మత్తులో"

అబ్కారి, పోలీసు శాఖల అధికారులకు ప్రతినెల మద్యం దుకాణం నుంచి నెల నెలా మామూలు వెళ్తాయనిది బహిరంగ రహస్యంగా మారింది. పండుగలు, ప్రత్యేక రోజుల్లో వారికి మరింత"మర్యాద"చేస్తారు. దీనికి బదులుగా దుకాణదారులు ఎన్ని గొలుసు దుకాణాలు నిర్వహించుకున్నా చర్యలు తీసుకోవడం లేదు. గ్రామీణ ప్రాంతాల్లో ఉదయం 9 గంటల లోపే గొలుసు దుకాణాలు తెరుస్తున్నారు. పట్టణంలోని కొన్ని మద్యం దుకాణాలు 10 కి ముందే తెరుస్తున్న ఆబ్కారీ శాఖ అధికారులు చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారని ప్రజలు ఆరోపిస్తున్నారు.

# చెముడులంకలో పొల్యూషన్ టెస్టింగ్ సెంటర్



**ఆలమూరు,జూలై 5(అఖండ భూమి న్యూస్):** పట్టణ ప్రాంతాల్లోనే కనిపించే పొల్యూషన్ టెస్టింగ్ సెంటర్ ఆలమూరు మండలం చెముడులంక గ్రామంకు వచ్చింది. ఆ గ్రామానికి చెందిన రాయుడు వెంకటేష్,దొండపాటి మణికంఠలు ఎంతో ఖరీదైన ఈ టెస్టింగ్ యంత్రాన్ని చెముడులంకలో ఏర్పాటు చేశారు. జాతీయ రహదారి పక్కన ఏటీఎం వద్ద శ్రీ గణేష్ పొల్యూషన్ టెస్టింగ్ సెంటర్ పేరుతో ఏర్పాటు చేసిన ఇది లంక గ్రామాల వాహన దారులకేగాక వేమగిరి నుంచి రావులపాలెం జాతీయ రహదారిపై వెళ్లే వాహనదారులకు ఎంతో సౌకర్యవంతంగా మారనుంది. అలాగే ఇందులోనే అన్ని సైజుల్లోనూ జిరాక్స్ తీసే పెద్ద జిరాక్స్ మిషన్ కూడా ఏర్పాటు చేశారు.దీనిని ఈ రోజు ఆదివారం ప్రారంభించనున్నారు.

# రంపచోడవరంలో సిపిఐ జిల్లా మహాసభ

సిపిఐ జిల్లా కార్యదర్శి" పొట్టిక సత్యనారాయణ"



**కొయ్యూరు అల్లూరి జిల్లా జూలై 5 (అఖండ భూమి న్యూస్):** భారత కమ్యూనిస్టు పార్టీని గ్రామస్థాయి నుండి బలోపేతం చేసేందుకు నాయకులు కార్యకర్తలు కష్టించి పని చేయాలని అల్లూరి జిల్లా సిపిఐ పార్టీ కార్యదర్శి పోట్టిక సత్యనారాయణ పేర్కొన్నారు. శనివారం మండలంలో నల్గొండ పంచాయతీ వైఎన్ పాకల గ్రామంలో మండల సమితి సమావేశం జిల్లా గిరిజన సమైక్య అధ్యక్షుడు దరిశి సతీష్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న పొట్టిక సత్యనారాయణ మాట్లాడుతూ మన్యంలో భారత కమ్యూనిస్టు పార్టీకి పూర్వ వైభవం తీసుకొచ్చేందుకు కార్యకర్తలు సానుభూతిపరులు కష్టించి పనిచేస్తే కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు. అలాగే కమ్యూనిస్టు పార్టీ జిల్లా మహాసభను రంపచోడవరంలో నిర్వహించడం జరుగుతుందన్నారు. అలాగే సిపిఐ పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు ఇరవాడ దేముడు మాట్లాడుతూ పార్టీ కార్యవర్గ సభ్యులు సంయుక్త సభ్యులు గ్రామ గ్రామ కమిటీలను నియమిస్తూ పార్టీ నిర్ణయాలు తెలియజేస్తూ పార్టీ బలోపేతానికి కృషి చేయాలన్నారు అదేవిధంగా ప్రజాసంఘాలు ఏఐటియుసి మండల మహిళా సమైక్య గిరిజన సమైక్య యువజన సమైక్య ప్రతినిధులు చురుగ్గా పనిచేయాలని తెలిపారు. ప్రజా సమస్యలు ఉన్నంతవరకు కమ్యూనిస్టు పార్టీ బ్రతికి ఉంటుందని ఈ సందర్భంగా ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో మండల పార్టీ కార్యదర్శి ఉల్లి సూరిబాబు జిల్లా వ్యవసాయ కార్మిక సంఘం అధ్యక్షుడు వీపు నానాజీ మండల కార్యవర్గ సభ్యులు ఇరవాడ రాజు మాజీ సర్పంచ్ గుమ్మ రాంబాబు, మండల పార్టీ ఉపాధ్యక్షులు ధన్యం రాజు కనకరాజు నాయకులు మాదల సత్యనారాయణ పుట్టుకూరి దార మల్లేష్ సుంద్రు కృష్ణ సుర్ల పెంటమ్మ నీలపు నాయుడు అల్లం అప్పారావు తదితరులు పాల్గొన్నారు

# అవార్డు గ్రహీత ఎంపిడివో ఏ రాజు ని ఘనంగా సన్మానించిన పినపళ్ళ గ్రామ పంచాయతీ పాలకవర్గసభ్యులు



**ఆలమూరు,జూలై 5(అఖండ భూమి న్యూస్):** ఇటీవల నిర్వహించిన ప్రతిష్టాత్మక యోగా డేలో చక్కని ప్రతిభను కనబర్చి జిల్లా స్థాయిలో బెస్ట్ అవార్డును సాధించిన ఎంపీడీఓ ఏ రాజును పినపళ్ళ గ్రామ పంచాయతీ పాలకవర్గం ఆధ్వర్యంలో గ్రామస్తులు ఘనంగా సత్కరించి మెమంటోను బహుకరించారు.ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ పెద్దిరెడ్డి పట్టాభి, ఏఎంసీ మాజీ చైర్మన్ వక్కపట్ల లక్ష్మణరావు, ఉప సర్పంచ్ యనదమల రాణి శ్రీనివాస్, జనసేన పార్టీ అధ్యక్షుడు నామాల సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

# పేకాట శిబిరంపై పోలీసుల దాడి,5 గురు పేకాటరాయుళ్ళు అరెస్ట్



**ఆలమూరు,జూలై 5(అఖండ భూమి న్యూస్):** శుక్రవారం మధ్యాహ్నం సమయంలో రావులపాలెం రూరల్ సిఐ సిహెచ్ విద్యాసాగర్ కి వచ్చిన సమాచారం మేరకు ఆలమూరు పోలీసు స్టేషన్ సిబ్బందితో కలిసి చొప్పెల్ల మరియు మూలస్థాన అగ్రహారం గ్రామాల శివారులో జరుగుతున్న పేకాట శిబిరాలపై పోలీసులు దాడి చేసి 5 గురు పేకాటరాయుళ్ళను పట్టుకుని వారి వద్ద నుండి రూ.2760/-లు స్వాధీనం చేసుకుని సదరు 5 గురు వ్యక్తులును అదుపులోకి తీసుకుని కేసు నమోదు చేసినట్లు ఆలమూరు పోలీసులు తెలిపారు.

# పడిపోయిన పీర్ల సావిడి

పట్టించుకునే నాధులే లేరాలి

కొన్ని సంవత్సరాల నుంచి పట్టకట్టుకొని నిర్వహిస్తున్నారు







**పుల్లలచెరువు జూలై 5 (అఖండ భూమి న్యూస్):** పుల్లలచెరువు మండలం పుల్లలచెరువు గ్రామంలో మొహరం పండుగను అన్ని కులాల వారు సంతోషంగా జరుపుకునే పండుగ సందర్భంగా పీర్ల పండుగ జరుగునున్న పీర్లు సావిడి సరిగ్గా లేకపోవడంతో తీవ్ర ఇబ్బందులకు గురవుతున్న ప్రజలు పట్టించుకునే నాధుడే కరువయ్యారు. మట్టి గోడలతో పైన కప్పు కూడా లేక పట్టకట్టుకొని పండుగ నిర్వహించడం జరుగుతున్నది గ్రామాల్లో ప్రతి ఒక్కరూ ఆచారాన్ని పాటించేవాళ్లే కానీ ఇప్పటికీ ఒకరు కూడా పట్టించుకోకుండా అట్లాగే వదిలేశారు దీంతో చిన్నపాటి వర్షం పడ్డ చాలా ఇబ్బందికరంగా ఉంటుందని పలువురు తెలిపారు ముఖ ద్వారము లేకపోవడంతో వీధి కుక్కలు అలాగే కోళ్లు అవి పీర్ల సావిడి లోకి వెళ్లిమలముద్ర విసర్జన చేయడంతో సావిడికి శిథిలావస్థకు పట్టినట్టు ఉన్నది.. గ్రామంలో ఆచారాన్ని పాటించేవారు 2000 గడపలు 7200 జనం ఉన్నారు కానీ ఒక్కరు కూడా పట్టించుకోకుండా ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లకుండా అట్లా వదిలేసారు... దీనిపై ప్రభుత్వం దృష్టి పెట్టి పీర్ల సావిడిని సరి చేయాలని గ్రామస్తులు కోరారు. ఎంతోమంది రాజకీయ నాయకులు వస్తున్నారు చూస్తున్నారు వెళుతున్నారు అంతేకానీ కనీసం కప్పు వేసే మార్గమైనా చూడట్లేదు.. పీర్ల మాన్యం కొన్ని ఎకరాలు కౌలుకిస్తూ కౌలు డబ్బులు కూడా స్వాహా చేసేస్తున్నారు..

# మానవత్వం చాటుకున్న రావులపాలెం రూరల్ సీఐ విద్యాసాగర్



**ఆలమూరు, జూలై 5(అఖండ భూమి న్యూస్):** ఆలమూరు మండలం బందోబస్తు లో భాగంగా జొన్నాడ గోదావరి బ్రిడ్జి మీద సీఐ విద్యాసాగర్ వెళ్తుండగా యాక్సిడెంట్ అయిన వ్యక్తిని చూసి చలించిపోయిన సీఐ తన వాహనాని ఆపి హుటాహుటిన యాక్సిడెంట్ అయిన వ్యక్తిని జీపులో ఎక్కించుకుని రావులపాలెం ప్రైవేట్ హాస్పిటల్లో చేర్చారు . కాలు ఫ్రాక్చర్ అయినట్టుగా సమాచారం ఉండటంతో బంధువులకు సమాచార అందించమని సిబ్బందికి సీఐ విద్యాసాగర్ సూచనలు ఇచ్చారు. ఈ సంఘటన చూసిన ప్రయాణికులు ప్రజలందరూ సీఐ చేసిన పనిని చూసి హర్షం వ్యక్తం చేసి అభినందనలు తెలియజేశారు.అంతేకాకుండా ప్రతి పోలీస్ అధికారి మీలా ఆదర్శవంతంగా ఉండాలని సమాచారం అందుకున్న బంధువులు కూడా సీఐ విద్యాసాగర్ కి పోలీస్ సిబ్బందికి కృతజ్ఞతలు తెలియజేశారు.

# ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూను ఘనంగా సత్కరించిన జగ్గంపేట మోడరన్ డిగ్రీ కాలేజ్ సిబ్బంది



**కాకినాడ జిల్లా జగ్గంపేట జూలై 5 (అఖండ భూమి న్యూస్):** స్థానిక గోకవరం రోడ్డులో ని మోడరన్ డిగ్రీ కళాశాల లో ప్రిన్సిపాల్ డాక్టర్ డి చెన్నారావు ఆధ్వర్యంలో జగ్గంపేట శాసనసభ్యులు జ్యోతుల నెహ్రూను ఘనంగా సత్కరించి జ్ఞాపిక బహుకరించారు. ఈ సందర్భంగా చెన్నారావు మాట్లాడుతూ కొండలతో, గుట్టలతో ఉన్న ఈ ప్రాంతాన్ని ఆహ్లాదకరమైన వాతావరణం గా తీర్చిదిద్ది మోడల్ డిగ్రీ కళాశాలను ఎమ్మెల్యే నెహ్రూ నిర్మించారని ఇప్పటికే గర్ల్స్ హాస్టల్ ఏర్పాటు చేయడం జరిగిందని బాయ్స్ హాస్టల్, కాంపౌండ్ వాల్ నిర్మించాలని ఎమ్మెల్యేని కోరారు. వారు ముఖ్యమంత్రి చంద్రబాబు, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ తో మాట్లాడి శాంక్షన్ చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్వీఎస్ అప్పలరాజు, కొత్త కొండబాబు, మారిశెట్టి భద్రం, అడబాల భాస్కరరావు, జంపన సీతారామచంద్ర వర్మ, , దాసరి సీతారామకృష్ణ, కొంద్రోతు శ్రీను తదితరులు పాల్గొన్నారు.

అఖండ భూమి
ఆదివారం 06-07-2025

## పడిపోయిన వంతెనను పరిశీలించిన మెర్ల ,గారపాటి



**ఆలమూరు,జూలై 5(అఖండ భూమి న్యూస్):** ఆలమూరు మండల పరిధిలోని పినపళ్ళ నుంచి మండపేట గొల్లపుంతకు వెళ్ళే దారిలో గొద్దుకాలువ మీద ఉన్న పురాతన వంతెన కూలిపోవడంతో అక్కడి రైతులకు రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు ఏర్పడ్డాయని ఆలమూరు నీటి వినియోగదారుల సంఘం డిస్ట్రిబ్యూటరీ చైర్మన్ మెర్ల గోపాలస్వామి, చింతలూరు నీటి వినియోగదారుల సంఘం అధ్యక్షుడు గారపాటి శ్రీనివాస్ చౌదరి అన్నారు. శనివారం వారిరువురు పడిపోయిన వంతెనను పరిశీలించారు. ఈ క్రమంలో మురుగునీటి పారుదల అధికారి పోచారావుతో మెర్ల గోపాలస్వామి ఫోన్లో మాట్లాడారు. త్వరలోనే పడిపోయిన వంతెనను పరిశీలించి తగు చర్యలు తీసుకుంటామని పోచారావు తెలిపినట్లు మెర్ల గోపాలస్వామి తెలిపారు.

## జేగురుపాడు గ్రామంలో వంగవీటి రంగా జయంతి వేడుకలు



**రాజమహేంద్రవరం జూలై 5 (అఖండ భూమి న్యూస్):** ప్రజల హక్కుల కోసం నిరంతరం పోరాడిన అసమాన ప్రజానాయకుడు, సామాజిక న్యాయానికి నిలువెత్తు రూపం, బడుగు%-%బలహీన వర్గాల ఆశాజ్యోతి శ్రీ వంగవీటి మోహన రంగా గారి 78వ జయంతి సందర్భంగా ఆయన త్యాగాలను, సేవలను గౌరవంగా స్మరించుకుంటూ వారికి హృదయపూర్వక నివాళులు అర్పించడం జరిగింది అని కడియం మండలం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, గ్రామ సర్పంచ్ శ్రీ స్టాలిన్ అన్నారు.ఆయన జీవన%శీ% మార్గదర్శ%శీ% మన అందరికీ ఆదర్శం అని కొనియాడారు. స్వర్గీయ వంగవీటి మోహన రంగా గారి 78వ జయంతి సందర్భంగా గ్రామంలో స్థానిక రంగా యూత్ వారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో గ్రామంలోని ప్రజా ప్రతినిధులు, పెద్దలు గ్రామ యువత అందరూ పాల్గొని వంగవీటి మోహన రంగా గారికి పూలమాలలు వేసి ఘనంగా జయంతి శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ శ్రీ స్టాలిన్ గారు, ఉప సర్పంచ్ పాతూరి రాజేష్, ఎంపీటీసీ సభ్యులు నాగిరెడ్డి రామకృష్ణ, ఆకుల సుధాకర్, మాజీ ఎంపీటీసీ సభ్యులు పాలపర్తి ప్రకాష్ కుమార్ (పండు), మరెడ్డి రమేష్, కర్రి చినబాబు, దుడే శివ, నాగిరెడ్డి కాశీ, సూర్యకుమార్, పెరుగు నాగేశ్వర్రావు, రంకిరెడ్డి సుబ్రహ్మణ్యం, ఆకుల మూలయ్య, శాకా కిరణ్, మోటుక మునియ్య, వనమాలి వీరకృష్ణ, గంగరాజు రమణ, జిత్తుగ చిన్నా, రంగా యూత్ సభ్యులు పాల్గొన్నారు.

## యల్లమిల్లి గ్రామ టిడిపి అధ్యక్షుడిగా సుంకవిల్లి వీర వెంకట సత్యనారాయణ (సీఎం)

ఘనంగా సత్కరించిన యల్లమిల్లి గ్రామ ప్రజలు,



**కాకినాడ జిల్లా గండేపల్లి జూలై 5 (అఖండ భూమి న్యూస్):** గండేపల్లి మండలం యల్లమిల్లి గ్రామ తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడిగా సీనియర్ తెలుగుదేశం పార్టీ నాయకులు సుంకవిల్లి వీర వెంకట సత్యనారాయణ(యల్లమిల్లి సీఎం) ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. అనంతరం గ్రామ తెలుగుదేశం పార్టీ నాయకులు, గ్రామ ప్రజలు సాలువాలు పూలమాలతో ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా యల్లమిల్లిసీఎం మాట్లాడుతూ నాకు గ్రామ టిడిపి అధ్యక్షుడిగా అవకాశం కల్పించిన ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూకు, జిల్లా టిడిపి అధ్యక్షులు జ్యోతుల నవీన్ కు కృతజ్ఞతలు తెలియజేస్తున్నానని వారు ఇచ్చిన బాధ్యతను సమర్థవంతంగా గ్రామంలో తెలుగుదేశం పార్టీ మరింత బలపడేందుకు పనిచేస్తానని ప్రజలకు పార్టీకి ప్రభుత్వానికి అనుసంధాన కర్తగా వ్యవహరిస్తానని గ్రామ ప్రజల యొక్క కష్టా సుఖాల్లో పాలుపంచుకుంటానని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మద్దిపూడి వీర వెంకట సత్యనారాయణ, మాదిరెడ్డి కృష్ణార్జున, దేవిశెట్టి బాబ్జి, గండేపల్లి మండల టిడిపి ఎస్సీ సెల్ అధ్యక్షులు చీకట్ల నాగరాజు, శేషయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఆర్ఎస్ పెండేకల్లు లో సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమం



**తుగ్గలి జూలై 5 (అఖండ భూమి న్యూస్):** మండలం పరిధిలోనే ఆర్ఎస్ పెండేకల్లు లో శనివారము సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా టిడిపి మండల కన్వీనర్ తిరుపాల్ నాయుడు, మాజీ సర్పంచ్ మసాలా శీను, టిడిపి మైనార్టీ సెల్ జిల్లా నాయకులు చాంద్బాషా లు స్థానిక మండల నాయకులు, కార్యకర్తలు తో కలసి ఇంటింటికి వెళ్లి కూటమి ప్రభుత్వం సంవత్సరంలో చేపట్టిన కార్యక్రమాలను ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా గ్రామంలోని ప్రజలతో వారు మాట్లాడుతూ చేసిన అభివృద్ధి, అందించిన సంక్షేమ పథకాలకు ఇది తొలి అడుగు మాత్రమేనని, రానున్న నాలుగేళ్లలో మరింత అభివృద్ధి, సంక్షేమం చూపిస్తామని అన్నారు. ఇందులో తల్లికి వందనం, పింఛన్ల పెంపు, ఉచితంగా మూడు గ్యాస్ సిలిండర్లు, ల్యాండ్టైలింగ్ యాక్ట్ రద్దు, మెగా డీఎస్సీ, అన్నక్యాంటీ న్లు ప్రారంభం వంటివి ఉన్నాయన్నారు. త్వరలో అన్నదాత సుఖీభవ కింద ప్రతి రైతుకు రూ 20వేలు, ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణ సౌకర్యం వంటి పథకాలు ప్రారంభమ వుతాయన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు ఎద్దులదొడ్డి శ్రీనివాసులు గౌడ్ ,బర్మా వీరేషు, రాంపల్లి శ్రీనివాసులు, రాతన మైరాముడు, రఫీ, కోతి కొండ నారాయణ, తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ భ్రమరాంబ సమేత మల్లికార్జున స్వామి అమ్మవారి సంరక్షణ కు విరాళం



**శ్రీశైలం జూలై 5 (అఖండ భూమి న్యూస్):** శ్రీశైల దేవస్థానం నిర్వహిస్తున్న గో సంరక్షణకు విరాళం రూ. 1,00,111/-లను శ్రీ యం. సుబ్బయ్య, తెనాలి వారు అందజేశారు. ఈ మొత్తాన్ని పర్యవేక్షకులు టి. హిమబిందుకు అందజేయడం జరిగింది. దాతకు తగు రశీదు, ప్రసాదాలు, శేషవస్త్రం అందజేయబడ్డాయి.

## దిగువశివాడ గ్రామంలో ఇంటింటా సూపరిపాలన తొలి అడుగు కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే వరపుల సత్యప్రభ రాజా





**రౌతులపూడి జూలై 5 (అఖండ భూమి న్యూస్):** రౌతులపూడి మండలం దిగువ శివాడ గ్రామంలో సుపరిపాలన లో తొలి అడుగు పేరిట స్తానిక టిడిపి శ్రేణులు ఇంటింటి ప్రచారం నిర్వహించారు ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే సత్యప్రభ ముఖ్య అతిథిగా హాజరు అయ్యారు.. కార్యక్రమంలో భాగంగా టీడీపీ శ్రేణులతో కలిసి ఎమ్మెల్యే సత్య ప్రభ ఇంటింటికి తిరుగుతూ కరపత్రాలు పంచుతూ నిర్వహించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక రాష్ట్రంలో జరిగిన అభివృద్ధి, అమలు చేసిన సంక్షేమ పథకాలు ప్రజలకు వివరించారు నియోజకవర్గ వ్యాప్తంగా చేస్తున్న అభివృద్ధిని కూడా ప్రజలకు వివరిస్తూ , స్తానిక సమస్యలు అడిగి తెలుసుకున్నారు సంవత్సర పరిష్కారానికి కృషి చేస్తానని ఈ సందర్భంగా ఎమ్మెల్యే స్థానికులకు హామీ ఇచ్చారు ఎన్నో ఏళ్లుగా సమస్యగా మిగిలిన రోడ్డు నిర్మాణం చేస్తున్నందుకు ఎమ్మెల్యే సత్యప్రభ కు పలువురు గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు కార్యక్రమంలో మండల టిడిపి నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

# విచ్చలవిడి దోపిడీ, స్వైరవిహారం తప్ప గతపాలకులు చేసిందేమీ లేదు: ప్రత్తిపాటి

ఓట్లేసిన ప్రజలకు తాగు..సాగునీరు ఇవ్వనివారిని మరలా నమ్ముతారా?

చంద్రబాబు నాయకత్వమే రాష్ట్రానికి రక్ష అన్న పవన్ వ్యాఖ్యలు అభినందనీయం

అవినీతిమంత్రిని దూరం పెడితేనే నియోజకవర్గ ప్రగతి.. ప్రజలకు సంతోషం





చిలకలూరిపేట జూలై 5 (అఖండ భూమి న్యూస్): ఐదేళ్లలో ప్రజలకు కనీసం తాగు..సాగునీరు ఇవ్వని వారికి ఓట్లేసి ఎంత బాధపడ్డారో, ఎన్ని కష్టాలు అనుభవించారో ప్రజలు ఇప్పటికైనా ఆత్మవిమర్శ చేసుకోవాలని మాజీమంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి సూచించారు. ఫ్యాన్ గుర్తుకు ఓటేసిన వారు.. గత ప్రభుత్వంలో ఏం లబ్ధిపొందారో వారే ఆలోచించుకోవాలన్నారు. గతపాలకులు ఏ గ్రామంలో ఏమున్నాయి... అక్కడ ఏం దోచుకోవచ్చని ఆలోచించారు తప్ప... ప్రజలకు మంచి చేయాలి.. పల్లెల్ని బాగుచేయాలనే ఆలోచన లేకుండా విచ్చలవిడిగా దోపిడీయే లక్ష్యంగా స్వైరవిహారం చేశారని ప్రత్తిపాటి స్పష్టంచేశారు. మేజర్ పంచాయతీలైన గొట్టిపాడు %-% దండమూడి పరిధిలోని మిట్లపాలెం, ఈవూరివారి పాలెం, నాగభైరవవారిపాలెం, గోరంట్లవారిపాలెం గ్రామాల్లో సుపరిపాలనలో తొలిఅడుగు : ఇంటింటికీ తెలుగుదేశంలో భాగంగా ప్రత్తిపాటి సుజలస్రవంతి తాగునీటి ప్లాంట్ సహా పలు అభివృద్ధి పనులకు శంఖుస్థాపన చేశారు. అనంతరం గ్రామస్తుల్ని ఉద్దేశించి మాట్లాడారు.

**పవన్ కల్యాణ్ వ్యాఖ్యలు అభినందనీయం...**

ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ రాష్ట్రాభివృద్ధే ధ్యేయంగా పనిచేస్తున్నారని, తనకు అనుభవం లేనందున చంద్రబాబు నాయకత్వమే రాష్ట్రాన్ని బాగుచేస్తుందని గట్టిగా నమ్ముతున్నానన్న ఆయన వ్యాఖ్యలు నిజంగా అభినందనీయమని ప్రత్తిపాటి చెప్పారు. పనవ్ కల్యాణ్ లా ప్రజలు నిస్వార్థంగా ఆలోచించి, చంద్రబాబు నాయకత్వానికి అండగా నిలిస్తే రాష్ట్రానికి, భావితరాలకు మంచి భవిష్యత్ ఉంటుందని ప్రత్తిపాటి తెలిపారు.

**రూ.75 లక్షలతో వాగుల ఆధునికీకరణ...**

దండమూడి గ్రామస్తులు చెప్పిన సమస్యలన్నీ పరిష్కరిస్తానని ప్రత్తిపాటి స్పష్టం చేశారు. ఎన్టీఆర్ సుజల స్రవంతి పథకం, వాగుల్లో పూడికతీతతో పాటు ఇతర సమస్యల పరిష్కారానికి మొత్తం రూ.75లక్షల వెచ్చించబోతున్నట్టు ప్రత్తిపాటి చెప్పారు. త్వరలోనే దండమూడి ఈవూరివారిపాలెం మధ్య రోడ్డు నిర్మిస్తామన్నారు. సమాజంలో అట్టడుగున ఉన్న పేదల్ని ఆర్థికంగా ఆదుకోవడమే లక్ష్యంగా ముఖ్యమంత్రి చంద్రబాబు పీ-4 పథకాన్ని తీసుకొచ్చారన్నారు. ప్రజలకు, రాష్ట్రానికి మంచి జరగాలి... పిల్లల భవిష్యత్ బాగుండాలని నమ్మేవారు ఎప్పటికీ చంద్రబాబు నాయకత్వాన్ని, టీడీపీ గెలుపునే కోరుకోవాలని, అప్పుడే అందరికీ మేలు జరుగుతుందని ప్రత్తిపాటి స్పష్టంచేశారు.

**అవినీతి మంత్రిని దూరంపెడితేనే..**

తల్లికి వందనం పథకం అందని వారు ఇప్పటికీ సచివాలయాల్లో తమ దరఖాస్తులు అందించి సమస్యలు పరిష్కరించుకోవాలన్నారు. గతంలో చిలకలూరిపేటను దోచుకొని మరలా గుంటూరు వెళ్లిన వారు... ఇక్కడికే వచ్చి మిమ్మల్ని నమ్మించే ప్రయత్నం చేస్తారని, అలాంటివారిని నమ్మి మరలా మోసపోవద్దని ప్రత్తిపాటి ప్రజలకు హితవు పలికారు. మోసం.. అవినీతితప్ప ఎక్కడా ఒక్కఅభివృద్ధి పనిచేయని, గతంలో ఇక్కడ ప్రాతినిధ్యం వహించిన అవినీతి మంత్రిని దూరంగా ఉంచాలని, అప్పుడే నియోజకవర్గం మరింత ప్రగతి సాధించడంతో పాటు, ప్రజలు సంతోషంగా ఉంటారని ప్రత్తిపాటి సూచించారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు నెల్లూరి సదాశివరావు, జవ్వాజి మధన్ మోహన్, షేక్ టీడీపీ కరీముల్లా, కందుల రమణ, అంబటి సొంబాబు, తెలుగు మహిళలు, వివిధ హోదాలలో నాయకులు, గ్రామ నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# పేదరికం లేని సమాజం కోసమే ముఖ్యమంత్రి పీ-4కు శ్రీకారం చుట్టారు : ప్రత్తిపాటి





గ్రామాలకు చెందిన ఎన్నారైలతో స్థానిక నాయకులు సమన్వయం చేసుకొని, పీ-4ను విజయవంతం చేయాలి

9,800 బంగారుకుటుంబాల్ని ఆర్థికంగా బలోపేతం చేయడమే లక్ష్యంగా అధికారులు, నాయకులు పనిచేయాలి

**చిలకలూరిపేట జూలై 5 (అఖండ భూమి న్యూస్):** పేదరికం లేని సమాజమే లక్ష్యంగా.. పేదల జీవితాల్లో మార్పు తీసుకొచ్చేందుకు కూటమిప్రభుత్వం సాంకేతిక పరిజ్ఞానాన్ని కూడా వినియోగిస్తోందని, పీ-4 లో భాగంగా తొలిదశలో 15లక్షల కుటుంబాల్ని ఆర్థికంగా బలోపేతం చేయాలని ముఖ్యమంత్రి సంకల్పించారని మాజీమంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు తెలిపారు. స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో శనివారం ఆయన బంగారు కుటుంబాల ఎంపిక, మార్గదర్శుల పాత్ర : ప్రభుత్వ విధివిధానాలపై అధికారులతో సమీక్ష నిర్వహించారు.

**పేద కుటుంబాల్ని ఆదుకునే మార్గదర్శుల ఎంపికపై దృష్టి పెట్టండి...**

పీ-4లో భాగంగా ప్రభుత్వం ఇప్పటికే నియోజకవర్గంలో 9,800 కుటుంబాలను గుర్తించిందని, ఆ కుటుంబాలకు అండగా నిలిచే మార్గదర్శుల ఎంపికపై యంత్రాంగం ప్రత్యేక దృష్టి పెట్టాలని ప్రత్తిపాటి సూచించారు. కనీస అవసరాలైన విద్యుత్.. గ్యాస్... వంటివికూడా లేని కుటుంబాలే ఎక్కువగా ఉన్నాయని, వాటికి మెరుగైన సౌకర్యాలు అందించిడమే ప్రభుత్వ ప్రధాన ఉద్దేశమన్నారు. పేద కుటుంబాల్లో చదువుకునే పిల్లలుంటే వారికి ఆర్థిక సాయం నిరుద్యోగులుంటే ఉద్యోగ కల్పన, వ్యాధిగ్రస్తులుంటే వారికి నాణ్యమైన వైద్యం అందించడం, సదరు కుటుంబాల ఆదాయ పెంపునకు చేయూత ఇవ్వడమే ప్రభుత్వ ప్రధాన ఉద్దేశమని ప్రత్తిపాటి పేర్కొన్నారు. వికసిత్ ఆంధ్రప్రదేశ్ లో భాగంగా వికసిత్ చిలకలూరిపేట సాధన దిశగా అధికారులు సరైన ప్రణాళికలు సిద్ధం చేయాలని ప్రత్తిపాటి ఆదేశించారు.

**పేద కుటుంబాల్ని ఆర్థికంగా బలోపేతం చేయాలి.**

ఆగస్ట్ 15 నాటికి 15 లక్షల పేద కుటుంబాల్ని పీ-4 పరిధిలో చేర్చి, వాటిని ఆర్థికంగా బలోపేతం చేయాలన్న దిశగా కూటమిప్రభుత్వం అడుగులేస్తోందని ప్రత్తిపాటి చెప్పారు. ఇప్పటికే గ్రామాలకు చెందిన పలువురు ఎన్నారైలు తమ ఉదారత చాటుకుంటున్నారని, గ్రామ.. మండల నాయకులు వారితో మాట్లాడి, పేద కుటుంబాల్ని అక్కున చేర్చుకునేలా చూడాలన్నారు. అధికార యంత్రాంగంతో సమన్వయం చేసుకుంటూ, కూటమిపార్టీల శ్రేణులు నియోజకవర్గంలోని 10వేల కుటుంబాల్ని ఆర్థికంగా బలోపేతం చేయాలన్నారు. కార్యక్రమంలో మూడు మండలాల ఎంపీడీవో లు, ఎమ్మార్వో లు, టీడీపీ నాయకులు నెల్లూరి సదాశివరావు, జవ్వాజి మధన్ మోహన్, బండారుపల్లి సత్యనారాయణ, కామినేని సాయిబాబు, పఠాన్ సమాధ్ ఖాన్, మద్దుమలా రవి, కందుల రమణ, వివిధ హోదాలలో నాయకులు, అదికారులు తదితరులున్నారు.

# జగన్ ఇచ్చిన రీకాల్ పిలుపును ప్రజల్లోకి తీసుకెళ్లాలి

-హామీలు అమలు చేయని చంద్రబాబును రీకాల్ చేయాల్సిందే

-పార్టీతో నిమిత్తం లేకుండా జగన్ పేదలకు పథకాలు అమలుచేశారు

-కూటమి ప్రభుత్వం పథకాల ఎంపికలో పక్షపాతం చూపడం దారుణం

-ఏ ఎన్నిక వచ్చినా ఎదుర్కోడానికి సిద్ధంగా ఉండాలి

-బూత్ స్థాయినుంచి పార్టీని పటిష్టం చేసుకుందాం

-నగరాన్ని ఎంతో అభివృద్ధి చేసాం .. ప్రజల్లోకి ధైర్యంగా వెళ్దాం

-కూటమి ప్రభుత్వంలో జరిగే అన్యాయాన్ని ఎలుగెత్తి చాటుదాం

-ఏడాది కాలంలోనే పెద్దఎత్తున వ్యతిరేకత తెచ్చుకున్న ఘనత కూటమి ప్రభుత్వానిదే

-వచ్చే ఎన్నికల్లో తెలుగుదేశం గల్లంతు కావడం ఖాయం

-సిటీ వైసిపి విస్తృతస్థాయి సమావేశంలో మాజీ ఎంపీ భరత్







**రాజమహేంద్రవరం, జూలై 5 (అఖండ భూమి న్యూస్):** హామీలు నిలబెట్టుకోలేని చంద్రబాబును రీకాల్ చేయాలంటూ జగన్మోహన్ రెడ్డి ఇచ్చిన పిలుపును బలంగా ప్రజల్లోకి తీసుకెళ్లాలని వైఎస్ఆర్సిపి రాష్ట్ర అధికార ప్రతినిధి, మాజీ ఎంపీ మార్గాని భరత్ రామ్ పిలుపు నిచ్చారు. ఇచ్చిన హామీలు నెరవేర్చడంలో చంద్రబాబు ఎప్పుడూ శ్రద్ధచూపలేదని , అదేవిధంగా మొన్నటి ఎన్నికల్లో అబద్ధపు హామీలు ఇచ్చి మరోసారి ప్రజలను మోసం చేసారని ఆయన అన్నారు. భరత్ ఆధ్వర్యంలో రాజమండ్రి సిటీ వై.యస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ విస్తృత స్థాయి సమావేశం జరిగింది. ఈసందర్భంగా మాజీ ఎంపీ భరత్ మాట్లాడుతూ గత ఎన్నికల సందర్భంగా చంద్రబాబు ఇచ్చిన హామీలను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా కార్యకర్తల దృష్టికి తీసుకువచ్చారు. హామీలు ఇవ్వడం వాటిని నెరవేర్చకపోవడం చంద్రబాబుకి కొత్తకాదన్నారు. 2014ఎన్నికల్లో జాబ్ కావాలంటే బాబు రావాలి అనే నినాదం ఇచ్చి గాలికి వదిలేశారని, అలాగే మొన్నటి ఎన్నికల్లో కూడా సూపర్ సిక్స్ తో సహా ఎన్నో హామీలు ఇచ్చి నెరవేర్చడం లేదని భరత్ అన్నారు. సమాజంలో పేదవాళ్ళు మంచి స్థానంలో ఉండాలని జగన్మోహన్ రెడ్డి కాంక్షించి పేదలు, బడుగు బలహీన వర్గాలకు పెద్దపీట వేస్తూ పలు సంక్షేమ కార్యక్రమాలు అమలు చేసారని ఆయన అన్నారు. 2019నుంచి 2024వరకు దేశంలో ఎక్కడా లేనివిధంగా ఎన్నో సంక్షేమ పథకాలను జగన్ అమలు చేసారని భరత్ చెప్పారు. పార్టీ చూడకుండా పేదవాళ్ళు అయితే చాలు పథకాలను వర్తింపజేశారని ఆయన అన్నారు. ప్రస్తుతం చంద్రబాబు ఎన్నికల హామీలు నెరవేర్చకపోవడమే కాకుండా ఉన్న పథకాల్లో కూడా పార్టీ ని బట్టి అమలు చేస్తున్నారని ఆయన విమర్శించారు. ఈ వివక్షతను నిరసించాలన్నారు. తన హయాంలో రాజమండ్రి రూపురేఖల్ని మారుస్తూ ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలను జగన్ సహకారంతో చేయగలిగామని భరత్ అన్నారు. 2019కి ముందు రాజమండ్రి ఎలా ఉందో, తన హయాంలో ఎలా ఉందో అర్ధం అందరికీ తెలుసునన్నారు. అయితే రాష్ట్రవ్యాప్తంగా ఈవీఎం ప్రభావం కావచ్చు, తెలుగుదేశం పార్టీ చేసిన దుష్ప్రచారం కావచ్చు , టిడిపితో పవన్ కళ్యాణ్, బిజెపి కల్సి వైసీపీపై దాడి చేసిన విధానం వలన కావచ్చు 2024లో కూటమి ప్రభుత్వానికి అధికారం వచ్చిందని ఆయన అన్నారు. , అయితే ఏడాది కాలంలో ఇంతవ్యతిరేకత వచ్చిన ప్రభుత్వం కూడా దేశంలో ఎక్కడా లేదని భరత్ అన్నారు. పథకాల పేర్లు మార్చినంత మాత్రాన ప్రజలు వాస్తవాలు మరిచిపోరని ఎందుకంటే ఆరోగ్యశ్రీ అంటే డా వైఎస్సార్ పేరే గుర్తుకి వస్తుందని, ఫీజు రీ ఇంబర్స్ మెంట్ కూడా డా వైఎస్ గుర్తొస్తారని, అలాగే అమ్మవడిని తల్లికి వందనంగా మార్చినా సరే, జగన్మోహన్ రెడ్డి గుర్తొస్తారని భరత్ అన్నారు. ఏ ఎన్నిక వచ్చినా వైసిపి గెలుపే ధ్యేయంగా పనిచేద్దామని, ఎట్టి పటిస్థితుల్లో రాజమండ్రిలో వైసిపి గెలిచేలా చేద్దామని పొరపాట్లు ఏమైనా ఉంటె సరిదిద్దుకుని అందరూ ఐక్యంగా పనిచేద్దామన్నారు. ఈసందర్భంగా భరత్ మాట్లాడుతూ వార్డు ప్రెసిడెంట్లు, వార్డు ఇంచార్జి, పార్టీ అనుబంధ విభాగ ప్రెసిడెంట్లు అందరూ కల్సి ప్రతి వార్డులో పార్టీని పటిష్టం చేసుకుందామని అన్నారు. సిటీ నియోజక వర్గంలో ప్రతి వార్డులో 10మందితో కమిటీ అలాగే ప్రతి బూతులో పదిమందితో కమిటీ ఉండేలా చేసుకుందామని తద్వారా అన్ని బూతుల్లో కల్పి 2,350మంది నిఖార్సైన కార్యకర్తల బలం ఉంటుందని భారత్ అన్నారు. వార్డులను పటిష్టం చేసుకుని పార్టీ పిలుపు ఇచ్చిన అన్ని కార్యక్రమాలను జయప్రదం చేస్తే, రాబోయే కార్పొరేషన్ ఎన్నికలలో పోటీచేయాలను కునే వార్డు ఇంచార్జికి అవకాశం కల్పిస్తామని ఆయన హర్షధ్వానాల మధ్య ప్రకటించారు. వార్డుల్లో, బూత్ లలో కమిటీలు ఉంటాయి కనుక ఎన్నికలకు వెళ్లడం సులభంగా ఉంటుందన్నారు. గత సార్వత్రిక ఎన్నికల్లో పటిష్టమైన క్యాడర్ ఉన్నా సరే, టిడిపి చేసిన దుష్ప్రచారం కారణంగా గానీ, ఈవీఎం ల వలన కానీ ఇబ్బంది పడ్డామని, అయితే ఒక వార్డుకి 60,70మందితో పటిష్టంగా కేడర్ నిర్మాణం చేసుకుంటే ఎలాంటి ఇబ్బంది ఉండదన్నారు. ప్రజలకు వాస్తవాలు వివరించండి సాక్షి ఛానల్ రాకుంటే కేబుల్ బిల్లు చెల్లించొద్దు వైసిపి శ్రేణులకు మాజీ మంత్రి చెల్లుబోయిన వేణు పిలుపు ముఖ్య అతిధిగా పాల్గొన్న రాజమండ్రి అబ్జర్వర్ మరియు మాజీ ఎమ్మెల్యే తిప్పల గురుమూర్తి రెడ్డి, తూర్పుగోదావరి జిల్లా అధ్యక్షులు, మాజీ మంత్రి చెల్లుబోయిన వేణుగోపాలకృష్ణమాట్లాడుతూ సంక్షేమం అంటే ఏమిటో తన పథకాల ద్వారా అమలు చేసిన ఘనత జగన్మోహన్ రెడ్డిదేనని అన్నారు. కూటమి ప్రభుత్వం హామీలు అమలుచేయక పోవడాన్ని నిరసిస్తూ జగన్ ఇచ్చిన పిలుపు మేరకు బాబు స్యూరిటీ మోసం గ్యారంటీ అంటూ క్షేత్ర స్థాయిలో ప్రజలకు వాస్తవాలు వివరించే ప్రక్రియను ఐదువారాల్లో పూర్తిచేయాలని సూచించారు. జగన్మోహన్ రెడ్డి అమలుచేసిన పథకాలు అమలుతో పాటు అదనంగా కొన్ని పథకాలు ఇస్తామని చెప్పిన చంద్రబాబు అధికారంలోకి వచ్చి 13నెలలు అయినా అమలు చేయడం లేదన్నారు. హామీలు అమలుచేయకుండా మోసం చేయడం దారుణమన్నారు. ఆరోగ్యశ్రీ, ఫీజు రీఎంబర్స్ మెంట్ వంటి పథకాల ద్వారా డా రాజసుఖరరెడ్డి, అమ్మవడి, వాహనామిత్ర వంటి నవరరత్నాల ద్వారా జగన్ ప్రజల్లో నిలిచారని అన్నారు. హామీలు చేయకుండా చంద్రబాబు ప్రజలను మోసం చేసారని, అందుకే జగన్ చేసిన కార్యక్రమాలను ప్రజలు తలచుకుంటున్నారని అన్నారు. జగన్ ప్రభుత్వంలో నాయకులు గానీ, కార్యకర్తలు గానీ స్వార్ధంతో ఆలోచించి ఏ కార్యక్రమం చేయలేదని చెల్లుబోయిన వేణు స్పష్టంచేసారు. అందరికీ పథకాలను వర్తింపజేసామన్నారు. కావాలని పనిగట్టుకుని వైసిపి నాయకులమీద నిందలు మోపుతున్నారని ఆయన వాపోయారు. రేషన్ బియ్యం హాస్టల్ పిల్లలు తినడానికి పనికి రావని సాక్షాత్తూ ప్రస్తుత ప్రభుత్వంలో కేబినెట్ మంత్రి చెప్పారని వేణు గుర్తుచేసారు. మరి పిల్లలకు పనికిరాని బియ్యం పెద్దలకు పనికొస్తాయా అని ప్రశ్నించారు. మళ్ళీ అదే బియ్యం అమ్మేసుకుని ఎగుమతి చేసేస్తున్నారని నిందలు మోపుతున్నారని ఆయన వాపోయారు. పనికారని బియ్యాన్ని రేషన్ ద్వారా ఎందుకు పంచుతున్నారని నిలదీయాల్సిన అవసరం ఉందని ఆయన పిలుపు నిచ్చారు. ప్రజలను తప్పుదోవ పట్టించేలా వ్యవహరిస్తున్న కూటమి ప్రభుత్వానికి ప్రజలు తగిన ట్రీట్ మెంట్ ఇస్తారని ఆయన అన్నారు. ప్రతిపక్షంగా ప్రజాపక్షం వహిస్తున్నామని వేణు స్పష్టంచేసారు. నిజాలు ప్రజలకు చెబుతున్న సాక్షి ఛానల్ రాకుండా చేస్తున్నారని, అయితే కేబుల్ బిల్లు కోసం వచ్చేవారికి సాక్షి ఛానల్ చూపించకపోతే బిల్లు చెల్లించేది లేదని స్పష్టంగా చెప్పాలని వేణు అన్నారు. రాజమండ్రి అబ్జర్వర్, మాజీ ఎమ్మెల్యే తిప్పల గురుమూర్తి రెడ్డి , బిసి సంఘాల జె ఏసీ నాయకుడు మార్గాని నాగేశ్వరరావు, చందన నాగేశ్వర్, తదితరులు మాట్లాడారు. ఈసందర్భంగా బాబు స్యూరిటీ మోసం గ్యారంటీ ప్రచారం కోసం చంద్రబాబు రీకాలింగ్ క్యూ ఆర్ కోడ్ పోస్టర్ లను ఆవిష్కరించారు.

# ఈ కట్టడం అక్రమమా,,, సక్రమమా

బహుళ అంతస్తు కట్టడం ఎవరికీ కనబడదా ..?

అక్రమ నిర్మాణములు ప్రతిపక్ష,

వైసిపి నాయకులకు కనపడవా .?

పంచముఖ ఆంజనేయస్వామి టెంపుల్ వెనుక భాగంలో

నీటిపారుదల శాఖ వారి స్థలంలో

అక్రమ బహుళ అంతస్తుల నిర్మాణాలు

యవరికి కనపడకుండా అంతస్తు పైన అంతస్తు

కడుతుంటేఇరిగేషన్అధికారులకు ఏమియును నపడదా'?

సుండిపెంట గ్రామంలో యదేచ్చగా అక్రమ నిర్మాణాలు భూ

కబ్జాలపై జిల్లా యంత్రాంగం వెంటనే,స్పందించాలి..?

కబ్జాలు నిర్మాణాలు నుండిపెంట గ్రామంలో అడ్డుకట్ట



వేయకపోతే అర్ధడుగు స్థలం పంచముఖ ఆంజనేయ స్వామి వెనుక భాగములో కూడా ఉండదు..?

**జూలై 5 (అఖండ భూమి న్యూస్):** శ్రీశైల మండలం నంద్యాల జిల్లా శ్రీశైలం మండలం నుండి పెంట గ్రామంలో ఇటీవల పంచముఖి ఆంజనేయ స్వామి వెనుక భాగంలో ఆక్రమ నిర్మాణాలు భూ కబ్జాలు వైసిపి,, నాయకుల అండదండలతో ఊపొందుకుంటున్నాయి పంచముఖి ఆంజనేయస్వామి,,సమీపంలో నీటిపారుదల శాఖ వారి స్థలాలలో బహుళ అంతస్తు గృహాన్ని ప్రభుత్వ అనుమతులులేకుండా అక్రమ నిర్మాణాన్నిచేపడుతున్నాడు. వీరికి ఇరిగేషన్ శాఖ అధికారులు ఏ విధమైన చర్యలు చేపడుతారో వేచి చూడాలి ఇరిగేషన్ శాఖ అధికారులు గట్టి చర్యలుచేపట్టకపోతే ఈ అధికారులు?ఇంతేలే అని అనుకుంటారని సున్నిపెంట ప్రజలు అనుకుంటున్నారు? అధికారులమాటలెక్కవేయకుండాపట్టపగలే యదేచ్చగా బహుళ అంతస్తులు నిర్మాణం చేపట్టి అమ్మకాలకు తెరలేపుతున్నారు ఈ బహుళ అంతస్తు చేపట్టిన వ్యక్తికి ఎన్ని ఇరిగేషనుశాఖ గృహాలు ఇతని ఆధీనంలో ఉన్నాయో?అధికారులుబయట పెట్టాలివీరికి అమ్మటము కొనడం వీరికి పరిపాటిగా మారిందిఈ కారణం చేతనే ఈ బహుళ అంతస్తుఇరిగేషన్ పరిధిలో స్థలాన్ని పంచముఖి ఆంజనేయ స్వామి,వెనుక భాగంలోకట్టడం, చేపడుతున్నారు శ్రీశైలం మండల నీటిపారుదల శాఖ రెవిన్యూ శాఖల అధికారుల అనుమతులు లేకుండా కొందరు అక్రమ నిర్మాణాలు చేపడుతున్నారు అధికారుల ఆదేశాలను లెక్కచేయకుండా పట్టపగలు అధికారుల కళ్ళముందే బహుళ,అంతస్తు అక్రమ నిర్మాణాన్ని చేపడుతున్నాడు దీనిపై తగు శాఖ అధికారులు ఎలాంటి నిర్ణయాలు తీసుకుంటారో వేచి చూస్తామని స్థానిక ప్రజలు తెలిపారు,?

# స్మార్ట్ మీటర్ల ఒప్పందాన్ని వెంటనే రద్దు చేయాలి

-చంద్రబాబు, లోకేష్ ప్రజల్ని మోసం చేస్తున్నారు

-జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు టీ.కే. విశ్వేశ్వరరెడ్డి




**రాజమహేంద్రవరం జూలై 5 (అఖండ భూమి న్యూస్):** మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఆదానీ కంపెనీతో సెకీ ద్వారా చేసుకున్న స్మార్ట్ మీటర్ల ఒప్పందాన్ని వెంటనే రద్దు చేసుకోవాలని తూర్పు గోదావరి జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు టీకే విశ్వేశ్వరరెడ్డి డిమాండ్ చేసారు. ప్రస్తుత ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, మంత్రి నారా లోకేష్ దీనిపై వెంటనే ప్రజలకు స్పష్టత ఇవ్వాలన్నారు. ది రాజమండ్రి ప్రెస్‌క్లబ్‌లో శుక్రవారం జరిగిన మీడియా సమావేశంలో టీకే మాట్లాడుతూ నారా లోకేష్ యువగళం పాదయాత్ర చేసిన సమయంలో స్మార్ట్ మీటర్లు బిగించడానికి ఆదానీ సంస్థ ఉద్యోగులు ఇళ్లకు వస్తే వాటిని తీసుకుని బద్దలు కొట్టాలని పిలుపునిచ్చారని, ఇప్పుడు కూటమి ప్రభుత్వం స్మార్ట్ మీటర్లను ఇండ్లకి బిగించడానికి వస్తే ప్రజలందరూ నారా లోకేష్ చెప్పినట్టుగా స్మార్ట్ మీట్లను బద్దలు కొట్టాలనిలన్నారు. ఇళ్లకు, కమర్షియల్ కాంప్లెక్స్‌లకు స్మార్ట్ మీటర్లు బిగించడం వల్ల చాలా ఇబ్బందులు ఎదురవుతాయన్నారు. సెల్‌ఫోన్‌ను రీచార్జ్ చేసుకున్నట్టుగా ప్రతీ నెలా రీచార్జ్ చేసుకోవాల్సిన పరిస్థితి వస్తుందన్నారు. ఎవరైనా స్మార్ట్ మీటర్లు బిగించడానికి ఇళ్లకు వస్తే ప్రజలు వ్యతిరేకించాలని కోరారు. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు దీనిపై వ్యతిరేకంగా మాట్లాడిన చంద్రబాబు, లోకేష్ ఇప్పుడు స్పందించకపోవడం చాలా దారుణమన్నారు. జగన్ ఆదానీ కంపెనీతో 7 వేల మెగా వాట్ల 25 సంవత్సరాలకు సోలార్ పవర్ సరఫరా చేసేందుకు అనుమతి ఇచ్చి వారి ద్వారా 1750 కోట్ల రూపాయల లంచాలు అందుకున్నట్టు ఎఫ్.బి.ఐ. ఎప్పుడో అమెరికాలో కేసు పెట్టిందన్నారు. ఆదానీ, జగన్‌లపై చర్యలు తీసుకోకుండా ప్రధాని నరేంద్ర మోదీ అమెరికా అధ్యక్షుడు ట్రంప్‌తో మాట్లాడి ఈ విషయాన్ని పక్కదారి పట్టేలా చేసారని ఆరోపించారు. మోదీ అలా చేయకపోతే జగన్, ఆదానీ ఇప్పటికే అమెరికా జైలు ఊచలు లెక్కపెట్టేవారన్నారు. మోదీకి అదానీకి బినామీగా వ్యవహరిస్తున్నారని అందువల్లనే ఆయనకు కొమ్ము కాస్తున్నారని విమర్శించారు. ఇళ్లకు వచ్చి విద్యుత్ రీడింగ్‌లు తీసే పనిలో చాలా మంది ఉపాధి పొందుతున్నారని ఈ స్మార్ట్ మీటర్లు ఏర్పాటు చేస్తే బిల్లు తీసేవారు బిల్లులు ఉద్యోగ ఉపాధి కోల్పోయి రోడ్డున పడతారన్నారు. చంద్రబాబు వెంటనే సెకీ ద్వారా జరిగిన ఈ ఒప్పందాన్ని రద్దు చేస్తారో.. చేయరో చెప్పకపోతే ఆయనకు కూడా ఈ వ్యవహారంలో వాటాలు ముట్టినట్టుగానే భావించాల్సి ఉంటుందన్నారు. చంద్రబాబు అధికారంలోకి వచ్చిన వెంటనే వలంటీర్ల జీతాలను 10 వేలకు పెంచుతానని 2 లక్షల 70 వేల మందికి భవిష్యత్తు లేకుండా చేసి మోసం చేసారని ధ్వజమెత్తారు. సమావేశంలో కాంగ్రెస్ నాయకులు ఐ ఎన్ టి యు సి జిల్లా అధ్యక్షులు జేటీ రామారావు, సిటీ కాంగ్రెస్ పార్టీ జనరల్ సెక్రటరీ పట్నాల శ్రీనివాసరావు, తూర్పుగోదావరి జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు బిల్డర్ బాబీ, పీసీసీ సభ్యులు కిశోర్‌కుమార్ జైన్, కేకేసి జిల్లా అధ్యక్షులు దొంతుమళ్ల రాజ్‌కుమార్, మహిళా కాంగ్రెస్ నాయకురాలు జయలలిత తదితరులు పాల్గొన్నారు.

# నేదునూరి జానపద వాఙ్మయం నేటికీ ప్రామాణికమే




ఆదికవి నన్నయ్య విశ్వ విద్యాలయం తెలుగు శాఖ విభాగాధిపతి తటపట్ల సత్య నారాయణ



**రాజమహేంద్రవరం, జూలై 5 (అఖండ భూమి న్యూస్):** ఉభయ తెలుగు రాష్ట్రాల్లో తరతరాలుగా పల్లె ప్రజలు వాడుకునే జానపదాలపై జానపద ద్వారా జానపద వాఙ్మయోద్ధరక నేదునూరి గంగాధరం పరిశోధనే నేటికీ ప్రామాణికమని ఆదికవి నన్నయ్య విశ్వ విద్యాలయం తెలుగు శాఖ విభాగాధిపతి డాక్టరు తటపట్ల సత్య నారాయణ అన్నారు. జానపద వాఙ్మయోద్ధరక నేదునూరి గంగాధరం 122 వ జయంతి స్థానిక నేదునూరి గంగాధరం స్మారక గ్రంథాలయం లో శుక్రవారం గ్రంథాలయ కర్త, నేదునూరి కుమార్తె ఇందాని నిందాని సూర్య ప్రభావతి అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా జరిగిన సభలో డాక్టర్ సత్యనారాయణ మాట్లాడుతూ, తెలుగు రాష్ట్రాల్లోని గోదావరి జిల్లాలు ,రాయలసీమ ,తెలంగాణ ఆనాటి జనజీవనంలో ఉన్న మాండలీకాలు , జానపదాలు, పాటలు, గేయాలు, అన్ని సాహిత్య ప్రక్రియలోనూ గంగాధరం ప రిశోధించిన జానపద వాఙ్మయం డిజిటలైజేషన్ కావలసిన అవసరం ఉందన్నారు. తద్వారా విశ్వవ్యాప్తంగా నేదునూరి జానపద వాఙ్మయానికి గుర్తింపు లభిస్తుందన్నారు. టీవీఎస్ కృష్ణారావు మాట్లాడుతూ నేదునూరి జానపద వాఙ్మయం నేటి సమాజంలో విస్తృతంగా ప్రచారం కావలసిన అవసరం ఉందన్నారు. రంగంపేట జడ్పీ హైస్కూలు ఉపాధ్యాయురాలు శ్రీపాద సీతామహాలక్ష్మి మాట్లాడుతూ, తెలుగు సాహిత్యంలో జానపద సాహిత్యానికి ప్రత్యేకత ఉందని , జానపద వాఙ్మయం పరిశోధనకు నేదునూరి చేసిన కృషి తెలుగు నాట ఎవరూ చేయలేదని అన్నారు. ఆయన పరిశోధనా అంశాలు ఇంకా నేటికీ కొన్ని ఆముద్రితంగానే ఉన్నాయని, దీన్ని వాటిని వెలుగులోకి తీసుకురావాలన్నారు. బలరామనాయుడు మాట్లాడుతూ గోదావరి గట్టున నేదునూరి గంగాధరం విగ్రహాన్ని నెలకొల్పాలని కృషి చేయాలన్నారు. ఈ సందర్భంగా చిన్నపిల్లల జానపద కళా ప్రదర్శనలు ఆహూతులను ఆకట్టుకున్నాయి. అనంతరం వివిధ రంగాల్లో ప్రతిభ కనపరిచిన నేదునూరి గంగాధర పురస్కారం 2025 లను సాహిత్యంలో శ్రీపాద సీతామహాలక్ష్మి , ఉద్యోగ రంగంలో రిటైర్డ్ తాసిల్దారు కంభంపాటి శ్రీనివాస్, కూచిపూడి కళా రంగంలో తణుకు సాయి మాధవి, నటన రంగంలో డాక్టర్ జి సోమయాజుల నాయుడు లకు పురస్కారాలు అందజేసి సత్కరించారు ఈ కార్యక్రమంలో ఏ బి కృష్ణ శర్మ తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి... సంక్షేమమే లక్ష్యంగా సుపరిపాలన

- ప్రజా సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం
- కూటమి ప్రభుత్వంలోనే ప్రజలందరికీ న్యాయం
- ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్
- 6... 31 డివిజన్లలో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం



**రాజమహేంద్రవరం జూలై 5 (అఖండ భూమి న్యూస్):** అభివృద్ధి... సంక్షేమమే లక్ష్యంగా తమ ప్రభుత్వం పాలన సాగిస్తోందని, కూటమి అధికారం చేపట్టిన తరువాత ప్రజలందరికి సంక్షేమ ఫలాలు అందుతున్నాయని రాజమహేంద్రవరం సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ (వాసు) అన్నారు. స్థానిక 6, 31వ డివిజన్లలో 4వ రోజు 'సుపరిపాలనలో తొలి అడుగు' కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్... టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గన్ని కృష్ణ, ఏపీ శెట్టిబలిజ కార్పొరేషన్ చైర్మన్ కుడుపూడి సత్తిబాబు, రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి యర్రా వేణు గోపాల రాయుడు, రాష్ట్ర కార్యదర్శి కాశి నవీన్ కుమార్, ఛాంబర్ మాజీ అధ్యక్షులు దొండపాటి సత్యంబాబు, నాయకులు మజ్జి రాంబాబు, బుడ్డిగ రాధా తదితరులతో కలిసి 6వ డివిజన్ ఇన్‌ఛార్జ్ మజ్జి మణికంఠ, 31వ డివిజన్ ఇన్‌ఛార్జ్ చింతా జోగినాయుడు, మహిళా నాయకురాలు మాలే విజయలక్ష్మి తదితరుల పర్యవేక్షణలో ఇంటింటికీ వెళ్లి సుపరిపాలనలో తొలి అడుగు కరపత్రాలను అందచేసి స్థానికంగా నెలకొన్న సమస్యలు అడిగి తెలుసుకున్న ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ సత్వరం పరిష్కారం చేయాలని కార్పొరేషన్ అధికారులు, సచివాలయ సిబ్బందిని ఆదేశించారు. ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. గత ఐదేళ్ల వైకాపా చేసిన నిర్లక్ష్యం వల్ల ప్రజల సమస్యలతో సతమతమవుతున్నారన్నారు. ఒక రేషన్ కార్డు కానీ, కొత్త పెన్షన్ కానీ మంజూరు కాలేదన్నారు. కూటమి అధికారంలోకి వచ్చిన వెంటనే కొత్త పెన్షన్లు మంజూరు చేయడం జరిగిందని, రేషన్ కార్డులు ఇవ్వబోతున్నామన్నారు. ఎన్నికల ముందు వైకాపా వారు చట్టబద్ధత లేని పట్టాలు ఇవ్వడం జరిగిందని, కూటమి అధికారంలోకి వచ్చిన తరువాత చట్టబద్ధత కల్పించి అర్హులకు సెంటు కాకుండా రెండు సెంట్ల భూమి ఇచ్చేందుకు ప్రణాళిక సిద్ధం చేసినట్టు తెలిపారు. నగరంలో అవసరమైన ప్రాంతాల్లో రోడ్లు, డ్రైనేజీలు నిర్మించడం జరుగుతోందన్నారు. నగరంలో లో ఓల్టేజీ సమస్య లేకుండా అవసరమైన మేరకు ట్రాన్స్ ఫార్మర్లు ఏర్పాటు చేయించడం జరుగుతోందన్నారు. ప్రజా సమస్యలను అర్థం చేసుకుంటూ వారి ఆలోచనలకు తగ్గట్టుగా అభివృద్ధి పనులు చేస్తున్నామన్నారు. ఎన్నికలలో ఇచ్చిన హామీ మేరకు పెంచిన పింఛన్ల పంపిణీ, అన్న క్యాంటీన్ల పునరుద్ధరణ, ఉచిత గ్యాస్ సిలిండర్లు, తల్లికివందనం పథకాలను అమలు చేశారన్నారు. నియోజకవర్గంలో తాగునీరు, పారిశుధ్య సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. గత ఐదేళ్ల వైసీపీ పాలనలో దోచుకోవడమే లక్ష్యంగా ప్రభుత్వం పనిచేసిందన్నారు. నాడు రోడ్లపై వెళ్లాలంటే నరకయాతన పరిస్థితి ఉండేదని, ప్రస్తుతం సుఖంగా వెళ్లే పరిస్థితికి ప్రజా ప్రభుత్వం తీసుకువస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో పోలాకి పరమేష్, కిలపర్తి నాగభూషణం, నందిగాని మురళీకృష్ణ, మీసాల నాగమణి, శనపతి సత్తిబాబు, వీరా రాము, పైలా రాంబాబు, అధిక సంఖ్యలో పార్టీ కార్యకర్తలు, అభిమానులు, మహిళలు పాల్గొన్నారు.

# విద్యార్థులు ఫుల్ - వసతి సౌకర్యం నిల్.

**భూదరరాళ్ళ పంచాయితీలో 7 పాఠశాల ల్లో నెలకొన్న దుస్థితి.**



**కొయ్యూరు, అల్లూరి జిల్లా జూలై 5 (అఖండ భూమి న్యూస్):** పాఠశాలలు ఉన్నాయన్న పేరేగాని ఏడు గ్రామాలకు బడులకువసతి సౌకర్యం లేక ఏడాదిగా విద్యార్థులు అవస్థలు పడుతున్న పరిస్థితి. ఎలాగో నెట్టికొస్తే ఈ ఏడాది మళ్ళీ రెడ్డొచ్చాడు.. మొదలెట్టు.. అన్నా చంధంగానే ఉంది ఆయా మారుమూల ఆదివాసీ గిరిజన గ్రామాల పాఠశాలల దుస్థితి. అల్లూరి జిల్లా కొయ్యూరు మండలం భుదరాళ్ళ పంచాయితీ లో దశాబ్దాలుగా దాదాపు ఏడు గ్రామాల్లో పాఠశాలలున్నాయన్నా పాఠశాల భవనాల్లేక పిల్లలు ఉండి అవస్థలు పడుతున్నట్టు ఆ పంచాయితీ సర్పంచ్ సాగిన సంజీవ్, ముత్యాలమ్మ లు అంటున్నారు. వీటిలో భాగంగా గొర్రెల మెట్ట ఎంపీపీ పాఠశాలలో సుమారు 35 మంది విద్యార్థులు విద్య నభ్యసిస్తున్నారు. ఇటీవల కురిసిన భారీ అకాల వర్షాలకు పాఠశాల రేకులు గాలికి ఎగిరిపోయి పూర్తిగా ధ్వంసం అయ్యాయి.ఈ పాఠశాలకు మరమ్మతులు చేయక ఒక కిలోమీటరు దూరంలో ఉన్న ఒక చర్చి లో పాఠశాలను భోధన సాగిస్తున్నట్లు సర్పంచ్ సంజీవ్ తెలిపారు. ఇదే పరిస్థితి లో పంచాయితీ లో గోధుమలంక, బాలరెవుల, అన్నవరం, పోకలపాలెం, తదితర గ్రామాల్లో ఉన్న పాఠశాలలు శిథిలవస్థకు చేరి కొన్ని పడిపోగా, మరి కొన్ని నిలువ నీడ లేని పరిస్థితి ఉన్నట్టు సర్పంచ్ తెలిపారు.ఎన్నోసార్లు వీటి కి మరమ్మతు చేయాలని, కొత్త భవనాలు నిర్మించాలని జిల్లా కలెక్టర్ నిర్వహించే "స్పందన"మీ కోసం " కార్యక్రమంలో స్థానిక సర్పంచ్, గ్రామస్తులు, పిల్లల తల్లిదండ్రులు కలిసి స్వయంగా విన్నవించినా నేటికీ స్పందన లేదని, మా సమస్యలు సమస్య గానే ఉన్నట్టు సర్పంచ్ ముత్యాలమ్మ ఆవేదన వ్యక్తంచేశారు. ప్రజలు ఎదుర్కొంటున్న పలు సమస్యలతో పాటు అత్యవసరమైన పాఠశాలల ఏర్పాటు తగిన ప్రాధాన్యత కల్పించాలని కోరుతున్నారు. ఎప్పటికైనా జిల్లా కలెక్టర్ ప్రత్యేక చర్యలు తీసుకుని పాడైన పాఠశాలలకు తక్షణమే ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేసి పిల్లలకు విద్యా సౌకర్యం కల్పించాలని భూదరాళ్ళ సర్పంచ్ సాగిన ముత్యాలమ్మ వార్డు సభ్యులు సంజీవ్ లు విజ్ఞప్తి చేస్తున్నారు.

## శీర్షిక విలేకరి సమస్త

# మానవాళి మనుగడ కోసం



నీ ప్రాణాలను పన్నంగా పెట్టీ ఉద్యోగం చేస్తున్న వీరుడా ఓ విలేకరి అందుకో మా అభినందనలు..! పెరుకపోయిన అంతుచిక్కని సామాజిక రుగ్మతలను పెన్నుతో నయం చేసిన సామాజిక వైద్యుడా ఓవిలేకరి అందుకో మా అభినందనలు..! దోపిడి దౌర్జన్యాలను కలంతో అతంచేసి ప్రజా మన్నలను పొందిన ధైర్యవంతుడా ఓ విలేకరి అందుకో మా అభినందనలు..! మహిళలపై జరగుతున్న ప్రతీ సంఘటనలను కలంతో సమాజం ముందు వుంచుతు, వీరనారీమణుల జీవిత చరిత్రను తెలుపుతూ మహిళలో ధైర్యసాహసాలు నింపిన ఆత్మీయుడా ఓవిలేకరి అందుకో మా అభినందనలు..! అహర్నిశలు సమాజం కోసం కష్టపడే మీరు ఆయురారోగ్యాలతో పదికాలాలపాటు సంతోషంగా ఉండాలని మంచి రోజులు రావాలని కోరుకుంటూ...రచన ??మంజుల పత్తిపాటి. మాజీ డ్కెరెక్టర్ ఆలేరు వ్యవసాయ మార్కెట్ కమిటీ .యాదాద్రి భువనగిరి జిల్లా, తెలంగాణ రాష్ట్రం. చరవాణి 9347042218

# విద్యార్థులకు నోటు పుస్తకాల పంపిణీ



**వేపాడ జూలై 5 (అఖండ భూమి న్యూస్):** మండలంలోని వల్లంపూడి మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల విద్యార్థిని విద్యార్థులకు దొగ్గ మల్లమ్మ సర్వీసెస్ చారిటబుల్ ట్రస్ట్ నోటు పుస్తకాలను పంపిణీ చేశారు.అనకాపల్లి జిల్లా కే.కోటపాడు మండలం ఏ. కోడూరు గ్రామానికి చెందిన దొగ్గ మల్లమ్మ సర్వీస్ చారిటబుల్ ట్రస్ట్ చేస్తున్న సేవా కార్యక్రమాలు పట్ల హర్షం వ్యక్తం చేస్తూ ఇలాంటి మంచి మంచి కార్యక్రమాలు ఎన్నో చేయాలని చారిటబుల్ ట్రస్ట్ కి పాఠశాల విద్యార్థులు, తల్లిదండ్రులు ఉపాధ్యాయులు అభినందనలు తెలియజేశారు.

## పెంచిన విద్యుత్తు చార్జీలు

# తగ్గించాలి. స్మార్ట్ మీటర్లు రద్దు చేయాలి

సిపిఐ జిల్లా కార్యదర్శి" పోట్టిక సత్యనారాయణ" డిమాండ్




**కొయ్యూరు అల్లూరి జిల్లా జూలై 5 (అఖండ భూమి న్యూస్):** పెంచిన విద్యుత్ చార్జీలను తగ్గించి స్మార్ట్ మీటర్ల బిగించడం వెంటనే నిలుపుదల చేయాలని భారత కమ్యూనిస్టు పార్టీ అల్లూరి జిల్లా కార్యదర్శి పోట్టిక సత్యనారాయణ డిమాండ్ చేశారు. శనివారం మండలంలో రావణా పల్లి గ్రామంలో పెంచిన విద్యుత్ చార్జీలపై నిరసన కమ్యూనిస్టు పార్టీ ఆధ్వర్యంలో చేపట్టారు ఈ సందర్భంగా పొట్టిక సత్యనారాయణ మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఆదానితో చేసుకున్న సోలార్ విద్యుత్తు ఒప్పందాలు రద్దు చేయాలని డిమాండ్ చేశారు. పింఛినవిద్యుత్ చార్జీలను తగ్గించేంతవరకు భారత కమ్యూనిస్టు పార్టీ ఆధ్వర్యంలో నిరసనలు చేపడుతూనే ఉంటామని ప్రభుత్వానికి హెచ్చరించారు ఈ కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యుడు ఇరవాడ దేముడు మండల కార్యదర్శి ఉల్లి సూరిబాబు గిరిజన సమైక్య జిల్లా అధ్యక్షుడు దర్శి సతీష్ మండల పార్టీ సహాయ కార్యదర్శి ధన్యంరాజు కనకరాజు వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు వియ్యపు నానాజీ మాదల సత్యనారాయణ పుట్టుకూరి దార మల్లేష్ చంద్రు కృష్ణ ఇరవాడ రాజబాబు తదితరులు పాల్గొన్నారు

# జర్నలిస్టుల ఇండ్ల స్థలాల సమస్యలను పరిష్కరించాలి

జర్నలిస్ట్ యూనియన్ జిల్లా అధ్యక్షులు బాబా డిమాండ్....



**ఆలేరు జూలై 5 (అఖండ భూమి న్యూస్):** జిల్లా వ్యాప్తంగా నెలకొన్న నివాస స్థలాల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని తెలంగాణ జర్నలిస్టు యూనియన్ జిల్లా అధ్యక్షులు మహమ్మద్ బాబా ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం నాడు యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణ కేంద్రంలోని రహదారి బంగ్లాలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వంలో జర్నలిస్టులకు అందించిన నివాస స్థలాల పట్టాలను పంపిణీ చేసినప్పటికీ స్థలాలను చూపించకపోవడం ఎంతవరకు సమంజసం అని ప్రశ్నించారు. ప్రస్తుత ప్రజా ప్రభుత్వమైనా జర్నలిస్టుల నివాస స్థలాల సమస్యలను వెంటనే పరిష్కరించి, ఆదుకోవాలని కోరారు. జర్నలిస్టులకు సొంత నివాసాలు లేక అద్దె గృహాలలో నివాసం ఉంటూ జీవనాన్ని ముందుకు తీసుకు వెళుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇందిరమ్మ గృహ పథకంలో జర్నలిస్ట్ ప్రాధాన్యత కల్పించాలని డిమాండ్ చేశారు. లేకుంటే తెలంగాణ జర్నలిస్టు యూనియన్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమం నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు కూళ్ల సిద్దులు, జిల్లా కార్యనిర్వాహక అధ్యక్షులు బోడ నరేష్, జిల్లా నాయకులు మహమ్మద్ నబీ, తదితరులు పాల్గొన్నారు....

# కుల సంఘాల ప్రతినిధుల నుంచి ఎమ్మెల్యేకు వినతులు

సంఘాల సమస్యల పరిష్కారానికి ఎమ్మెల్యే హామీ



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి జూలై 5 (అఖండ భూమి న్యూస్):** కామారెడ్డి జిల్లా రాజంపేట మండల కేంద్రానికి చెందిన వివిధ కుల సంఘాల ప్రతినిధులు శనివారం కామారెడ్డి బీజేపీ శాసనసభ్యులు కాటిపల్లి వెంకట రమణారెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ముదిరాజ్ సంఘం, పద్మశాలి సంఘం, గౌడ్ సంఘం, కాసం సంఘం, కోమటి సంఘం, రజక పెద్ద సంఘం, కురేలి పెద్ద సంఘం, మేకల సంఘం, రజక సంఘం, విశ్వబ్రాహ్మణ సంఘం, పాశం సంఘం, ముస్లిం సంఘం, శివ మున్నూరు కాపు సంఘం, కాటిపాపల సంఘం, కట్లకుంట్ల సంఘం, మెత్తల వారి సంఘం, మాదిగ సంఘం, నాయిని బ్రాహ్మణ సంఘం, కుమ్మరి సంఘం ప్రతినిధులు తమ సంఘాలకు సంబంధించిన సమస్యలు, సమస్యల పరిష్కారం కోసం అభివృద్ధి అంశాలను వినతిపత్రాల రూపంలో ఎమ్మెల్యేకు సమర్పించారు. సమావేశంలో ప్రతినిధులు మాట్లాడుతూ, తాము ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరించడానికి ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. వినతులను సమీక్షించిన ఎమ్మెల్యే కాటిపల్లి వెంకట రమణారెడ్డి సమస్యల పరిష్కారం కోసం తనవంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ప్రతి సంఘానికి అభివృద్ధి సాధనలో సమాన స్థానం ఉంటుందన్న విశ్వాసాన్ని తెలిపారు. ఈ సందర్భంగా కుల సంఘాల సభ్యులు ఎమ్మెల్యే యొక్క సానుకూల స్పందనకు కృతజ్ఞతలు తెలిపారు. మండలంలోని వివిధ సామాజిక వర్గాల మధ్య సమన్వయం, సహకారం మరింత బలపడేందుకు ఈ సమావేశం ఉపకరిస్తుందని వారు ఆశాభావం వ్యక్తం చేశారు.

# హిందూ, ముస్లింల ఐక్యతతో

రంగారెడ్డి జిల్లాలో ఘనంగా పీర్ల పండుగ ఉత్సవాలు...



**రంగారెడ్డి జూలై 5 (అఖండ భూమి న్యూస్):** డివిజన్ 124 పరిధిలోని శంషిగుడాలో ఉన్న దర్గాలో గౌస్ అశ్వర్యంలో నిర్వహించిన పీర్ల పండుగ ఉత్సవానికి డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ హాజరై పీర్ల దేవుళ్ల ప్రతిమలను పూజించారు, ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ ప్రపంచవ్యాప్తంగా ఉండే ముస్లింలందరూ రంజాన్, బక్రీద్ తర్వాత జరుపుకునే ముఖ్యమైన పండుగల్లో మొహర్రం వేడుకలలో చిన్న పెద్ద ఐకమత్యంతో అన్ని కులాల వారు పీర్ల పండుగను జరుపుకుంటారు, ఒకటని అన్నారు. డివిజన్ ప్రజలందరూ కులమతాలకి అతీతంగా అన్ని పండుగలు ఆనందంగా జరుపుకోవాలని తెలియ చేశారు. కార్యక్రమంలో శివరాజ్ గౌడ్, ఇమ్రాన్, పద్మారావు, సుబాబా, కళ్యాణ్, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

## కొత్త రేషన్ కార్డులో మార్పులు

# చేర్పులు.. ఇక పై అవి కనిపించవు!...



**రంగారెడ్డి జూలై 5 (అఖండ భూమి న్యూస్):** రాష్ట్రంలో ప్రజా సంక్షేమమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం అడుగులు వేస్తోంది. ఇందులో భాగంగా పలు ప్రభుత్వ పథకాలు అమలు చేస్తోంది, పేదలకు అండగా నిలబడేందుకు ఎన్నికల సమయంలో ఇచ్చిన సూపర్ సిక్స్ పథకాలను ఒక్కొక్కటిగా అమల్లోకి తీసుకొస్తుంది. ఇప్పటికే పలు హామీలు అమలు చేసిన కూటమి ప్రభుత్వం కొత్త రేషన్ కార్డులపై ప్రత్యేక దృష్టి పెట్టింది. ఈ తరుణంలో ఏపీలో స్మార్ట్ కార్డుల రూపంలో కొత్త రేషన్ కార్డులు పంపిణీ చేసేందుకు ఎన్డీయే కూటమి ప్రభుత్వం కసరత్తు చేస్తోంది. ఈ క్రమంలో క్యూ.ఆర్ కోడ్‌తో వివరాలు ప్రత్యక్షమయ్యేలా పాత కార్డుల స్థానంలో కొత్తవి వచ్చే నెల(ఆగస్టు)లో పంపిణీ చేయనుంది. కొత్త రేషన్ కార్డులో నేతల ఫొటోలు లేకుండా, ప్రభుత్వ అధికారిక చిహ్నం, లబ్ధిదారు ఫొటో మాత్రమే ఉండేలా చర్యలు తీసుకుంటుంది. ఈ నేపథ్యంలో 1.46 కోట్ల పాత కార్డులతో పాటు కొత్తగా 2 లక్షల కొత్త రేషన్ కార్డుదారులకు వచ్చే నెలలో వీటిని జారీ చేయనుంది. స్మార్ట్ రేషన్ కార్డుల ద్వారా లబ్ధిదారుడి రేషన్ కార్డు స్టేటస్‌ను చెక్ చేసుకునేందుకు అవకాశం కూడా ఉంటుంది. ఇందుకోసం అధికారిక వెబ్‌సైట్ https://vswsonline.ap.gov.in/ ను సందర్శించాలి. హోమ్ పేజీలో Service Request Status Check సెర్చ్ లింక్ లో రేషన్ కార్డు దరఖాస్తు చేసుకున్నప్పుడు ఇచ్చిన నంబర్‌ను ఎంటర్ చేయాలి. ఆ తర్వాత క్యాప్చాను నమోదు చేసి సెర్చ్‌పైనే క్లిక్ చేస్తే రేషన్ కార్డు స్టేటస్ తెలుసుకోవచ్చు.

## పలు కుటుంబాలను పరామర్శించిన
# ఆలేరు మాజీ ఎమ్మెల్యే బిక్షమయ్య గౌడ్





**తుర్కపల్లి జూలై 5 (అఖండ భూమి న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా తుర్కపల్లి మండలంలోని పెద్ద తండాకు చెందిన మోతిలాల్ కుటుంబాన్ని శనివారం నాడు ఆలేరు మాజీ ఎమ్మెల్యే, బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు బూడిద బిక్షమయ్య గౌడ్ మోతిలాల్ నివాసానికి బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కల్లూరు రామచంద్రారెడ్డి తో కలిసి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు. అనంతరం మండలంలోని గొల్లగూడెం గ్రామానికి చెందిన దేశ పాండ్యా బాలయ్య మరణించిన విషయం తెలుసుకున్న వారు ఆయన నివాసానికి వెళ్లి, కుటుంబ సభ్యులను పరామర్శించి మన ధైర్యం కల్పించారు. తదనంతరం నాగాయపల్లి తండాకు చెందిన స్వామి నాయక్, బిల్యా నాయక్ తండాకు చెందిన భూక్య గోవిందులు మరణించిన విషయం తెలుసుకున్నవారు వారి నివాసాలకు వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించి, ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు పిన్నపురెడ్డి నరేందర్ రెడ్డి, నరసింహారెడ్డి, మాజీ ఎంపీపీలు బబ్బూరి రవీందర్ గౌడ్, భూక్య సుశీల రవీందర్, తాజా మాజీ సర్పంచులు పలుగుల నవీన్, బోయిన రాజయ్య, సాగర్ల రమేష్ యాదవ్, నాయకుడు యండి రమ్ము, బద్ధు నాయక్, రాజేష్ నాయక్, బిచ్చు నాయక్, హరి నాయక్, లచ్చిరాం నాయక్, భాస్కర్, నల్ల శ్రీకాంత్, మృతుల కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు, ఆయా గ్రామాల ప్రజలు, తదితరులు పాల్గొన్నారు....


## హిందు, ముస్లింల సమైక్యతకు చిహ్నం పీర్లపండుగా

కవి,లెక్చరర్ ఉమాశేషారావు వైద్య..



**కామారెడ్డి జూలై 5 (అఖండ భూమి న్యూస్):** ముహర్రం ఉల్.హారామ్ అని పిలవబడే ఈపండు గ ఇస్లామీయ క్యాలెండర్ లోని మొదటి నెల మొహర్రం మాస మారం రోజున ఇస్లాం నూతన సంవత్సరంప్రారంభించబడుతుంది ఇది అరబ్బీ క్యాలెండర్ యొక్క మొదటి నెల ప్రాచీన కాలంలో అసుర దినం అనగా ముహూర్తం యొక్క పదవ తేదీని సాంప్రదాయక గుర్తుల కనుగుణంగాపండుగజరుపుకునే వారు ఈ పేరు వినగానే పేర్లు నిప్పుల గుండాలు, గుండెలు బాదుకుంటూమతంచదవటాలు గుర్తుకొస్తాయి. మొహర్రం జరిగే పది రోజులు విషాద దినాలే కానీ ఎంత మాత్రం పర్వదినాలు కావు సా.శ. 632లో మహమ్మద్ ప్రవక్త పరమపదించారు. ప్రజాస్వామ్య రీతిలో కాలీఫాలను ఎన్నుకోవాలి. హాజరత్ అబూ బక్రి ద్ సిద్ధిక్ హజ్రత్ ఉమర్హజరత్ ఉస్మాన్ హాజరత్అలీ వివరంగా ఎన్నికైన వారే దైవ ప్రవక్త మనవలు హజ్రత్ అలీ తనయులు ఇమామ్ హుస్సేన్ ను ప్రతినిధిగా ఎన్నుకున్నారు. సిరియా ప్రాంత గవర్నర్ లో అధికార దాహం పెరిగి ఇమామ్ హుస్సేన్నుగద్దెదించుకోవాలనుకున్నాడు. యుద్ధంవలనఅమాయకుల ప్రాణాలు పోతాయని తన పదవిని త్యాసించాడు అయితే కొద్ది వ్యవధిలోనే విషప్రయోగం గురై ఇస్తాడు ఇమామ్ కుటుంబ సభ్యులు స్త్రీలు పిల్లలు కలిసి మొత్తం 72 మంది ఇమామ్ హుస్సేన్ వెంట ఉన్నారు. పది రోజులు యుద్ధం జరిగింది. ఇమామ్ హుస్సేన్పరి వారం విరోచితంగా పోరాడి హుస్సేన్ ఒక్కరేమిగిలారు. శుక్రవారం మధ్యాహ్నం నమాజ్ కోసం శత్రువును అడిగి కొన్ని నిమిషాలు అనుమతి పొందారు. ప్రార్థనలో నిమగ్నమైన ఇమామ్ను వెన్నుపోటు పొడిచి సంహరించారు. మొహర్రం పది రోజుల విచార దినాలు అమరవీరుల నేలగా వర్ణిస్తూ పండుగల కాకుండా వర్ధంతిలా జరుపుకుంటారు. తెలంగాణలో హిందువులు ముస్లింలు సోదర భావంతో త్యాగానికి ప్రతిరూపంగా ఈ పండుగ జరుపుకుంటారు. హిందువులు దూది పేరు కుడుకలు చెల్లించి మొక్కులు తీర్చుకుంటారు. అసైదుల ఆడుతూ జాతీయ సమైక్యతకు మారుపేరుగా సోదర భావాన్ని పెంపొందించే పీర్లు పండుగ అని అంటారు.

## నవవిధ భక్తి మార్గాల ద్వారా భగవంతుని చేరుకోవచ్చు





-శ్రీ గోవిందగిరి స్వామి శిష్యుడు

శ్రీ రాఘవేంద్ర స్వామి

**నిజామాబాద్ జిల్లా బాల్కొండ నియోజకవర్గం జూలై 5 (అఖండ భూమి న్యూస్):** నిజామాబాద్ జిల్లా వేల్పూర్ శ్రీ షిరిడి సాయిబాబా దేవాలయ ప్రాంగణంలోని గోవిందగిరి కళ్యాణ మండపంలో 3వ రోజు శనివారం "అఖండ గురునామ సప్తహస్మరణ" బృహత్తర కార్యక్రమాన్ని అత్యద్భుతంగా నిర్వహిస్తున్నారు. కార్యక్రమంలో కనుకున్నాల రాజేశ్వర్ మాట్లాడుతూ వేల్పూర్ మండల్ పరిధిలో నిర్వహించిన కార్యక్రమానికి సామి గారి సేవలకు భక్తులు అందరూ రావడం కార్యక్రమానికి విజయవంతం చేసిన భక్తులకు పేరుపేరునా ధన్యవాదాలు తెలిపిన రాజేశ్వర్ శ్రీ రాఘవేంద్ర స్వామీజీ ఆధ్యాత్మిక ప్రసంగం చేశారు. తమ ప్రసంగంలో భక్తి ఒక పవిత్రమైన భావన. దైవం పట్ల భక్తి భావన కలవారిని భక్తులు అంటారు. భక్తి యోగం గురించి భగవద్గీతలో వివరించి ఉంది. ఆ ప్రకారంగా భక్తియోగం వేదాంతల సారమని తెలుస్తోంది. భగవంతుని చేరుకోవడానికి నారద భక్తి సూత్రాలు పలు రకాల భక్తి విధాల గురించి పేర్కొన్నది. బమ్మెర పోతనామాత్యుడు రచించిన భాగవతం ప్రకారం భగవంతుని చేరుకోవడానికి నవవిధభక్తి మార్గాలు ఉన్నాయి. నవ అనగా 9 రకాలైన భక్తి మార్గాలు భాగవతం లోని ప్రహ్లాద చరిత్ర ఘట్టంలో ఉంది. "శ్రవణం కీర్తనం విష్ణో: స్మరణం పాద సేవనం అర్చనం వందనం దాస్యం! సత్యమాత్మ నివేదనం" అంటారు. సత్పురుషుల వాక్యాలు, సత్ గ్రంథాలు విన్న మానవుడు మంచివాడిగా మారడానికి అవకాశం ఉంది. శ్రవణం సులభమైన మార్గం. మహిమలను నిరంతరం కీర్తించుట కీర్తనా భక్తి విధానం. భగవంతుని లీలలను మనసులో నిలుపుకొని ఆ లీలలను నిరంతరం స్మరించడమే స్మరణ భక్తి విధానం. భగవంతుని సర్వావయవాలలో ప్రధానమైనది పాదాలు అని రాఘవేంద్ర స్వామీజీ తెలిపారు. ఇట్టి సత్కార్యములో గోవిందగిరి స్వామి శిష్యులు, సాయి సేవకులు, వివిధ గ్రామాల నుండి విచ్చేసిన భక్తజనులు తదితరులు పాల్గొన్నారు.

## జూలై 13, 14గద్వాల్ పట్టణంలో జరిగే ఆవాజ్ రాష్ట్ర మహాసభను జయప్రదం చేయండి

జిల్లా అధ్యక్షులు ఇక్బాల్ పిలుపు....



**ఆలేరు జూలై 5 (అఖండ భూమి న్యూస్):** జులై 13, 14న గద్వాల పట్టణ కేంద్రంలో జరిగే ఆవాజ్ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలని కోరుతూ శనివారం నాడు యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణ కేంద్రంలో రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో ముద్రించిన కరపత్రాలను జిల్లా అధ్యక్షులు ఆవిష్కరించి, పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో ఒక మైనార్టీల పేదరికం, నిరక్షరాస్యత, నిరుద్యోగం, వెనకబాటు లాంటి అనేక సమస్యలతో ఇబ్బందులు పడుతున్నారని చెప్పారు. లౌకిక, ప్రజాస్వామ్య, పరిరక్షణ, రాజ్యాంగ హక్కుల సాధన కోసం రాష్ట్రవ్యాప్తంగా విశాల ప్రాతిపదికన పనిచేస్తున్న ఏకైక సంఘం ఆవాజ్ అని అన్నారు. బిజెపి పాలిత రాష్ట్రాలలో బుల్డోజర్లతో మైనార్టీల నివాసాల కూల్చివేత చేస్తూ అనేక ఇబ్బందులకు గురిచేస్తున్నారని ఆరోపించారు. విద్వేష, విష బీజాలు ప్రజల మదిలో నాటుతూ తమ రాజకీయ పబ్బం కడుక్కోవడానికి బిజెపి ప్రభుత్వం చేస్తున్న అనేక కుట్టలను ప్రజలకు వివరించి, ప్రజల మద్దతు కోసం ఆవాజ్ చేస్తున్న కృషిని రాష్ట్ర మహాసభలలో చర్చించనున్నట్లు తెలిపారు. భారత రాజ్యాంగపై దాడి చేస్తూ రాజ్యాంగ మౌలిక సూత్రాలను సవర్ణ చేయాలనే ఆలోచనలను కేంద్ర ప్రభుత్వం చేస్తున్నదని ఆందోళన వ్యక్తం చేశారు. మైనార్టీలు వాస్తవ జీవితాలలో ఎదుర్కొంటున్న పరిస్థితులను తెలంగాణ ప్రజలకు వివరించి, మతోన్మాద శక్తులు సృష్టిస్తున్న అపోహాలు, దూరం చేసి, మైనార్టీలపై జరుగుతున్న అసత్య, విద్వేష ప్రచారాలను ఎండగడుతూ ప్రజలను చైతన్యవంతం చేసి,లౌకికవాదాన్ని, మతసామరస్య విధానాలను ముందుకు తీసుకువెళ్లి దేశ ప్రజల మధ్య సోదర భావాన్ని పెంపొందించవలసిన బాధ్యతను ఆవాజ్ గుర్తించి, కృషి చేస్తుందని వివరించారు. గద్వాల్ పట్టణంలో జరుగుతున్న మూడో రాష్ట్ర మహాసభలలో ప్రజా సమస్యలను, ముస్లిం మైనార్టీ వర్గంపై మతోన్మాద బిజెపి ప్రభుత్వం చేస్తున్న దుష్ప్రచారాన్ని సవివరంగా వివరించి, ప్రజాక్షేత్రంలో ప్రజల మద్దతు కూడ కట్టేందుకు ప్రత్యేక కార్యచరణ రూపొందించి, ముందుకు వెళ్లేందుకు దోహదపడతాయని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా గౌరవ అధ్యక్షులు ఎస్కే లతీఫ్, నాయకులు ఎంఏ మతిన్, ఎండి అఖిల్, ఎండి బద్రుద్దీన్, ఎండి యూసుఫ్, ఎండి అఫ్రిది, ఎండి ఇమ్రాన్, ఎండి షబ్బీర్, ఎండి అమీర్, ఎండి నయీమ్, ఎండి హర్షద్, ఎండి యూసుఫ్, హిందీ బాబా, తదితరులు పాల్గొన్నారు....

# మోడీ పాలనలో ప్రజల బ్రతుకులు అగమ్య గోచరం

జూలై 9న జరిగే దేశవ్యాప్త సమ్మెలో సకలజనులు పాల్గొనాలి.....

సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జహంగీర్ పిలుపు....



**జూలై 5 (అఖండ భూమి న్యూస్):** మోడీ పదేళ్ల పాలనలో దేశంలో పేదల బతుకులు అస్తవ్యస్తంగా మారాయని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు మహమ్మద్ జహంగీర్ అన్నారు. శనివారం నాడు యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలోని సుందరయ్య భవనంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి పున్నమడుగు నరసింహ అధ్యక్షతన జరిగిన జిల్లా ప్రజా సంఘాల నాయకుల సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ నరేంద్ర మోడీ ప్రభుత్వ పాసిస్టు విధానాలకు వ్యతిరేకంగా జూలై 9న నిర్వహించ తలపెట్టిన దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో సకల జనులు, వ్యవసాయ కార్మికులు, రైతులు, విద్యార్థి, యువజనులు పెద్ద సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. సార్వత్రిక సమ్మె జయప్రదం ద్వారా మోడీ ప్రభుత్వానికి తగిన గుణపాఠం చెప్పేందుకు ఇదే మంచి అదును అని అన్నారు. కేంద్రంలో బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుండి ప్రజల జీవన వ్యవస్థ చిన్నాభిన్నం అయ్యిందని ఆవేదన వ్యక్తం చేశారు. పేదలను, వ్యవసాయ కార్మికులను, కార్మికులను, రైతులను, విద్యార్థులను, యువజనులను, మహిళలను మోసం చేసి బడా కార్పొరేట్ సంస్థలకు పచ్చ కార్పెట్ పరిచి, లేబర్ కోడ్లను, నూతన సాగు చట్టాలు, నూతన విద్యా విధానం పేరుతో విద్యార్థులను విద్యకు దూరం చేయాలని, పిల్లలకు రక్షణ లేకుండా, ఒక ఉద్యోగాలు కల్పించకుండా, కార్మిక హక్కులను హరిస్తూ, రైతులను వ్యవసాయం నుండి దూరం చేసేందుకు చేస్తున్న నరేంద్ర మోడీ ప్రభుత్వ కుట్రలకు వ్యతిరేకంగా జులై 9న తలపెట్టిన దేశవ్యాప్త సమ్మెలో అన్ని వర్గాల ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా కార్యదర్శి మాటూరి బాలరాజ్, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు బొల్లు యాదగిరి, ఐద్వార్ జిల్లా కార్యదర్శి బట్టుపల్లి అనురాధ, డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి గడ్డం వెంకటేష్, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి లావుడియా రాజు, చేతివృత్తు దారుల జిల్లా కన్వీనర్ బోలగాని జయరాములు, కెవిపిఎస్ జిల్లా అధ్యక్షులు దుబ్బ లింగం, అన్నం పట్ల కృష్ణ, రజక సంఘం జిల్లా కార్యదర్శి వడ్డెబోయిన వెంకటేష్, రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి కోమటిరెడ్డి చంద్రారెడ్డి, వేస కార్మిక సంఘం జిల్లా క సహాయ కార్యదర్శి సిర్పంగి స్వామి, నాయకులు పల్లెర్ల అంజయ్య, కల్లూరి నాగమణి, కొండమడుగు నాగమణి, సిలివేరు ఎల్లయ్య, కొండపురం యాదయ్య, లక్ష్మీనారాయణ, తదితరులు పాల్గొన్నారు....

# జూలై 9న జరుగు దేశవ్యాప్త సమ్మెను విజయవంతం చేయాలని శాంతి ఖని గనిపై గేటు మీటింగ్

నాలుగు లేబర్ కోడులపై ఐఎఫ్టీయూ, జాతీయ కమిటీ ప్రచురించిన బుక్ లెట్, కార్మికుల సమక్షంలో విడుదల.

**బెల్లంపల్లి జూలై 5 (అఖండ భూమి న్యూస్):** మోడీప్రభుత్వంకార్మికులప్రయోజనాలకుతోద్పడుతున్న 29 కార్మిక చట్టాలను రద్దుచేసి వాటి స్థానంలో కార్మికుల మెడకు ఉరితాడు బిగించేలా నాలుగు లేబర్ కోడ్లను తీసుకు వచ్చిందన్నారు.ఇవి పారిశ్రామికవేత్తలకు కార్పొరేట్ సంస్థలకు కార్మిక వర్గాన్ని తాకట్టుపెట్టి కట్టు బానిసలుగా చేసేందుకు ఉద్దేశించబడినదన్నారు.నాలుగు లేబర్ కోడులను రద్దు చేయాలని,ప్రభుత్వ రంగ సంస్థల అమ్మకాలను నిలిపి వేయాలని, సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని,అసంఘటిత కార్మికులకు నెలకు కనీసం వేతనం 26 వేలు చెల్లించాలని తదితర చట్టబద్ధ హక్కులు సౌకర్యాలను అమలు చేయాలని తదితర 17 డిమాండ్ల తో జులై 9న సార్వత్రిక సమ్మెకు జాతీయ కార్మిక సంఘాలు పిలుపునిచ్చాయని అన్ని విభాగాల కార్మికులు సమ్మెలో భాగస్వామ్యం కావాలని కోరారు. బిజెపి నరేంద్ర మోడీ ప్రభుత్వం అధికారంలోకి రాగానే వేంటనే రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామని పరిశ్రమలను పరిరక్షిస్తామని కార్మిక వర్గానికి ఎన్నో హామీలు ఇచ్చారని అధికారంలోకి వచ్చాక ఇచ్చిన హామీలన్నీ అమలు చేయకపోగా కోట్లాది ఉద్యోగాలను తొలగించారన్నారు ప్రజల సొమ్ముతో ఏర్పాటు చేయబడిన రైల్వే ,ఇన్సూరెన్స్, పోర్టులు తదితర ప్రభుత్వ రంగ సంస్థల అన్నింటిని కారుచౌకగా తన మిత్రులైన అంబానీ,ఆదానీలకు అమ్మి వేస్తున్నారన్నారు.ఎన్నో పోరాటాలు త్యాగాలతో సాధించిన 29 కార్మిక చట్టాలను రద్దు చేసి వాటి స్థానములో నాలుగు లేబర్ కోడ్లను తీసుకువచ్చిందన్నారు. దేశంలో 80% శాతం ఉన్న కార్మిక వర్గాన్ని పారిశ్రామిక వేతలకు, కార్పొరేట్ సంస్థల వద్ద కట్టు బానిసలుగా మార్చే కుట్రలకు ఒడిగట్టిందన్నారు.నాలుగు లేబర్ కోడుల రద్దు,దేశవ్యాప్తంగా ప్రభుత్వ రంగ పరిశ్రమల రక్షణ,ఉద్యోగ భద్రత,వేతనాల పెరుగుదల,ఉపాధి,దేశ ప్రయోజనాల కోసం కార్పొరేట్ అనుకూల విధానాలను అనుసరిస్తున్న మోడీ పాలనకు వ్యతిరేకంగా జరుగుతున్న సమ్మెలో బొగ్గు గని కార్మికులు,కార్మిక వర్గం పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో



హెచ్ఎంఎస్ ఫిట్ కార్యదర్శి శేఖర్,టీజీఎల్బీకేఎస్ రాష్ట్ర అధ్యక్షులు ఎండీ.చాంద్ పాషా,టీఎస్టీయూసీ రాష్ట్ర కార్యదర్శి టి.మణి రామ్ సింగ్,తెలంగాణ సింగరేణి ఉద్యోగుల సంఘం,రాష్ట్ర, వర్కింగ్ ప్రెసిడెంట్,నీరటి రాజన్న,ఎస్జికేఎస్,రాష్ట్ర కన్వీనర్ ఏ.మహేందర్,టీయూసీఐ,జిల్లా కన్వీనర్ గోగర్ల శంకర్,నాయకులు, టీఎస్టీయూసీ,నాయకులు మేకల, రాజన్న,హెచ్ఎంఎస్,నాయకులు నవీన్ తదితరులు పాల్గొన్నారు...

# మార్మ్ముల పాత తాలూకా భీంగల్ కేంద్రంలో జన్మించి ఇప్పుడు రాష్ట్ర హైకోర్టు కి జడ్జిగా ఉండడం గొప్ప విజయమని భీంగల్ ప్రాంత ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు

**నిజామాబాద్ జిల్లా బాల్కొండ నియోజకవర్గం జూలై 5 (అఖండ భూమి న్యూస్):** నిజామాబాద్ జిల్లా భీమ్గల్ కు చెందిన గాడి ప్రవీణ్ కుమార్ రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తిగా ఎన్నికయ్యారు. ఈయన గతంలో ఆంధ్రప్రదేశ్ బార్ కౌన్సిల్ నందు 12-11-1998 తేదీన న్యాయవాదిగా నమోదు అయ్యి వరంగల్ లో న్యాయవాద వృత్తి ప్రారంభించారు. ఇతని తండ్రి డాక్టర్ గాడి జగన్మోహన్ రావు రిటైర్డ్ ప్రొఫెసర్. గాడి ప్రవీణ్ కుమార్ 27 సంవత్సరాలుగా న్యాయ సంబంధిత అంశాలలో మరియు వివాద పరిష్కారాలలో అనుభవం సంపాదించారు. హైదరాబాదులోని హైకోర్టు, అడ్మినిస్ట్రేటివ్ ట్రిబ్యూనల్స్ మరియు లేబర్ కోర్టుల యందు న్యాయవాదిగా విశేషంగా సేవలు అందించారు. హైకోర్టు యందు న్యాయప్రవేశం పట్ల అంకితభావంతో పనిచేస్తున్నారు. తెలంగాణ రాష్ట్రానికి చెందిన హైకోర్టు యందు భారత ప్రభుత్వ డిప్యూటీ సోలిసిటర్ జనరల్ హోదాలో రాజ్యాంగ సంబంధిత సివిల్, క్రిమినల్, రెవెన్యూ మరియు లేబర్ లాజ్లకు సంబంధించిన పలు కేసులలో ప్రాతినిధ్యం వహించారు. ఇతని చిన్నాన్న గాడి రాజేశ్వర్ రావు భీమ్గల్ మాజీ సర్పంచ్ గా, చెల్లెలు గాడి శాలిని తెలంగాణ రాష్ట్ర హైకోర్టు అసిస్టెంట్ గవర్నమెంట్ ప్లీడరు గా పనిచేస్తున్నారు.



**విద్యా ప్రమాణాలు:**

**ప్రాథమిక విద్య:భీమ్గల్**

ఇంటర్మీడియట్: మెదక్ ఒస్మానియా విశ్వవిద్యాలయం నుండి ఎంఏ (ఆర్ట్స్) కాకతీయ విశ్వవిద్యాలయం, వరంగల్ (ఆంధ్రప్రదేశ్) నుండి బ్యాచిలర్ ఆఫ్ లా (ఎల్ఎల్బీ) ఒస్మానియా విశ్వవిద్యాలయం నుండి ఎల్ఎల్ఎమ్ (లేబర్ లాజ్లో ప్రత్యేకతతో)

పదవులు సేవలు 18-10-2022 నుండి ఇప్పటివరకు తెలంగాణ రాష్ట్ర హైకోర్టు కోసం భారత ప్రభుత్వ డిప్యూటీ సొలిసిటర్ జనరల్గా నియమితులయ్యారు. మే 2015 నాటికి సెంట్రల్ గవర్నమెంట్ కౌన్సిల్గా నియమితులై, భారత ప్రభుత్వానికి చెందిన పలు శాఖల (రక్షణ, హోం, మానవహక్కులు, శ్రమ ఉపాధి తదితర) తరఫున న్యాయ సేవలు అందించారు. 22-02-2022 న సీనియర్ సెంట్రల్ గవర్నమెంట్ కౌన్సిల్గా నియమించబడ్డారు. 2015 నుండి 2019 వరకు ఆర్మ్డ్ ఫోర్సెస్ ట్రిబ్యూనల్ (సర్క్యూట్ బెంచ్), హైదరాబాద్ ముందు స్టాండింగ్ కౌన్సిల్గా పనిచేశారు2017 నుండి ఏప్రిల్ 2022 వరకు ఎన్ఫోర్స్మెంట్ డైరెక్టరేట్ (ED) తరఫున స్టాండింగ్ కౌన్సిల్గా సేవలు అందించారు. సెంటర్ ఫర్ డీఎన్ఏ ఫింగర్ప్రింటింగ్ అండ్ డయాగ్నోస్టిక్స్ (CDFD)లికు స్టాండింగ్ కౌన్సిల్. భారత ప్రభుత్వ మింట్కు స్టాండింగ్ కౌన్సిల్. సెక్యూరిటీ ప్రింటింగ్ ప్రెస్కు స్టాండింగ్ కౌన్సిల్. 18-10-2022 నుండి డిప్యూటీ సొలిసిటర్ జనరల్ ఆఫ్ ఇండియాగా కొనసాగుతున్నారు ప్రవీణ్ కుమార్ కి భీంగల్ ప్రాంత ప్రజలు అభినందనలు తెలుపుతున్నారు .

# ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్.. వర్షాకాలంలో తగిన సూచనలు తీసుకోవాలి

**శేరిలింగంపల్లి జూలై 5 (అఖండ భూమి న్యూస్):** వర్షాకాలంలో వచ్చే వ్యాధులు - నివారణా చర్యలపై అవగాహన కల్పించారు, వర్షాకాలంలో వచ్చే వ్యాధులు, వాటి నివారణ చర్యలపై ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ముద్రించిన అవగాహన కరపత్రాన్ని శేరిలింగంపల్లి డివిజన్ పరిధిలో గల లహరి ఎస్టేట్ నందు విడుదల చేయడమైనది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా డాక్టర్ రవీంద్ర కుమార్, సీఎంఓ, హెల్త్ సెంటర్ మరియు ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ కన్వీనర్ తాడిబోయిన రామస్వామి యాదవ్ లు విచ్చేసి కరపత్రాన్ని విడుదల చేసి తదనంతరం మాట్లాడుతూ మనకున్న ఎండాకాలం, వర్షాకాలం, చలికాలం వంటి మూడు కాలాలలో వర్షాకాలంలో వ్యాధులు (సీజనల్ డిసీజెస్) ఎక్కువగా ప్రబలే అవకాశం ఉంటుంది. ముఖ్యంగా అతిసారం, డెంగ్యూ, మలేరియా, మెదడువాపు వ్యాధి మరియు కోవిడ్25 వేరియంట్ లాంటి వ్యాధులు విజృంభిస్తాయి. మానవుడు జీవితంలో తను అనుకున్నది సాధించాలంటే సంపూర్ణ ఆరోగ్యవంతునిగా ఉన్నప్పుడు మాత్రమే సాధ్యమవుతుంది. కావున కొద్దిపాటి జాగ్రత్తలు తీసుకొన్నచో మన ఆరోగ్యం మన చేతులలోనే ఉంటుంది. మనం తినే భోజనము సరైన వేళలలో తీసుకోవడం మంచిది. వీలైనంతవరకూ బయటి ఆహారాన్ని వినియోగించడం మానాలని ఆహారాన్ని, ఆహార పదార్థాలను తగు పాళ్ళలో ఉడికించి వేడి పదార్థములనే తినాలని. ఐస్ క్రీము, కూల్ డ్రింక్స్ వంటి వాటిని పరిశుభ్రంగా ఇంట్లోనే తయారు చేసుకుని వాడటం మంచిదన్నారు, నాణ్యతా ప్రమాణాలను పాటించే కంపెనీల ఉత్పత్తులనే కొనుగోలు చేయాలి. ఆహార పదార్థాలపై ఈగలు, బొద్దింకలు వంటి కీటకాలు వాలకుండా చూసుకోవాలి. భోజనానికి ముందు ప్రతి సారి చేతులను శుభ్రంగా కడుక్కోవాలి. పరిసరాలను శుభ్రంగ ఉంచుకోవాలి. కాచి చల్లార్చిన నీటినే త్రాగాలి. ప్రజలు అనారోగ్యం బారిన పడడానికి మూడే కారణాలు. 1. మనం తినే ఆహారం. 2. త్రాగే నీరు. 3. పరిసరాలు, వ్యక్తిగత పరిశుభ్రత నిత్యము యోగా, ఆసనాలు, ప్రాణాయామం, ధ్యానం చేయాలి. తృణధాన్యాలు, డ్రై ఫ్రూట్స్ తాజా ఆకుకూరలు వంటి పౌష్టికాహారం తీసుకోవాలని ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు తాడే పోయిన రామస్వామి . అలాగే పీచు పదార్థాలు కలిగిన ఆహారాన్ని ఎక్కువగా తీసుకోవాలి. వ్యాధి చికిత్స కన్నా నివారణ మిన్న కాబట్టి ప్రతి ఒక్కరూ కూడా పై జాగ్రత్తలు పాటించి ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఉపాధ్యక్షుడు మారబోయిన సదానంద యాదవ్, సభ్యులు జి.వి రావు, శివరామకృష్ణ, అమ్మయ్య చౌదరి, ప్రేమ్ సింగ్, వాణి సాంబశివరావు, శ్రీమతి సుజాత తదితరులు పాల్గొన్నారు.



# బిజెపి నిరంకుశ కార్మిక వ్యతిరేక విధానాలకు నిరసనగా జూలై ౯ సమ్మెను జయప్రదం చేయండి



కార్మికులకు సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎస్వి రమ పిలుపు.

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి జూలై 5 (అఖండ భూమి న్యూస్):** కేంద్ర బిజెపి ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక నిరంకుశ విధానాలకు నిరసనగా జులై 9న దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను నిర్వహిస్తున్నట్లు సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎస్వి రమ అన్నారు. శనివారం కామారెడ్డి జిల్లా కేంద్రంలో జరిగిన సిఐటియు అనుబంధ సంఘాల జిల్లా స్థాయి సమావేశంలో వారు మాట్లాడారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కార్మికులు దశాబ్దాల తరబడి పోరాడి సాధించుకున్న కార్మిక వర్గ హక్కులను ఎటువంటి చర్చ లేకుండానే కేంద్రం నిరంకుశంగా రద్దు చేసింది అన్నారు. వేతనాల కోడ్ ను 2019లో పార్లమెంట్ లో ఆమోదించుకున్న కేంద్ర ప్రభుత్వం, పారిశ్రామిక వివాదాల కోడ్, సామాజిక భద్రత కోడ్,విధి నిర్వహణలో భద్రత ఆరోగ్యం పని పరిస్థితుల కోడ్ ను 2020 సెప్టెంబర్ లో కనీస చర్చకు అవకాశం ఇవ్వకుండా ఆమోదించుకుందన్నారు. పార్లమెంట్లో ప్రతిపక్ష పార్టీల ఎంపీలు లేబర్ కోడ్ లకు వ్యతిరేకంగా బాయ్ కాట్ చేసినప్పటికీ బిజెపి ప్రభుత్వం ఏకపక్షంగా నిరంకుశంగా లేబర్ కోడ్ లను ఆమోదించుకొని కార్మిక వర్గ హక్కులను కాలరాసిందని విమర్శించారు. 2019లో కరోన వంటి మహమ్మారితో దేశ కార్మిక వర్గం, ప్రజలు ఇబ్బంది పడుతున్న సందర్భంలో దొడ్డిదారిన ఎ టువంటి చర్చ లేకుండా నిరంకుశంగా కార్మిక చట్టాలను సవరించిందని విమర్శించారు.కేంద్రానికి కార్మికుల ఉపాధి భద్రత ఆరోగ్యం విషయంలో కనీస బాధ్యత లేకుండా ఇష్టా రీతిలో నాలుగు లేబర్ కోడ్ లను అమలులోకి తీసుకొచ్చిందని విమర్శించారు. కార్మిక వర్గం అనేక త్యాగాలు పోరాటాల ద్వారా రక్తం చిందించి సాధించుకున్న హక్కులను అప్రజాస్వామికంగా రద్దు చేసిందని విమర్శించారు. లేబర్ కోడ్ ల ద్వారా, పోరాడి సాధించుకున్న హక్కులు నిలబెట్టుకునేందుకు కార్మికులు సమిష్టిగా చేసే ఏ చర్యనైనా నేరం కిందికి మార్చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికే కొన్ని రాష్ట్రాలలో కార్మిక నాయకులు కార్మిక సమస్యలను లేబర్ డిపార్టుమెంటు దృష్టికి తెచ్చినందుకు తప్పుడు కేసులు పెట్టి వారిని వేధిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పెట్టుబడుదారులకు కార్మికులను బానిసలుగా మార్చేందుకు మాత్రమే లేబర్ కోడ్ లను బలవంతంగా కార్మికులపై రుద్దుతున్నారని విమర్శించారు. కావున లేబర్ కోడ్ ల రద్దు, కనీస వేతనాల అమలు కొరకు జూలై 9న జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో కామారెడ్డి జిల్లాలోని అన్ని రంగాల కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని సమ్మెను జయప్రదం చేయాలని పిలుపు ఇచ్చారు.ఈ కార్యక్రమంలో సీఐటీయు రాష్ట్ర నాయకులు పాలడుగు సుధాకర్, సిఐటియు జిల్లా కన్వీనర్ కందూరు చంద్రశేఖర్, నాయకులు అరుణ్ కుమార్, రాజనర్సు ,గ్రామపంచాయతీ యూనియన్ జిల్లా అధ్యక్షుడు తిరుమనపల్లి బాలనర్సు, కార్యదర్శి శ్యామ్ ,అంగన్వాడీ యూనియన్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు కల్పనా, బాబాయ్ ,ఆశ యూనియన్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఇందిరా, రాజశ్రీ ,మధ్యాహ్న భోజన జిల్లా అధ్యక్ష కార్యదర్శులు వెంకటేష్, సరస్వతి బీడీ యూనియన్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు సత్యం, పురుషోత్తం టేకేదార్ సంఘ నాయకులు శ్రీనివాస్, శంకర్, మహదేవ్, నాయకులు మున్సిపల్ నాయకులు మహబూబ్, సంతోష్, రాజు, వెంకటేష్ మెప్మా ఆర్పి లో నాయకులు సాయిలు, వెంకటలక్ష్మి, మిషన్ భగీరథ నాయకులు నర్సింలు ,శశి కుమార్, హమాలీ సంఘం నాయకులు నర్సింలు, లక్ష్మణ్, పోచయ్య ,అంజయ్య ,బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ నాయకులు జగదీష్, సాయిబాబా ,ఆటో యూనియన్ నాయకులు ఫిరోజ్ ,అంజా గౌడ్ ,శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

అఖండ భూమి

ఆదివారం 06-07-2025

# మామిడిగూడెం గ్రామంలో కమ్యూనిటీ కాంటాక్ట్







**బెల్లంపల్లి జూలై 5 (అఖండ భూమి న్యూస్):** మంచిర్యాల జిల్లా కాసిపేట పోలీస్ స్టేషన్ పరిధిలోని మామిడిగూడెం గ్రామంలో శనివారం మందమర్రి సిఐ శశిధర్ రెడ్డి ఆధ్వర్యంలో మందమర్రి సర్కిల్ ఎస్ఐలు,ఎక్సైజ్ డిపార్ట్మెంట్ సిబ్బందితో కలిసి కమ్యూనిటీ కాంటాక్ట్ కార్యక్రమం నిర్వహించి స్థానిక ప్రజలతో మాట్లాడడం జరిగింది.వాహన పత్రాలు సరిగా లేని 25బైక్ లను,3 బైకులను సిజ్ చేయడం జరిగింది.గుడుంబా అమ్ముతున్న ఒక వ్యక్తి వద్ద రెండున్నర లీటర్లు స్వాధీన పరుచుకుని ఎక్సైజ్ డిపార్ట్మెంట్ వారికి అప్పజెప్పడమైనది. రెండు బెల్ట్ షాపులల్లో లిక్కర్ ను స్వాధీనం కేసు నమోదు చేయడం జరిగింది.ఈ సందర్భంగా బెల్లంపల్లి ఏసీపి రవికుమార్ గారు మాట్లాడుతూ... నేరాల నిర్మూలన కోసమే కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రాం నిర్వహిస్తున్నట్లు తెలిపారు.ప్రజల రక్షణ,భద్రత పోలీస్ బాధ్యత అని,గ్రామలలో కొత్త వ్యక్తులు, నేరస్తులు,షెల్టర్ తీసుకుని ఉంటే పోలీసులకు సమాచారం అందించాలని కోరారు.ఎవరైనా కొత్త వారు అద్దెకు వస్తే వారికి సంబందించిన పూర్తి సమాచారం తీసుకోవాలి అన్నారు.చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడకూడదని, యువత చెడు అలవాట్లకు బానిసగా మారి జీవితాలను నాశనం చేసుకోవద్దని సూచించారు.ఏవైనా సమస్యలున్నా తమ దృష్టికి తీసుకురావాలని లేదా సమస్యలుంటే 100 నంబర్ కి కాల్ చేయాలని సూచించారు.సైబర్ నేరాలు, మోసగాళ్ల ఫోన్ కాల్స్,మెసెజ్ లకు, వాట్సాప్ కాల్స్ కు స్పందించవద్దని సూచించారు.ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రతా నియమాలను పాటించాలని, చట్టవ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే చర్యలు తప్పవన్నారు.యువత మత్తుపదార్థాలైన గంజాయి సేవించడం వల్ల నిర్వీర్యం అవుతుందని,ఎవరైన గుడుంబా తయారుచేసిన అమ్మిన వాళ్లపైన కేసులు నమోదు చేయబడతాయని తెలియజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో మందమర్రి సర్కిల్ ఇన్స్పెక్టర్ శశిధర్ రెడ్డి,దేవపూర్ ఎస్సై,మందమరి ఎస్సై,ఎక్సైజ్ డిపార్ట్మెంట్ ఫోర్స్ అలాగే మందమర్రి సర్కిల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు...

# ప్రజలకు మేలు చేసే పాలన మాది జగంపేట లో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో

### జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ.....







**కాకినాడ జిల్లా జగ్గంపేట జూలై 5 (అఖండ భూమి న్యూస్):** కూటమి పాలనలో అమలవుతున్న సంక్షేమం, జరుగుతున్న అభివృద్ధిపై ప్రజల్లో సంతృప్తి కనబడుతుందని జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ వ్యాఖ్యానించారు. శనివారం జగ్గంపేట మర్రిముక్క వీధిలో జగ్గంపేట టౌన్ టిడిపి అధ్యక్షులు పాండ్రంగి రాంబాబు ఆధ్వర్యంలో జరిగిన సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో ఆయన పాల్గొని గ్రామంలోని ఇంటింటికి వెళ్లి ప్రజలకు ఏడాది సుపరిపాలన తొలి అడుగు కరపత్రాలను పంపిణీ చేస్తూ రాష్ట్రంలోనూ, నియోజకవర్గంలోనూ జరిగిన అభివృద్ధిని వివరిస్తూ ప్రజలతో మాట్లాడారు. అందుతున్న సంక్షేమం, జరుగుతున్న అభివృద్ధి పనులపై ఆరా తీశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ మాట్లాడుతూ వైసీపీలా తమది పరదాల పాలన కాదని, ప్రజాపాలన అని తెలిపారు. జగన్ ప్రజల్లోకి రావడానికే భయపడేవారని, పరదాలు కట్టుకుతిరిగేవారని, నేటి ప్రజాపాలనలో మన ముఖ్యమంత్రి నిత్యం ప్రజల్లోనే ఉంటున్నారన్నారు. నాడు అరాచకం రాజ్యమేలితే నేడు అభివృద్ధి, సంక్షేమం సమపాళ్లలో జరుగుతుందన్నారు. జగ్గంపేటకు కోట్లాది రూపాయలతో అభివృద్ధి కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని రాబోయే నాలుగు సంవత్సరాల్లో జగ్గంపేట పట్టణానికి శుద్ధి చేసిన మంచినీరు, రైతులకు సాగునీరు, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ వ్యవస్థ, పారిశుద్ధ్యం, వాకింగ్ ట్రాకు, పట్టణ యువతకు ఉపాధి కల్పించేందుకు పరిశ్రమలు కూడా స్థాపిస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్వీఎస్ అప్పలరాజు, మారిశెట్టి భద్రం, కొత్త కొండబాబు, దేవరపల్లి మూర్తి, పాండ్రంగి రాంబాబు, వేములకొండ జోగారావు, కొండ్రోతు శ్రీను, కింగరమణ, సుంకర బ్రదర్స్,సందక బ్రదర్స్, మారిశెట్టి గంగ, మర్రి మొక్క వీధి, సంఘం వీధి, పల్లపు వీధి కూటమి నాయకులు పాల్గొన్నారు.

# అభివృద్ధిలో వెనకడుగు వేసే ప్రసక్తే లేదు..కత్తిపూడి లో సుపరిపాలనతో తొలి అడుగు



రాష్ట్ర టి ఎన్ టి యు సి ఉపాధ్యక్షులు: వెన్నా శివ

**శంఖవరం జూలై 5 (అఖండ భూమి న్యూస్):** రాష్ట్ర ప్రభుత్వం అధికంగా ఎన్ని ఇబ్బందులు ఎదుర్కొంటున్నప్పటికీ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఇచ్చిన సూపర్ సిక్స్ పథకాలు అమలులో వెనకంజువేసేది లేదని రాష్ట్ర టిఎన్టియుసి ఉపాధ్యక్షులు వెన్నా శివ తెలిపారు. మండలంలోని కత్తిపూడి గ్రామంలో "సుపరిపాలనలో తొలి అడుగు %-% ఇంటింటికీ టీడీపీ" కార్యక్రమాన్ని ప్రత్తిపాడు నియోజకవర్గ శాసనసభ్యులు వరుపుల సత్య ప్రభరాజా ఆదేశాల మేరకు శనివారం ఘనంగా నిర్వహించారు. వెన్నా శివ ఆధ్వర్యంలో కూటమి ప్రభుత్వం నాయకులు ఇంటింటికి పర్యటించి ప్రజలకు కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను వివరించడం తో పాటు గత వైసీపీ ప్రభుత్వంలో జరిగిన మోసాలను కరపత్రాల రూపంలో పంపిణీ చేశారు. ఎన్నికల సమయంలో రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తాను ఇచ్చిన హామీలను నెరవేర్చేందుకు ఎంతగా కృషి చేస్తున్నారో ప్రజలకు తెలియజేస్తూ ఎన్టీఆర్ భరోసా, అన్న క్యాంటీన్, ఉచిత బస్సు, తల్లికి వందనం, నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు వంటి "సూపర్ సిక్స్" పథకాలు ఇప్పటికే అమలవుతున్నాయని తెలిపారు.. రాష్ట్ర ఆర్థిక పరిస్థితులు అస్తవ్యస్తంగా ఉన్నప్పటికీ ప్రభుత్వం నిబంధనలతో పాటుగా ప్రజలకు మేలు చేసే విధంగా పనిచేస్తోందని అన్నారు. శాసన సభ్యురాలు సత్య ప్రభ రాజా చొరవతో ప్రత్తిపాడు నియోజకవర్గంలో ఏడాది వ్యవధిలోనే రూ.40 కోట్లతో అభివృద్ధి పనులు చేపట్టినట్లు తెలిపారు. అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందేలా ఎమ్మెల్యే సత్యప్రభ రాజా ఎలాంటి రాజీ లేకుండా పనిచేస్తున్నారని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ బద్ది మణి రామారావు, టిడిపి సీనియర్ నాయకులు పర్వత సురేష్, తెలుగు యువత అధ్యక్షులు కీర్తి సుభాష్, కూటమి నాయకులు గాబు కృష్ణ, సాధనాల లక్ష్మీ బాబు, కంచి బోయిన శ్రీను, పోసిన చంటి, గోవిందు, చక్రి తదితరులు పాల్గొన్నారు.

# జగ్గంపేటలో జ్యోతుల నెహ్రూ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన మెగా జాబ్ మేళాకు విశేష స్పందన



**కాకినాడ జిల్లా జగ్గంపేట జూలై 5 (అఖండ భూమి న్యూస్):** స్థానిక గోకవరం రోడ్డులోని మోడ్రన్ డిగ్రీ కళాశాలలో జ్యోతుల నెహ్రూ ఫౌండేషన్, వికాస ఆధ్వర్యంలో శనివారం నిర్వహించిన మెగా జాబ్ మేళా కార్యక్రమానికి విశేష స్పందన లభించింది. ముందుగా కాకినాడ జిల్లా టిడిపి అధ్యక్షులు జ్యోతులనవీన్ హాజరై వచ్చిన అభ్యర్థుల అందర్నీ పేరుపేరునా పలకరించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం నిర్వహించిన సభలో వికాస పీడీ లక్ష్మణరావు మాట్లాడుతూ ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ, జ్యోతుల నవీన్ ఆధ్వర్యంలో జగ్గంపేట నియోజకవర్గం నిరుద్యోగులందరికీ ఉద్యోగ అవకాశాలు కల్పించాలని 33 బ్రాండెడ్ కంపెనీలతో నిర్వహించిన ఈ మెగా జాబ్ మేళాకు 1206 అభ్యర్థుల హాజరై ఇంటర్వ్యూలో పాల్గొన్నారు. దాదాపు 729 మందికి ఉద్యోగ అవకాశాలు కల్పించడం జరిగిందని తెలియజేశారు. జ్యోతుల నవీన్ మాట్లాడుతూ నియోజవర్గంలో నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలని వికాస ఆధ్వర్యంలో ఈ యొక్క మెగా జాబ్ మేళా ఏర్పాటు చేయడం జరిగిందని ఈ జాబ్ మేళా ఉపయోగించుకుని ఉద్యోగ అవకాశాలు పొందాలని అన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ మాట్లాడుతూ.. వికాస ఆధ్వర్యంలో లక్ష్మణరావుని మెగా జాబ్ మేళా ఏర్పాటు చేయడం జరిగిందని ఈ జాబ్ మేళా ప్రముఖ కంపెనీలు ఇంటర్వ్యూలు నిర్వహిస్తున్నాయని ఈ ఇంటర్వ్యూలో పాల్గొని ఉద్యోగాలు అందిపుచ్చుకుంటే మీ తల్లిదండ్రులను ఆనందించే విధంగా మీరు ఏదో ఒక ఉద్యోగంలో జాయిన్ అవుతే మీ తల్లిదండ్రుల ఆనందానికి అవధులు ఉండవని అన్నారు. అందుకే ఈ చిరు ప్రయత్నం చేస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో అడపా భరత్ బాబు, తోట రవి, తోట గాంధీ, కొత్త కొండబాబు, అడబాల భాస్కరరావు, బస్వా వీరబాబు, మారిశెట్టి భద్రం, పోతుల మోహనరావు, చదరం చంటిబాబు, జంపన సీతారామచంద్ర వర్మ, నీలం శ్రీను, దేవరపల్లి మూర్తి, పాలచర్ల నాగేంద్ర చౌదరి, తూము కుమార్, తదితరులు పాల్గొన్నారు.

# డి ఎఫ్ ఎస్ క్యాంపులు సద్వినియోగం చేసుకోవాలి

### జిల్లా లీడ్ బ్యాంక్ మేనేజర్ సిహెచ్ వి ప్రసాద్..



**శంఖవరం జూలై 5 (అఖండ భూమి న్యూస్):** గ్రామాల్లో బ్యాంకింగ్ సేవలను ప్రతి ఇంటికీ చేరువ చేయడం ద్వారా ఆర్థిక చైతన్యాన్ని పెంపొందించేందుకు రాష్ట్రవ్యాప్తంగా డిపార్ట్మెంట్ ఆఫ్ ఫైనాన్షియల్ సర్వీసెస్ ఆధ్వర్యంలో ప్రారంభించిన స్యాచురేషన్ క్యాంపులు గ్రామీణులలో మంచి స్పందనను పొందుతున్నాయి. జూలై 1వ తేదీ నుంచి మూడు నెలల పాటు ఈ క్యాంపులు రాష్ట్రవ్యాప్తంగా కొనసాగనున్నట్లు జిల్లా లీడ్ బ్యాంక్ మేనేజర్ సిహెచ్.వి ప్రసాద్ తెలిపారు. ఈ కార్యక్రమం స్టేట్ లెవెల్ బ్యాంకర్స్ కమిటీ ఆంధ్రప్రదేశ్ వారి ఆదేశాల మేరకు నాబార్డ్, యూనియన్ బ్యాంక్, రాష్ట్ర ప్రభుత్వ భాగస్వామ్యంతో సమన్వయంగా అమలు చేస్తున్నారు. కాకినాడ జిల్లా పెద్దాడ గ్రామంలో శనివారం నిర్వహించిన క్యాంపు సందర్భంగా ప్రసాద్ మాట్లాడుతూ బ్యాంకింగ్ సేవలు అందని వర్గాలకు చేరవేయడం, ఖాతా లేని వారికి కొత్త ఖాతాలు ప్రారంభించడం, నిష్క్రియతలో ఉన్న అకౌంట్లను యాక్టివ్ చేయడం, పీఎం సురక్షా బీమా యోజన, పీఎం జీవన్ జ్యోతి బీమా యోజన, అటల్ పెన్షన్ యోజన వంటి కేంద్ర ప్రభుత్వ పథకాలపై అవగాహన కల్పించి నమోదు చేయడం వంటి కార్యకలాపాలు ఈ క్యాంపుల ద్వారా నిర్వహిస్తున్నట్టు తెలిపారు. కాకినాడ జిల్లాలోని మొత్తం 385 గ్రామ పంచాయతీల్లో మూడు నెలల పాటు ప్రతి శుక్రవారం %ఱఖీూ% క్యాంపులు నిర్వహించనున్నట్లు అధికారులు తెలిపారు. గ్రామస్థుల ఆర్థిక అవసరాలపై అవగాహన పెంపొందించడంతో పాటు అందరికీ బ్యాంకింగ్ సేవలు చేరేలా ఈ కార్యక్రమం రూపొందించబడినదని వివరించారు. ఈ క్యాంపులు అన్ని బ్యాంకుల సహకారంతో వివిధ గ్రామాల్లో జరుగుతాయని, ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఎఫ్ఎల్సి మేనేజర్ అప్పారెడ్డి, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా బ్రాంచ్ మేనేజర్ బి అయ్యప్ప రెడ్డి, , సి ఎఫ్ ఎల్ కౌన్సిలర్లు శ్రీను రాజకుమార్ , గ్రామస్థులు, రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# శ్రీ శైలం మండలంలో మొదలుపెట్టిన సుపరిపాలనలో తొలి అడుగు



**శ్రీశైలం మండలం సున్నిపెంట జూలై 5 (అఖండ భూమి న్యూస్):** ,శ్రీశైలం నియోజకవర్గం సున్నిపెంట బండ్ల బజార్ సెంటర్ 11 బూత్ నుండి ను ఈ కార్యక్రమం శ్రీశైలనియోజకవర్గం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖరరెడ్డి ఆదేశాల మేరకు కూటమి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం ద్వారా తెలుగుదేశం పార్టీ చేపట్టిన ప్రభుత్వ పాలన ద్వారా,పట్ల ప్రజల అభిప్రాయాన్ని,సంక్షేమ పథకాల అమలు మరియు నారా చంద్రబాబు నాయుడు రాష్ట్ర అభివృద్ధి కొరకు ప్రభుత్వం యొక్క పని తీరు పట్ల ప్రజాదరణ ను తెలుసు కొనేందుకు శ్రీశైలం నియోజకవర్గం లోని సుండిపెంట, బండ్ల బజార్ వద్ద నుండి మొదలుపెట్టి లింగాలగట్టు గ్రామాల లో ప్రతి ఇంటికీ వద్దకు కూటమి నాయకులు , కార్యకర్తలు,బూత్ కన్వీనర్ లు వారి %ఖూూ% సభ్యులతో కలిసితెలుగుదేశం పార్టీ చేపట్టిన సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం లో బూత్ కన్వీనర్ లు ప్రజల వద్ద నుంచి సరియైన వివరాలు అడిగి తెలుసుకోవడం జరుగుతోంది అని మండల ఇంచార్జ్ యుగంధర్ రెడ్డి తెలిపారు శ్రీశైలం మండలంలో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమాన్ని చేపట్టారని మండల అధ్యక్షులు శ్రీనివాసరెడ్డి, తెలిపారు, ఈ కార్యక్రమంలో సురేష్ డేవిడ్, రూపస్,ఉమా మహేశ్వరరావు,ప్రవీణ్ తేజ,మైలశ్రీను, అడిసుమల్లి సుబ్బారావు, భాష, రమణ, శ్రీనివాసులు,రాము చెన్నయ్య, తదితరులు పాల్గొన్నారు.

# రానున్న స్థానిక సంస్థల హస్త గతమే ఎజెండగా పార్టీ శ్రేణులు పనిచేయాలి

### అఖిల భారత కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కార్గే పిలుపు...



**హైదరాబాద్ జూలై 5 (అఖండ భూమి న్యూస్):** తెలంగాణ రాష్ట్రంలో త్వరలో జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికలను హస్తగతం చేసుకొని రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీకి ఎదురులేదని నిరూపించుకోవాల్సిన అవసరం పార్టీ శ్రేణులపై ఉందని అఖిలభారత కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మల్లికార్జున కార్గే పిలుపునిచ్చారు. శనివారం నాడు హైదరాబాదులోని గాంధీభవన్లో జరిగిన కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ దేశంలో, రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీకి మంచి అనుకూల వాతావరణం ఉందని చెప్పారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని అన్ని స్థానాలను కైవసం చేసుకుని రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీకి పునర్ వైభవం తీసుకువచ్చి, దేశంలో పార్టీ అభివృద్ధిలో తెలంగాణ నాయకులు పాలుపంచుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షులు బి ముఖేష్ కుమార్ గౌడ్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పల్లె శ్రీనివాస్ గౌడ్, జనగాం ఉపేందర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు....

# మూడు దశాబ్దాలుగా ప్రజలకు అందని ద్రాక్షలా ఉన్న భూమి పంపిణీకి శ్రీకారం



**నెల్లూరు జూలై 5 (అఖండ భూమి న్యూస్):** దగదర్తి మండలం వెలుపోదు, తురిమెర్ల,పెద్దపుత్తెడు సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే దగుమాటి వెంకట క్రిష్ణారెడ్డి..మూడు దశాబ్దాలుగా ప్రజలకు అందని దాక్షాల ఉన్న భూ పంపిణీకి శ్రీకారం. వెలుపోదు గ్రామస్తులకు 238 ఎకరాలు 238 కుటుంబాలకు పట్టాలు ఇచ్చి భూస్థానం చూపించిన ఎమ్మెల్యే క్రిష్ణారెడ్డి పూల వర్షంతో ఎమ్మెల్యే క్రిష్ణారెడ్డికి స్వాగతం పలికిన వేలుపోదు ప్రజలు.. శాసనసభ్యులు దగుమాటి వెంకట క్రిష్ణారెడ్డి కామెంట్స్.. నిరుపేద రైతు కుటుంబంలో జన్మించా.. రైతుల కష్టాలు తెలుసు ఎన్నికల్లో వెలుపోదు గ్రామ ప్రజలకు ఇచ్చిన హామీని నెరవేర్చందుకే ఇక్కడికి వచ్చా నేడు 238 ఎకరాలు 238 లబ్ధిదారుల కుటుంబాలకు అందిస్తున్న.. మిగిలి ఉన్న 200 ఎకరాలు భూమి అర్హులైన లబ్ధిదారులకు అందిస్తాం సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో పాల్గొనడం సంతృప్తినిచ్చింది ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పరిపాలనదృక్షతకు నిదర్శనమే ఏడాదిపాలన ఆనందాన్ని వ్యక్తం చేస్తున్న ప్రజలు

# ఎన్నికల పరిశీలకులుగా నియామక.పత్రాలుఅందుకుంటున్న నాయకులు



**ఉదయగిరి జూలై 5 (అఖండ భూమి న్యూస్):** తెలుగుదేశం పార్టీ సంస్థాగత ఎన్నికల ప్రక్రియ నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి అధ్యక్షతన శనివారం సజావుగా జరిగింది. తెలుగుదేశం పార్టీ సంస్థాగత ఎన్నికల పరిశీలకులుగా బాలసుబ్రమణ్యం, మరియు ముస్తాక్ హుస్సేన్ వారి పేర్లు ఏకగ్రీవంగా ఎన్నుకోబడ్డాయని అనుబంధ సంఘ కమిటీలు తెలిపాయి. అదేవిధంగా పార్టీ సంస్థాగత ఎన్నికల మండల పరిశీలకులుగా మన్నేటి వెంకటరెడ్డిని కమిటీలు ఎకగ్రీవంగా ఎన్నుకున్నట్లు తెలుగుదేశం పార్టీ అనుబంధ సంఘ కమిటీలు తెలిపారు. పైన తెలిపిన అనుబంధ సంఘాలు, డివిజన్ కమిటీలు, గ్రామ కమిటీల జాబితా ఇందు వెంట పొందుపరచడమైనదని పార్టీ వర్గాలు తెలిపాయి.

# ప్రమాదకరంగా ఉన్న కల్వర్టుని తొలగించి కొత్త కల్వర్టును నిర్మించండి

### పీకే గూడెం గ్రామ ప్రజలు



**అనకాపల్లి జిల్లా నాతవరం మండలం జూలై 5 (అఖండ భూమి న్యూస్):** అనకాపల్లి జిల్లా నాతవరం మండలం పీకే గూడెం గ్రామం నుండి లక్ష్మీపురం వెళ్ళు రహదారిలో కల్వర్టు పూర్తిగా శిధిలం అవడంతో వాహన సాధకులు ప్రజలు ఆ దారి మార్గాన్ని వెళ్లడానికి ఇబ్బంది పడుతున్నారు దీనిని తక్షణమే మరమ్మత్తులు చేపట్టి కొత్త కల్వర్టును నియమించాలని పిచ్చి గంటి కొత్తగూడెం గ్రామ ప్రజలు వాపోయారు అకాల వర్షాల వల్ల కల్వర్టు పూర్తిగా రాకపోకలకు ఇబ్బందిగా ఏర్పడి ఎప్పుడు ఏ ప్రమాదం వాటిల్లుతుందోనని ప్రజలు భయభ్రాంతులకు గురవుతున్నారు తక్షణమే సంబంధిత అధికారులు చొరవ చూపి కొత్త కలవటం నిర్మించి ప్రజలు ఇబ్బందులను తీర్చుతారని పిచ్చి గంటి కొత్తగూడెం గ్రామ ప్రజలు తెలిపారు

# లోచలిపుట్టులో సుపరిపాలనలో తొలి అడుగు

### జోరుగా నలుగోవరోజు ప్రచారం

### ఇంటింటికి తొలి అడుగు కార్యక్రమంలో టీడీపీ నాయకులు



**కొయ్యూరు అల్లూరి జిల్లా జూలై 5 (అఖండ భూమి న్యూస్):** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం శనివారం లోచలిపుట్టులో ఏపీ టూరిజం డైరెక్టర్ కిల్లు వెంకట రమేష్ నాయుడు అధ్వర్యంలో నలుగవ రోజు ఘనంగా నిర్వహించడం జరిగింది.అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ఏర్పడిన తొలి ఏడాదిలోనే ఎన్నో కార్యక్రమాలు నిర్వహించామని అన్నారు.ఇందులో భాగంగా సూపర్ సిక్స్ పథకాల్లో ఇప్పటికే తల్లికి వందనం,దీపం పథకం,అన్నక్యా%శీ%టీన్లు,మెగా డిఎస్సి,ఎస్సి ద్వారా 16437 ఉపాధ్యాయ ఉద్యోగాలకు రూపకల్పనా చేసిందన్నారు . వర్గీకరణ,బీసీ సంక్షేమ%శీ%, గుంటలులేని రోడ్లు,సబ్సిడీ విద్యుత్, సురక్షిత ఆంధ్రప్రదేశ్, మహిళ సంక్షేమం, పోలవరం నిర్మాణం, రాజధాని ఏర్పాటు వంటి ఏన్నో విజయాలు సాదించమన్నారు.ఈ కార్యక్రమంలో మాజీమంత్రి మత్యరాస మణికుమారి, మాజీ చైర్మన్ వంజంగి కాంతమ్మ, , తెలుగు యువత రాష్ట్ర కార్యనిర్వహన కార్యదర్శి కోడా.వెంకట సురేష్ కుమార్ , సీనియర్ నాయకుడు శోభ శ్రీను , కిల్లు శంకర్ నాయుడు,తదితరులు పాల్గొన్నారు.లి

# కౌలు రైతు కార్డులపై అవగాహన సదస్సు నిర్వహించిన వ్యవసాయ శాఖ సహాయ సంచాలకులు జి శ్రీనివాస్



**కాకినాడ జిల్లా జగ్గంపేట జూలై 5 (అఖండ భూమి న్యూస్):** జగ్గంపేట వ్యవసాయ అధికారి, సహాయ వ్యవసాయ సంచాలకులు, సిబ్బంది జగ్గంపేట గ్రామంలోని మర్రి మొక్క వీధిలో రైతులను కలిసి సిసిఆర్ సి అనగా కౌలు కార్డుల పై అవగాహన కల్పించి నమోదు చేసుకోవడం చేపట్టారు. రైతులకు కౌలు కార్డులు పొందితే బ్యాంకు రుణాలు రావడానికి అవకాశం ఉంటుందని అవగాహన కల్పించారు. అన్ని గ్రామాలకు లక్ష నిర్దేశించుకుని ప్రతిరోజు రెవెన్యూ శాఖలోని విఆర్ఓ లాగిన్ ద్వారా ఈ సిసిఆర్సి కార్డ్స్ వ్యవసాయ శాఖ నమోదు చేయడం జరుగుతుందని ప్రస్తుతానికి మండలాల వారీగా గ్రామాల వారీగా సమీక్షించడం చేయగా సుమారు 50% లక్ష్యాలు పూర్తి చేసినట్టుగా తెలియజేశారు. మిగిలినవి ఈ నెలాఖరు లోపున పూర్తయి విధంగా ప్రణాళికలు నిర్వహిస్తే చేసుకున్నట్టుగా తెలిపారు.

## నేడు వావిలపాడు లో ఇంటింటికి తెలుగుదేశం పార్టీ

మండల ప్రధాన కార్యదర్శి కొట్యాడ రమణమూర్తి



**వేపాడ జూలై 5 (అఖండ భూమి న్యూస్):** మండలంలోని వావిలపాడు గ్రామంలో రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పాటు అయిన ఏడాది సందర్భంగా సుపరిపాలనలో తొలి అడుగు ఇంటింటికి తెలుగుదేశం పార్టీ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని మండల ప్రధాన కార్యదర్శి కొట్యాడ రమణమూర్తి తెలిపారు. ఆదివారం ఉదయం తొమ్మిది గంటలకు శృంగవరపుకోట ఎమ్మెల్యే కోళ్ళ లలిత కుమారి ఆధ్వర్యంలో నిర్వహించబోయే ఈ కార్యక్రమానికి మండలంలోని వివిధ హోదాల్లో ఉన్న తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు హాజరు అవ్వాల్సిందిగా ఆయన కోరారు.

## ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి చేతుల మీదుగా సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుఅందజేత



**(ఆత్మకూర్), శ్రీశైలం జూలై 5 (అఖండ భూమి న్యూస్):** శ్రీశైల నియోజక వర్గం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డిఆత్మకూరు పట్టణంలోని ఎంపిడిఓ కార్యాలయం నందు కృష్ణాపురం గ్రామానికి చెందిన నాగార్జున కు మంజూరైన రూ.1,91,595/- లక్షల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును కుటుంబ సభ్యులకు అందజేసిన శ్రీశైలం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర రెడ్డి

## స్కూలు పిల్లలకు బ్యాగులు పంపిణీ

మార్కెట్ యార్డ్ డైరెక్టర్ రాజబాబు



**జూలై 5 (అఖండ భూమి న్యూస్):** అనకాపల్లి జిల్లా నాతవరం మండలం సరుగుడు శివారు సుందరకోట గ్రామంలో శనివారం ఎంపీపీ స్కూల్లో నర్సీపట్నం మార్కెట్ యార్డ్ డైరెక్టర్ పట్టణ రాజబాబు ఆధ్వర్యంలో స్కూల్ పిల్లలకు బ్యాగులు పంపిణీ చేయడం జరిగింది . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కోటమ్మ ప్రభుత్వం చదువుకునే పిల్లలకు బ్యాగులు పుస్తకాలు బట్టలు పంపిణీ చేయడం జరిగిందని సర్వేపల్లి రాధాకృష్ణ పేరుతో ఈ సంవత్సరం ప్రతి ఒక్కరికి చదువుకునే పిల్లలకు సకల సౌకర్యములు కల్పించడంలో భాగంగా పిల్లలకు బ్యాగుల పంపిణీ చేయడం జరిగిందని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో సరుగుడు తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు ఎనుముల సతీష్ అనే చిన్న స్కూలు సిబ్బంది గ్రామ నాయకులు పెద్దలు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు

## వికసిత భారత్ స్వర్ణాంధ్ర కార్యక్రమంలో పాల్గొన్న బుడ్డా రాజశేఖర్ రెడ్డి,



**(ఆత్మకూర్,) శ్రీశైలం జూలై 5 (అఖండ భూమి న్యూస్):** శ్రీశైలం నియోజకవర్గం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి,ఆత్మకూరు మండల ప్రజా పరిషత్ కార్యాలయంలోనికాన్ఫరెన్స్ హాల్ నందు వికసిత, భారత్,స్వర్ణ,ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా నియోజకవర్గ విజన్ ప్లాన్ యూనిట్ సమావేశంలో పాల్గొన్న శ్రీశైలంఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర రెడ్డి

## మామిడి పంటలో నవధాన్యాల సాగు

అంతర పంటలకు భూసారవంతం.

రీజనల్ టెక్నికల్ అధికారి హేమ సుందర్.



**వేపాడ జూలై 5 (అఖండ భూమి న్యూస్):** మామిడి పంటలో నవధాన్యాలు సాగు వేయడంతో భూమి సారవంతం పెరిగి అంతర పంటలు పండించేందుకు అనుకూలంగా ఉంటుందని ప్రకృతి వ్యవసాయ రీజనల్ టెక్నికల్ అధికారి హేమ సుందర అన్నారు.మండలంలోని కుమ్మపల్లి గ్రామంలో నర్సీపల్లి వెంకట రమణ మామిడి పంటలో నవధాన్యాల్లో పంట కోత ప్రయోగం చేశారు.ప్రకృతి వ్యవసాయంలో భాగంగా మామిడి తోటల్లో నవధాన్యాలు రైతులతో సాగు చేయించామని. మామిడి తోటలో నవధాన్యాలు సాగు వేయడం వలన మామిడి పంట పూర్తయిన తరువాత ఖరీఫ్ లో అంతర పంటలుగా కాయకురలు,రాగి తదితర పంటలు వెయ్యడం వలన ఆదాయం పొందవచ్చునన్నారు. అలాగే ఇంటి వినియోగానికి ఆకుకూరలు కాయగూరలు పండించడంతో.రైతుకి ఆదాయం పొందడానికి అవకాశం ఉందన్నారు.జీవ వైవిధ్య పంటలు వేయడం వలన భూములో సూక్ష్మజీవులు పెరగడంతో పాటు పంటగా అవసరమైన పోషకాలను అందిస్తాయన్నారు.నవధాన్యాల పంటలు వివిధ రకాల చిరుధాన్యాలు ఉండడం వలన పశుగ్రాశంగాఉపయోగపడుతుందని ఆయన అన్నారు. కార్యక్రమంలో మాస్టర్ ట్రైనర్ సన్యాసమ్మ, ఈశ్వరరావు, మెంటర్ మదీనా ఫార్మర్ సైంటిస్ట్ ధనలక్ష్మి, యూనిట్ ఇంచార్జ్ నారాయణమ్మ రైతులు పాల్గొన్నారు.

## శ్రీశైలం,కార్మిక హక్కులను కాపాడుకుందాం.




**శ్రీశైలం జూలై 5 (అఖండ భూమి న్యూస్):** శ్రీశైలం,జులై 9న దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయండి. ఉమ్మడి.జిల్లా అధ్యక్షులు .వై ఆశీర్వాదం,శ్రీశైలం ప్రాజెక్టు కాలనీలో స్థానిక భగత్ సింగ్ కాలనీ యందు కార్మిక సంఘాల జరిగింది ఈనెల 9,వ తేదీ దేశవ్యాప్త సమ్మెలో భాగంగా. జరిగినది అనంతరం TUCI ఉమ్మడి జిల్లా అధ్యక్షులు. మాట్లాడుతూ,శ్రీశైలంలోపనిచేస్తున్న శానిటేషన్, తోటమాలి. మున్సిపాలిటీ.పనిచేస్తున్న కార్మికులకు కనీస వేతనాల చట్టం ప్రకారం 25,వేల రూపాయలు ఇవ్వాలి మరియు మున్సిపల్ కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్,కార్మికులను పర్మినెంట్ చెయ్యాలని ఆయన,డిమాండ్ చేశారు పనిచేస్తున్న కార్మికులకుఇచ్చేకిట్లు మాస్కులు ఏవైతే వర్తిస్తాయో అవి మొత్తం ఇవ్వాలి. కానీ గత సంవత్సరం నుంచి ఇవ్వడం లేదు కార్మికులకు నెలలో, వారంతరపు సెలవులు కల్పించాలని. ప్రభుత్వాన్ని అని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమ లో వై శీను,పి మల్లికార్జున,గోపాల్, నాయక్,దామోదర్ రెడ్డి.లింగం, కే వెంకటేశం.మల్లేష్. షేక్షావలి అప్పలకొండ. వెంకటేశ్వర్లు.నాగూర్ వలి. బాబు సమద్. అచ్చమ్మ.మల్లమ్మ.తదితర కార్మికులుపాల్గొన్నారు,,,

## ఏడాది పాలనపై ప్రజల్లో పూర్తి సంతృప్తి.

హోంమంత్రి అనిత.





**యస్ రాయవరం జూలై 5 (అఖండ భూమి న్యూస్):** కూటమి ప్రభుత్వం ఏడాది పాలనపై ప్రజల్లో పూర్తి సంతృప్తి నెలకొందని రాష్ట్ర హోంశాఖమాత్యులు వంగలపూడి అనిత అన్నారు. శనివారం ఉదయం ధర్మవరం అగ్రహారం గ్రామంలో జరిగిన ఏడాది పాలన తొలి అడుగు కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. గ్రామంలో ముందుగా దుర్గాదేవి ఆలయంలో అమ్మవారిని దర్శించుకుని ఇంటింట కూటమి ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలు అందాయా లేక ఇంకేమైన కావాలా అంటూ ఆరా తీశారు. ప్రభుత్వ పథకాలు, సంక్షేమ కార్యక్రమాల కరపత్రాలను గ్రామస్థులకు అందించారు. గ్రామంలో నూతనంగా నిర్మించిన సిసి రోడ్డును ప్రారంభించారు. అనంతరం జరిగిన గ్రామసభలో ఆమె మాట్లాడుతూ గ్రామానికి అవసరమైన మౌలిక వసతుల కల్పనకు కూటమి ప్రభుత్వం చిత్తశుద్ధితో పూర్తి చేస్తుందన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందుతాయని గ్రామస్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కలిగట్ల మాణిక్యం, మండల పార్టీ అధ్యక్షుడు అమలకంటి అబద్ధం, గ్రామ నాయకులు సియ్యాదుల అచ్యుత్ కుమార్ , సుంకర శ్రీనువాసరావు, తెదేపా నాయకులు గుర్రం రామకృష్ణ, మాజీ ఎంపిపి వినోద్ రాజు, ఎన్ వెంకటరాజు, కోన అప్పలరాజు తదితరులు పాల్గొన్నారు.

# సొంతశాఖ నుంచి ఆసుపత్రికి నిధులు కేటాయించలేని అసమర్ధుల్ని భరించలేకే ప్రజలు తిరస్కరించారు : ప్రత్తిపాటి

గతంలో వైద్యారోగ్యమంత్రిగా పనిచేసిన మాజీ అవినీతిమంత్రి ఆసుపత్రికి రూపాయి కేటాయించలేదు

చిలకలూరిపేట 100 పడకల ఆసుపత్రి అభివృద్ధికి 2014-19లో టీడీపీ ప్రభుత్వం రూ.15 కోట్లు కేటాయించింది.

మరలా ఇప్పుడు కూటమిప్రభుత్వ సహకారంతో రూ.10కోట్లతో పలు అభివృద్ధి పనులు చేపట్టాం

రూ.10 కోట్లతో ఆసుప్రతిలో మౌలిక వసతుల కల్పనతో పాటు, పరికరాల కొనుగోలు : ఎంపీ లావు

**చిలకలూరిపేట జూలై 5 (అఖండ భూమి న్యూస్):** గత ప్రభుత్వంలో నియోజకవర్గం నుంచి వైద్యారోగ్యశాఖమంత్రిగా పనిచేసిన మాజీ అవినీతి మంత్రి స్థానిక 100 పడకల ఆసుపత్రిని పూర్తిగా నిర్లక్ష్యం చేశారని, 2014-19లో టీడీపీ ప్రభుత్వం కేటాయించిన రూ.15కోట్లు తప్ప, గతపాలకులు రూపాయి కేటాయించలేదని మాజీమంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు స్పష్టం చేశారు. ఎమ్మెల్యే ప్రత్తిపాటి..ఎంపీ లావు కృష్ణదేవరాయలతో కలిసి శనివారం స్థానిక 100 పడకలఆసుపత్రిలో రూ.10కోట్లతో చేపట్టిన వివిధ అభివృద్ధిపనులకు శంఖుస్థాపన చేశారు. అనంతరం ఆసుపత్రి వైద్యులు, సిబ్బందితో మాట్లాడి, సమస్యలపై ఆరాతీశారు. రోగులను అడిగి వైద్యసేవలు అందుతున్న తీరును తెలుసుకున్న ఎమ్మెల్యే..ఎంపీలు అనంతరం విలేకరులతో మాట్లాడారు



**టీడీపీ కేటాయించిన 15కోట్లు తప్ప, గత పాలకులు రూపాయి ఇవ్వలేదు**

చిలకలూరిపేట నియోజకవర్గంతో పాటు పక్కన ఉండే పర్చూరు అద్దంకి నియోజకవర్గాల ప్రజలకు ఎంతో ఉపయోగపడే ప్రధాన ఆసుపత్రిని గతపాలకులు పూర్తిగా నిర్లక్ష్యంచేశారని ప్రత్తిపాటి ఆగ్రహం వ్యక్తంచేశారు. 2014-19లో టీడీపీ ప్రభుత్వం ఆసుపత్రి అభివృద్ధికి రూ.15కోట్లు కేటాయిస్తే, గత ప్రభుత్వం రూపాయి ఇవ్వలేదన్నారు. స్థానిక ప్రజాప్రతినిధి, మాజీ అవినీతి మంత్రి, సొంతశాఖ నుంచి ఆసుపత్రి అభివృద్ధికి నిధులు ఇవ్వకపోవడం సిగ్గుచేటన్నారు. అంతటి అసమర్థులు కనుకనే ప్రజలు వారిని తిరస్కరించి, పనిచేసే ప్రభుత్వాన్ని గెలిపించారని ప్రత్తిపాటి చెప్పారు. వైద్యారోగ్యమంత్రి సత్యకుమార్, ఆశాఖ ప్రధాన కార్యదర్శి కృష్ణబాబు చొరవతో ప్రభుత్వం రూ.10కోట్లు మంజూరుచేసిందని, ఆ నిధులతో నేడు ఆసుపత్రి కాంపౌండ్ వాల్, ముఖ్యమైన పరికరాల కొనుగోలు, షెడ్ల నిర్మాణం చేపట్టనున్నట్టు ప్రత్తిపాటి చెప్పారు. పనుల్ని త్వరితగతిన పూర్తిచేసి, త్వరలోనే ప్రారంభిస్తామన్నారు. మూడు నియోజకవర్గాలకు కీలకమైన ఆసుపత్రిని 100 పడకల నుంచి 300 పడకలకు పెంచి, మెడికల్ కాలేజీ ఏర్పాటుచేసే దిశగా ప్రభుత్వంతో చర్చిస్తామని ప్రత్తిపాటి స్పష్టంచేశారు.

**రూ. 10 కోట్లతో రోగులకు అవసరమైన పరికరాలు.. మౌలిక వసతులు కల్పించనున్నాం : ఎంపీ లావు**


ఆసుపత్రిలోని పలు ప్రధాన విభాగాలకు అవసరమైన పలు పరికరాలు సమకూర్చడంతో పాటు, ఇతర మౌలికవసతుల కల్పనకు రూ.10కోట్లు వెచ్చించనున్నట్టు ఎంపీ లావు కృష్ణదేవరాయలు తెలిపారు. ఆసుపత్రి పాత భవనంలో చిన్నచిన్న మరమ్మతులు ఉన్నాయని, అవికూడా త్వరలోనే పూర్తిచేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకొస్తామన్నారు. కూటమిప్రభుత్వం ప్రజారోగ్యానికి అధిక ప్రాధాన్యత ఇస్తోందని, అడిగిన వెంటనే ఆసుపత్రి అభివృద్ధికి మంత్రి సత్యకుమార్ నిధులు కేటాయించారని ఎంపీ స్పష్టంచేశారు. కార్యక్రమంలో ఆసుపత్రి సిబ్బంది, మున్సిపల్ కమిషనర్ పతి శ్రీహరి, టీడీపీ నాయకులు నెల్లూరి సదాశివరావు, షేక్ టీడీపీ కరీముల్లా, పఠాన్ సమాధ్ ఖాన్, మద్దుమలా రవి, జవ్వాజి మదన్ మోహన్, బండారుపల్లి సత్యనారాయణ, కామినేని సాయిబాబు, కందుల రమణ, ముప్పాళ హనుమంతరావు,ముల్లా కరిముల్లా, మురకొండ మల్లిబాబు, మారెళ్ళ ఇందిరా, ఆసుపత్రి కమిటీ సభ్యులు తదితరులున్నారు.

## ఆగస్టు 22న జెసిఐ స్కాలర్షిప్ అండ్ ఆప్టిట్యూడ్ టాలెంట్ టెస్ట్

జోన్-4 జెసి సెట్ కోఆర్డినేటర్ డాక్టర్ ఆర్ వెంకటేశ్వరరావు

**విశాఖపట్నం జూలై 5 (అఖండ భూమి న్యూస్):** జూనియర్ ఛాంబర్ ఇంటర్నేషనల్ ఆధ్వర్యంలో ప్రతిష్టాత్మకంగా నిర్వహించే జెసిఐ స్కాలర్షిప్ అండ్ ఆప్టిట్యూడ్ టాలెంట్ టెస్ట్ -2025 ఆగస్టు 22న జోన్-4 పరిధిలో ఇచ్ఛాపురం నుంచి కాకినాడ వరకు నిర్వహించనున్నట్లు జోన్-4 జెసి సెట్ కోఆర్డినేటర్ డాక్టర్ ఆర్ వెంకటేశ్వరరావు ఒక ప్రకటనలో తెలిపారు.ఈ టాలెంట్ టెస్ట్‌లో 6,7,8 తరగతుల విద్యార్థుల కోసం లెవెల్-1, 9,10 తరగతుల కోసం లెవెల్-2, ఇంటర్మీడియట్ ఫస్ట్ ఇయర్, సెకండ్ ఇయర్ (ప్లస్ వన్, ప్లస్ టు) విద్యార్థుల కోసం లెవెల్-3గా పరీక్షలు నిర్వహించబోతున్నారు. ప్రతి లెవెల్‌లో మొదటి బహుమతి గెలిచిన విద్యార్థికి రూ.1,01,000 (ఒక లక్ష వెయ్యి రూపాయలు) నగదు బహుమతి అందిస్తారు. రెండవ స్థానంలో రన్నరప్‌గా నిలిచిన విద్యార్థికి రూ.51,000 నగదు బహుమతిని అందజేయనున్నారు. అంతేకాకుండా జోన్ లెవెల్‌లో మొదటి స్థానంలో నిలిచిన విద్యార్థులను ప్రత్యేకంగా మెడల్స్‌తో సత్కరించనున్నారు. ఇంకా, ఏదైనా ఒక స్కూల్ లేదా కాలేజ్ నుంచి 100కంటే ఎక్కువ మంది విద్యార్థులు రిజిస్ట్రేషన్ చేసుకుని పాల్గొంటే, ఆ స్థాయి నుండి టాప్ త్రీ విద్యార్థులను గుర్తించి వారికి ప్రత్యేక రివార్డులు కూడా అందజేస్తారని వివరించారు. ఇలాంటి టాలెంట్ టెస్ట్‌ల ద్వారా విద్యార్థులు తమ ప్రతిభను నిరూపించుకోవడంతో పాటు భవిష్యత్తులో మరింత ఆత్మస్థైర్యం పొందుతారని, తద్వారా మరిన్ని బహుమతులు గెలిచే అవకాశాలు మరియు నాయకత్వ లక్షణాలు పెంపొందుతాయని జోన్-4 అధ్యక్షులు సంతోష్ కుమార్ తెలిపారు.విద్యార్థులను ప్రోత్సహించి ఈ టాలెంట్ టెస్ట్‌లో పాల్గొనేలా స్కూల్, కాలేజీ యాజమాన్యం ప్రోత్సహిస్తే, జెసి తరపున మెమోరాండం ఆఫ్ అండర్‌స్టాండింగ్ అందజేస్తామని జెసి జాతీయ అధ్యక్షులు అంకుర్ జుంజున్ తెలిపారు. ఈ టెస్ట్‌కి దరఖాస్తు చేసుకోవడానికి ఈ నెల 20వ తేదీ చివరి తేది అని జూనియర్ జెసి డైరెక్టర్ కార్తీక్ తెలిపారు. జోన్-4 పరిధిలోని ఇచ్ఛాపురం నుంచి కాకినాడ వరకు ఉన్న అన్ని ప్రభుత్వ, ప్రైవేటు మరియు కార్పొరేట్






పాఠశాలలు, కళాశాలల విద్యార్థులు ఈ అవకాశాన్ని ఉపయోగించుకోవాలని జోన్-4 మెంటర్ కెవి రావు సూచించారు. మరిన్ని వివరాలకు జెసి సెట్ కోఆర్డినేటర్ డాక్టర్ ఆర్ వెంకటేశ్వరరావును 8985645952 నంబర్‌లో సంప్రదించవచ్చని తెలిపారు.

## ఏపీలో వచ్చే నెలలో కొత్త రేషన్ కార్డులు




**పుల్లలచెరువు, జూలై 5 (అఖండ భూమి న్యూస్):** ఆంధ్రప్రదేశ్ లో స్మార్ట్ కార్డుల రూపంలో కొత్త రేషన్ కార్డులు పంపిణీ చేసేందుకు ప్రభుత్వం కసరత్తు చేస్తోంది. %ఱ=% కోడ్‌తో వివరాలు ప్రత్యక్షమయ్యేలా పాత కార్డుల స్థానంలో కోటిన్నర అగ్రిలో పంపిణీ చేయనుంది. నేతల ఫోటోలు లేకుండా, ప్రభుత్వ అధికారిక చిహ్నం, లబ్దిదారు ఫోటో మాత్రమే ఉండేలా చర్యలు తీసుకుంటోంది. 1.46 కోట్ల పాత కార్డులతో పాటు కొత్తగా 2 లక్షల రేషన్ కార్డుదారులకు వచ్చే నెలలో వీటిని జారీ చేయనుంది..


## అదుపు తప్పి బైక్ బోల్తా

ప్రమాదంలో ఒకరి మృతి..




**దుత్తలూరు జూలై 5 (అఖండ భూమి న్యూస్):** వరికుంటపాడు మండలం రామాపురం శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయం సమీపంలో శుక్రవారం రాత్రి అదుపు తప్పి బైక్ బోల్తా పడింది. ఈ ప్రమాదంలో దుత్తలూరు మండలం కొత్తపేట గ్రామానికి చెందిన బర్రె రవి, తాళ్లూరి కృపానందం గాయపడ్డారు. తాళ్లూరి కృపానందం (చిన్ని) పరిస్థితి విషమంగా ఉండడంతో మెరుగైన వైద్యం కోసం నెల్లూరు తరలిస్తుండగా మార్గం మధ్యలో మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. బైక్ అదుపు తప్పిందా లేక గుర్తు తెలియని వాహనం ఏదైనా ఢీ కొట్టిందా అనే విషయంపై కుటుంబ సభ్యులు ఆందోళన చెందుతున్నారు.

## పాఠశాలకు రూ 30000 పూర్వవిధ్యార్థుల సహాయం




**ఎస్ రాయవరం మండలం జూలై 5 (అఖండ భూమి న్యూస్):** మోడల్ ప్రాథమిక పాఠశాల పెదగుమ్ములూరు నందు కొన్ని సంవత్సరాలుగా పనిచేయని మోటార్ కారణంగా విద్యార్థులకు రన్నింగ్ వాటర్ లేని కారణంగా టాయిలెట్స్ నిర్వహణ సమస్య ఏర్పడింది.స్థానికుడైన ప్రధానోపాధ్యాయుడు చోడిశెట్టి సత్యనారాయణ మరియు పాఠశాల పూర్వ విద్యార్థుల సహకారంతో 30000 రూపాయలతో బోర్ వెల్ బాగుచేయించి కొత్త మోటారు వేయించడమైనది.సహాయసహకారాలు అందించిన వారు ఎన్ ఆర్ ఐ లు అచ్యుతరావు అంబరీష్ మరియు కొప్పిశెట్టి శివ, బొడ్డా సత్తిబాబు, వరే రవి,సుబ్రహ్మణ్యం ఉపాధ్యాయులు వెల్చూరి గంగరాజు ,రాజారమేష్, సురేష్, గణేష్ పాఠశాల చైర్మన్ రమణ . పాఠశాల విద్యార్థులు గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.

## వేటర్నరీ హాస్పిటల్ ప్రపంచ జూనోసిస్ దినోత్సవం"



**యలమంచిలి జూలై 5 (అఖండ భూమి న్యూస్):** యలమంచిలి ఏరియా వెటర్నరీ హాస్పిటల్ నందు, ఆదివారం ఉదయం 9 గంటల నుండి ఉచితంగా రేబిస్ వ్యాధి నిరోధక టీకాలు వేయబడును, కావున పెంపుడు కుక్కలు యజమానులు ఈ యొక్క అవకాశాన్ని వినియోగించుకుంటారని మరియు జంతువుల నుంచి మనుషులకు సంక్రమించే జెనెటిక్ వ్యాధుల రాబిస్, స్వైన్ ఫ్లూ బర్డ్ ఫ్లూ, బ్రూ సెల్లోసిస్, లెప్ట్ ఫిరోసిస్ వంటి వ్యాధుల గురించి అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు ఈ కార్యక్రమానికి పసుపు ప్రేమికులు మరియు దీని గురించి తెలుసుకొనే ఆసక్తి కలిగిన ఉన్న ప్రజలు వచ్చి సద్వినియోగం చేసుకోవాలని డాక్టర్ గంగాధర్ తెలిపారు ఉచితంగా వైద్యం పొందవచ్చునని తెలిపారు ఈ అవకాశాన్ని ప్రజలు వినియోగించుకోవాలని ఏరియా ప్రాంతీయ ఆసుపత్రి పశువైద్యశాల పశు వైద్యశాల సహాయ సంచాలకులు డాక్టర్ సిహెచ్ ఎమ్ ఎమ్ గంగాధర్ ఎలమంచిలి వారు తెలియజేసారు.

## బంగారు రాజు గారికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన నాతవరం మండలం ప్రజలు



**అనకాపల్లి జిల్లా నాతవరం మండలం జూలై 5 (అఖండ భూమి న్యూస్):** నర్సీపట్నం కృష్ణ ప్యాలెస్ అధినేత బంగారు రాజు గారికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన నాతవరం మండలం అభిమానులు ఆయన నిండు నూరేళ్ళ ఆయురారోగ్యాలతో ఉండాలని సేవా భావం కలిగిన బంగారు రాజు గారికి మండలంలో గల అభిమానులు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు

## కూటమి ప్రభుత్వం అందిస్తున్న పథకాలను ప్రజల్లోకి తీసుకుని వెళ్లాలి



**చెరుకుపల్లి జూలై 5 (అఖండ భూమి న్యూస్):** కూటమి ప్రభుత్వం ప్రజలకు అందిస్తున్న పథకాలను ఎప్పటికప్పుడు కార్యకర్తలు ప్రజల్లోకి తీసుకువెళ్లి వారిని చైతన్యం చేయాలని తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు ఎం ఆర్ కె మూర్తి అన్నారు. తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా శనివారం మండల కేంద్రమైన చెరుకుపల్లిలో పార్టీ నాయకులు, కార్యకర్తలు తో సమావేశం నిర్వహించారు. కార్యక్రమానికి చెరుకుపల్లి గ్రామ పార్టీ అధ్యక్షులు సొంటి వెంకట సుబ్బారావు అధ్యక్షత వహించారు. కార్యక్రమంలో రాష్ట్ర బీసీ సెల్ నాయకులు దీవి రాంబాబు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత గ్రామాల్లో కోట్ల రూపాయలతో సీసీ రోడ్ల నిర్మాణం చేపట్టిందన్నారు. మండల పార్టీ మాజీ అధ్యక్షులు మల్లాది రామకృష్ణ మాట్లాడుతూ గత ప్రభుత్వం ల్యాండ్ టైటిల్ యాక్ట్ తో ప్రజా,రైతుల భూములను తాకట్టు పెట్టాలని చూసిందని కానీ కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే జరిగిన అక్రమాలపై విచారణ జరిపి గత వైసిపి ప్రభుత్వ విధానాన్ని రద్దుచేసి ఎవరు భూములు వారి పేరు మీద ఉండేటట్లుగా ప్రభుత్వం కొట్టదిట్టమైన భూ సంరక్షణ చట్టాన్ని అమలుపరిచిందనిఆయన గుర్తు చేశారు. ప్రతి ఇంటిలో ఎంతమంది పాఠశాల విద్యార్థులు ఉంటే అంతమందికి తల్లికి వందనం నిధులను వారి ఖాతాలో జమ చేసిన ఘనత తెలుగుదేశం పార్టీకి దక్కుతుందని ఆర్యవైశ్య నాయకులు విశ్వం శెట్టి శ్రీనివాసరావు అన్నారు. అధికారంలోకి వచ్చిన సంవత్సరకాలంలో 98% హామీలను అమలుపరిచిన కూటమి ప్రభుత్వాన్నిదని చెరుకుపల్లి గ్రామ పార్టీ అధ్యక్షులు సొంటిసుబ్బయ్య అన్నారు. కార్యక్రమంలో బాపట్ల జిల్లా పార్లమెంటరీ పార్టీ నాయకులు కొండల వెంకటేశ్వరరావు, దుర్గా రెడ్డి, నాగుల నరేంద్ర, సుబ్బారావు, బొడ్డు శివయ్య, నాగుల పున్నారావు ,సొంటి కోటయ్య, పలువురు పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## నేటికీ వంద రోజులు...



**కావలి, జూలై 5 (అఖండ భూమి న్యూస్):** అభ్యుదయ చారిటబుల్ ట్రస్ట్ అధ్యక్షులు పఠాన్ ఖాదర్ బాష ఆధ్వర్యంలో కావలి తుమ్మల పెంట రోడ్ లో మునిసిపల్ పాఠశాల ఎదురుగ చలివేంద్రము(కూలింగ్ వాటర్ )ఏర్పాటుచేసి 100రోజులు అయిన శుభ సందర్భముగా వివిధ స్వచ్ఛంద సంస్థల,నిర్వాహకులు, ఆత్మీయులు, శ్రేయోభిలాషులు సమక్షంలో కేక్ కట్ చేసి ఘనంగా వేడుకలు,హర్ష ధ్వనులమధ్య నిర్వహించడం జరిగింది.ముందుగ పాఠశాల ప్రాంగణంలోఉన్న నవభారత రాజ్యాంగ నిర్మాత,భారతరత్న డాక్టర్ %దీ=% అంబేద్కర్,శ్రీమతి రమాబాయి అంబేద్కర్,విగ్రహాలకు పుష్పమాలలను సమర్పించి, తదుపరి రెండు మొక్కలను నాటడం జరిగింది.ఈ సందర్భముగా,గౌరవ అతిధి అతిధి,వివిధస్వచ్ఛంద సంస్థల గౌరవ అధ్యక్షులు షేక్.ఖాదర్ బాష ప్రసంగిస్తూ అభ్యుదయ చారిటబుల్ ట్రస్ట్ అధ్యక్షులు పఠాన్ ఖాదర్ బాష,సౌమ్యులు అందరికి చిరపరిచితులు,చిరువ్యాపారం చేసుకొంటు సామాజిక సేవా కార్యక్రమములు చేస్తు అందరి, ప్రేమపూర్వక మన్ననలు పొందుతున్నారు.వేసవి కాలం లో ప్రతి రోజు వివిధ పనులమీద, ఎంతోమంది పట్టణమునకు వస్తుంటారని,అలాగే విద్యార్థులు పాఠశాలలకు,కళాశాలలకు వస్తుంటారని వారికి దాహార్తి తీర్చుటకు స్వంత నిధులతో, మరియు మనసున్న దాతల సహకారంతో ఇటువంటి మంచి కార్యక్రమములు చేస్తున్నారని, అభినందనీయమని ముఖ్యంగ పేద,బడుగు,బలహీన వర్గాల వారికి,సేవా దృక్పధంతో ఉపయోగపడే కార్యక్రమములు చేస్తున్నారని మా స్వచేంద సంస్థ లు ఖాదర్ బాష కు సంపూర్ణ మద్దతు తెలుపుతున్నామని తెలిపారు.పై కార్యక్రమంలో వాయిస్ అఫ్ ముస్లిం మైనారిటీ, మొఘల్ సలీం బేగ్,మీకోసం సేవా సంస్థ రాయపాటి దిలీప్ కుమార్,రత్నమ్మ ఫౌండేషన్, ప్రసాద్ రావు, విశ్రాంతఉపతహసీల్ దార్ మొఘల్ శిరాజ్ బేగ్,సంయుక్త సేవా సంస్థ సురేంద్ర, జాగో సయ్యద్ జమీర్,టైం టు హెల్ప్ %చీ%.రమేష్,, రఫీ అహమ్మద్ %పీజీ%,ఘంటసాల రామచంద్రయ్య, ప్రభయ్య, భాస్కర్,తదితరులు పాల్గొన్నారు.

Editor, Printed, Published and Owned by"MASAPOGU ESWARAIAH ,"H.No - 77/1361-E-2-2-E, Faruk Nagar, (Srinivasa Nagar), Aditya Nagar, Kallur Estate, Kallur(M), Kurnool Dist-518003, Andhra Pradesh, R N I , APTEL 2 0 2 2 / 8 4 0 4 2"Printed at SK PUBLICATIONS, S.NO-46-683-A, BUDHAWARA PETA, KURNOOL DIST-518002, AP. E-mail : akhandabhoomitelugudaily@gmail.com, Cell : +91 9440912389, 9490315559

# వైసిపి ప్రభుత్వంలోనే అభివృద్ధి...

## వైసీపీ మండల కన్వీనర్ బొమ్మన రవీంద్రనాథ్ రెడ్డి





**వెల్దుర్తి జూలై 04 (అఖండ భూమి న్యూస్):** వెల్దుర్తి పట్టణమునందు చేసిన అభివృద్ధి పనులు వైసిపి ప్రభుత్వం లోనే జరిగాయని వైసీపీ మండల కన్వీనర్ బొమ్మన రవీంద్రనాథ్ రెడ్డి అన్నారు. శుక్రవారం స్థానిక వైసిపి కార్యాలయం నందు విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వైసిపి మండల కన్వీనర్ మాట్లాడుతూ టిడిపి ప్రభుత్వం వచ్చి సంవత్సరం అయినప్పటికీ ప్రభుత్వ పథకాలను అమలు చేయడంలో జాప్యామహిస్తుందన్నారు. జగన్మోహన్ రెడ్డి నవరత్నాలు క్యాలెండర్ ముద్రించిన విధంగా ప్రజలకు అమలు చేస్తూ వచ్చాడన్నారు. టిడిపి పార్టీ నాయకులకు అధికారులు ఎందుకు సహకరించడం లేదని ప్రశ్నించారు. ప్రజలకు సేవలు అందించే విషయంలో అధికారులతో పని చేయించుకోవాలి అన్నారు. వ్యక్తిగతంగా దుర్భాషలాడడం సరైన పద్ధతి కాదని హితవు పలికారు. వైసీపీ ప్రభుత్వంలో కొంత అభివృద్ధి జరిగినా టిడిపి ప్రభుత్వంలో నిధులు తీసుకొచ్చి ప్రజలకు పనులు చేయాలని అన్నారు. మీ పార్టీలోనే కొమ్ములాటలు ఉన్నాయని తెలిపారు. పార్టీలో కోవార్డులు ఉంటే మాకేంటి సంబంధం అని విమర్శించారు. వైసీపీ ప్రభుత్వంలో 3 కోట్ల 50 లక్షలతో క్రిష్ణగిరి వాటర్ పైప్లైన్ నడిపిస్తే చెరుకులపాడు గ్రామానికి చెందిన ముద్దాయిలు పైప్ లైన్ పగలగొట్టారని తెలిపారు. పైప్లైన్ స్కీం విషయంలో మెయింటినెన్స్ మీ వైసిపి నేతలపై ఉంది కదా అని ఓ విలేఖరి అడిగిన ప్రశ్నకు సమాధానం సక్రమంగా ఇవ్వలేదు. వైసీపీ ప్రభుత్వంలో ఇంటింటికి కొళాయిలు అందించామన్నారు. వెల్దుర్తి పట్టణానికి నీటి కొరత చేయించిన ఘనత వైసిపి ప్రభుత్వానిదే అని అన్నారు. వాటర్ మెన్లను బెదిరించి నీటిని పెట్టమని చెప్పడం ఎంతవరకు సమంజసం అని అన్నారు. అదేవిధంగా బొమ్మిరెడ్డి పల్లె సుబ్బరాయుడు వెల్దుర్తి మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ మహిళా ఉంది కదా అని అవగాహన లేకుండా బట్టలు ఊడదీసి కొడతాం అని అనడం ఎంతవరకు సమంజసం అని సవాలు విసిరారు. వెల్దుర్తి పట్టణంలోని ప్రజలు ఎన్నికల అనంతరం కలిసిమెలిసి తిరుగుతారని అన్నారు. వెల్దుర్తి పట్టణంలో కక్షలు కార్పన్యాలు లేకుండా జీవనాలు కొనసాగిస్తున్నారని అన్నారు. వెల్దుర్తి పట్టణాన్ని మరో బొమ్మిరెడ్డి పల్లె గా చేయొద్దని పేర్కొన్నారు. టిడిపి ప్రభుత్వం వచ్చిన తర్వాతే విద్యుత్ కోతలు, తాగునీటి కొరత, సమస్యలన్నీ టిడిపి నాయకుల వల్లే వచ్చిందని తెలిపారు. వైసీపీ ప్రభుత్వంలో ఏకపక్షపాలన సాగిందన్నారు. టిడిపి ప్రభుత్వంలో గల్లికోగ లీడర్ తయారయ్యారని అన్నారు. టిడిపి నాయకుల మాదిరిగా గల్లి రాజకీయాలు చేయమని విమర్శించారు. ప్రజల సేవ చేయండి సర్పంచ్ పదవులు, ఎంపీటీసీ, జడ్పిటిసి, ఎంపీపీ, స్థానాలు గెలుచుకొని ప్రజాసేవ చేయాలే తప్ప ఒకరిపై ఒకరు బురద జల్లు కోవడమే సరిపోయింది అని ఎద్దేవా చేశారు. ఈ కార్యక్రమంలో మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ ముత్యాల శైలజ, జడ్పిటిసి దాది పోగు సుంకన్న, వైసిపి నాయకులు గట్టు హరీఫ్, అనకల బాలరాజు, అనిల్ రెడ్డి, ముత్యాల పెద్దన్న, సాకలి మధు, రాజు తదితరులు పాల్గొన్నారు.

## ప్రశాంతంగా ఉన్న గ్రామాలలో

# చిచ్చు పెట్టింది వైసిపి నాయకులే






**వెల్దుర్తి జూలై 5 (అఖండ భూమి న్యూస్):** ప్రశాంతంగా ఉన్న గ్రామాలలో ఫ్యాక్షన్స్ ఇచ్చి రేపింది వైసీపీ నాయకులేనని టిడిపి సీనియర్ నాయకులు బొమ్మిరెడ్డి పల్లె సుబ్బరాయుడు విమర్శించారు. స్థానిక వెల్దుర్తి పట్టణంలోని టిడిపి కార్యాలయం నందు శనివారం విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా టిడిపి నాయకులు వైసిపి నాయకులు అనవసరమైన వాగ్దానాలు చేసి ప్రజలను రెచ్చగొట్టే విధంగా మీడియా ముందు తెలపడం ఎంతవరకు సమంజసం అని విమర్శించారు. దళిత సర్పంచును మేము గౌరవిస్తాం. అంతేగాని అనవసరమైన మాటలు మాట్లాడే నీచ సంస్కృతి మీది అన్నారు. వెల్దుర్తి మండలంలో వైసీపీ ప్రభుత్వంలో అభివృద్ధి ఎక్కడ చేశారని ప్రశ్నించారు. టిడిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఒక సంవత్సరంలోపే 50 లక్షల అభివృద్ధి పనులు చేసిన ఘనత టిడిపికి దక్కుతుందని తెలిపారు. వైసీపీ ప్రభుత్వంలో ఐదు సంవత్సరాలుగా ఉన్న ఎక్కడ కూడా మీ అభివృద్ధి కనపడలేదని తెలిపారు. గ్రామ సచివాలయాలు, నాడు నేడు, దోచుకోవడం దాచుకోవడం వీటికి రియార్టీ ఇచ్చినంత ప్రజల సమస్యల గురించి గానీ ప్రజల గురించి గానీ ఆలోచన చేసిన దాఖలాలు లేవన్నారు. 3 కోట్ల 50 లక్షల తో క్రిష్ణగిరి నుండి వెల్దుర్తి మండలానికి తెచ్చిన స్కీము గత టిడిపి ప్రభుత్వ హయాంలోనే తెచ్చామన్నారు. ఆ స్కీము ను సక్రమంగా వినియోగించకుండా నా చిరాకు పైపులైన్లు వేయించి వాటిని మెయింటెనెన్స్ చేయలేకపోయారన్నారు. అదేవిధంగా వెల్దుర్తి పట్టణానికి జల్జీవన్ స్కీం కింద ఒక కోటి 80 లక్షల నిధులు వస్తే ఏ ఇంటికి మీరు కొళాయి కనెక్షన్ ఇచ్చారని ప్రశ్నించారు. ఇంటింటికి కొలాయి ఇవ్వకుండా ఈ నిధులను పైప్లైన్ కి అనవసరంగా వాడి ఒకచోట ఖర్చు పెట్టాల్సిన నిధులు మరొక చాట ఖర్చు పెట్టి మరల దానికి కూడా బిల్లులు చేసుకొని లూటీచేసిన ఘనత మీది అన్నారు. టిడిపి పార్టీలో సవ లక్ష సమస్యలు ఉంటాయి అవి మీకు అవసరం లేదు. మా ప్రభుత్వంలో మా అధికారులతో ప్రజలకు సేవలు చేయించుకుంటాము అంతేగాని. అధికారులు మాకు పనులు చేయడం లేదని ఎక్కడ కూడా మా ప్రస్తావనలేదని అన్నారు. అన్ని అబద్ధపు ప్రచారాలే అని పేర్కొన్నారు. మాటలు మాట్లాడే ముందు తెలుసుకొని మాట్లాడితే బాగుంటుందన్నారు. లేకపోతే ఇబ్బందులు ఎదుర్కోవాల్సిన అవసరం వస్తుందని హెచ్చరించారు. మా పార్టీలో 100 గ్రూపులు ఉంటాయి మీకేంటి సంబంధం మీరెవరు మమ్మల్ని విమర్శించడానికి అని ఏకిపారేశారు. రానున్న స్థానిక ఎన్నికలలో మేమందరం కలిసికట్టుగా ఎమ్మెల్యే కె.ఇ శామ్ బాబు ఆదేశాల మేరకు పనులు చేస్తాం వైసిపి పార్టీకి దమ్ము ధైర్యం ఉంటే బరిలోకి దిగండి ఎవరిని పొరకలతో కొడతారో మీకే తెలుస్తుంది. మా టిడిపి నాయకులు ఇచ్చిన వార్డు మెంబర్ల మీద మీరు ఎంపీపీ పదవి చేశారు. ఎంపిటిసిలు మేము బరిలోకి దిగలేదు కాబట్టి మీరు ఏకగ్రీవంగా చేసుకున్న ప్రజాప్రతినిధులను అడ్డుపెట్టుకొని మాట్లాడడం సరైనది కాదు అన్నారు. వ్యక్తిగతంగా, వెంగంగా మాట్లాడడం సరైన పద్ధతి కాదు పద్ధతి మార్చుకోకపోతే తగిన మూల్యం వైసిపి నాయకులు చెల్లించుకుంటారని హితోపలికారు . ఈ కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షులు టి బలరాం గౌడ్, తెలుగు యువత అధ్యక్షులు గుండ్రాతి సుధాకర్, టిడిపి యూత్ నాయకులు రమాకాంతరెడ్డి, కలగొట్ల సర్పంచ్ తోల్ల మదిలేటి, రామకృష్ణ ఆచారి, ఎర్ర బజారు, మోష, రామాంజనేయులు, తదితరులు పాల్గొన్నారు.

## వైసిపి నాయకులు నోరు అదుపులో ఉంచుకోకపోతే

# మూల్యం చెల్లిస్తారు.. మాజీ ఎంపీపీ జ్ఞానేశ్వర్ గౌడ్





**వెల్దుర్తి జూలై 5 (అఖండ భూమి న్యూస్):** వైసిపి నాయకులు నోటిని అదుపులో ఉంచుకోకపోతే తగిన మూల్యం చెల్లిస్తారని మాజీ ఎంపీపీ టిడిపి టిడిపి నాయకులు జ్ఞానేశ్వర్ గౌడ్ హెచ్చరించారు. వెల్దుర్తి పట్టణంలోని తన స్వగృహం నందు శనివారం పాత్రికేయుల సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. టిడిపి నాయకుల మధ్య సవ లక్ష విభేదాలు ఉంటాయి అన్నారు. వైసిపి నాయకులకు ఏ విషయం ఎలా మాట్లాడాలో తెలుసుకోకపోతే ఇబ్బందులు పడతారన్నారు. మా నాయకుడు వైసిపి సర్పంచ్ ముత్యాల శైలజను మహిళ సర్పంచ్ గా మేము గౌరవించామన్నారు. బట్టలు ఊడదీసి కొడతామన్నది ఆమెను కాదు అని పేర్కొన్నారు. బుడంకాయల దొంగ అంటే భుజాలు తడుముకోవడం ఎందుకు అన్న రీతిలో సమాధానం ఇచ్చారు. ఎమ్మెల్యే కే ఈ శ్యాం బాబు ఆదేశాల మేరకు మేము అందరం కలిసికట్టుగా పనిచేస్తామన్నారు. మాపై బురదజల్లే వ్యవహారాలు మానుకుంటే మంచిదన్నారు. పంచాయతీ కార్యాలయంలో అడుగడుగునా అవినీతి చేసిన ఘనత వైసీపీ ప్రభుత్వంలో మీ సర్పంచును అడ్డుపెట్టుకొని లక్షల్లో కొల్లగొట్టారని దుయ్యబట్టారు. వైసీపీ ప్రభుత్వంలో పన్ను వసూలు చేయకుండా భ్రష్టు పట్టించిన నీచ సంస్కృతి వైసిపి పార్టీ దేనిని అన్నారు. ఇంకా మీకు ఎక్కడ ప్రజా ధారణ ఉందని అనుకుంటున్నారు. మీ జగన్మోహన్ రెడ్డి పరిపాలన చూసి 11 సీట్లకు ప్రజలు ఇవ్వడం సిగ్గుచేటు కాదా అని ప్రశ్నించారు. కల్లబొల్లి మాటలు చెప్పి దళిత సర్పంచ్ను అడ్డుపెట్టుకొని మాట్లాడడం మీ వైసీపీ పార్టీ దిగజారుడు ప్రజలు చూస్తున్నారన్నారు. అధికారుల పర్యవేక్షణ లేకుండా సర్పంచ్ సొంత నిర్ణయాలు తీసుకొని సిసి రోడ్లు మురికి కాలువలు నిర్మిస్తే బిల్లులు రావు అన్నారు. గత ప్రభుత్వంలో టిడిపి హయాంలో చేసిన పనులు మేము ఒక పద్ధతిగా బిల్లులు శాంక్షన్ చేయించుకున్నాము తప్ప మీలాంటి నీచ సంస్కృతికి దిగజారలేదని తెలిపారు. వైసీపీ ప్రభుత్వంలో ఎంపీపీ పదవి జ్ఞానేశ్వరుడి పుణ్యమేనని తెలిపారు. మనుషులను చులకనగా చేసి మాట్లాడితే సహించమని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి ఐజయ్య, వీరభద్రుడు, రత్నపల్లి ఆనందు, వెంకటేశ్వర్లు, కరెంటు హరి, బాలరాజు, నాయకంటి హరి, నాగ సురేంద్ర, పూల రాముడు, తదితరులు పాల్గొన్నారు.

## మలబార్ గోల్డ్ పరిశ్రమకు అనుమతించొద్దు

-కార్పొరేట్ వ్యవస్థ వచ్చాక ఉపాధిని కోల్పోయాం..

-భార్య పిల్లలకు కడుపునిండా తిండి పెట్టలేక పోతున్నాం..

-పరిశ్రమను అనుమతిస్తే ఆత్మహత్య చేసుకోవలసిన పరిస్థితి..

-విశ్వబ్రాహ్మణ సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ మహిపాల్ చారి..



**నిజామాబాద్ జిల్లా ప్రతినిధి మనోహర్ జూలై 5 (అఖండ భూమి న్యూస్):** ఆర్మూర్, మలబార్ గోల్డ్ పరిశ్రమను ప్రభుత్వం అనుమతించొద్దని డిమాండ్ చేస్తూ శనివారం విశ్వబ్రాహ్మణులు. స్వర్ణకారులు ఆర్డీవో కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించి వినతి పత్రాన్ని అందజేశారు. అనంతరం అఖిల భారతీయ విశ్వకర్మ మహాసభ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ మహిపాల్ చారి మాట్లాడుతూ కార్పొరేట్ వ్యవస్థలు వచ్చాక విశ్వబ్రాహ్మణులు ఉపాధి కోల్పోయి చర్చి బ్రతుకుతున్నామని, భార్య పిల్లలకు కడుపునిండా తిండి పెట్టలేని పరిస్థితి వచ్చిందని, మలబార్ గోల్డ్ పరిశ్రమకు అనుమతిస్తే విశ్వబ్రాహ్మణులు, స్వర్ణకారులు ఆత్మహత్యలు చేసుకోవలసిన పరిస్థితి ఏర్పడుతుందని ఎట్టి పరిస్థితుల్లో మలబార్ గోల్డ్ పరిశ్రమకు అనుమతించొద్దని, అనుమతులు ఉంటే వెంటనే రద్దు చేయాలని ఆయన ప్రభుత్వాన్ని వేడుకున్నారు. రాజీవ్ వికాసం పథకంలో విశ్వబ్రాహ్మణులను చేర్చాలని, పింఛన్ పథకం వర్తింపజేయాలని, స్వర్ణకారులకు 100 యూనిట్ల వరకు ఉచితంగా కరెంటు ఇవ్వాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు. ఈ ధర్నాలో వేల్పూర్ మండల అధ్యక్షుడు నూనె గంగాధర్, ఆర్మూర్ జనరల్ సెక్రటరీ శ్రీరామ్ నరసయ్య, యువజన సంఘం అధ్యక్షుడు రాగి నరేష్, విశ్వబ్రాహ్మణులు, స్వర్ణకారులు తదితరులు ఉన్నారు.

## మట్కా ఆడుతున్న ముగ్గురు అరెస్ట్




**నిజామాబాద్ జిల్లా ప్రతినిధి మనోహర్ జూలై 5 (అఖండ భూమి న్యూస్):** ఆర్మూర్, పోలీస్ స్టేషన్ పరిధిలోని పెర్కిట్ గ్రామానికి చెందిన మహమ్మద్ ఎజాజ్, షేక్ అబీద్, మహమ్మద్ జాకీర్ హుస్సేన్ లు ముగ్గురు శుక్రవారం రాత్రి మహారాష్ట్ర కు చెందిన గోల్ అనే వ్యక్తితో ఆన్లైన్ మట్కా ఆడుతూ ఫోన్ పే ద్వారా డబ్బులు పంపిస్తుండగా ఆర్మూర్ పోలీసులు చాకచక్యంగా వ్యవహరించి వారిని పట్టుకుని వారి వద్ద నుండి 6 వేల రూపాయల నగదు, మూడు సెల్ ఫోన్లను స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్హెచ్ ఓ సత్యనారాయణ శనివారం తెలిపారు.

## బిజెపి కార్మిక, రైతు, ప్రజా వ్యతిరేక విధానాలపై జరిగే సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయండి

సిఐటియు జిల్లా కార్యదర్శి చంద్రమోహన్ పిలుపు...



**రంగారెడ్డి జూలై 5 (అఖండ భూమి న్యూస్):** జులై 9న జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో అన్ని వర్గాల ప్రజలు, కార్మికులు, కర్షకులు, వలస కార్మికులు పాల్గొని విజయవంతం చేయాలని సిఐటియు జిల్లా కార్యదర్శి చంద్రమోహన్ పిలుపునిచ్చారు. శనివారం నాడు రంగారెడ్డి జిల్లా ఎల్బీనగర్ సమీపంలోని ఆటోనగర్ లోగల టి సి ఐ ఫైట్ ఇండియా లిమిటెడ్ పరిశ్రమ ముందు జరిగిన సమావేశంలో ఆయన జిల్లా ఉపాధ్యక్షులు కీసర నర్సిరెడ్డి తో కలిసి మాట్లాడుతూ అనేక సంవత్సరాల తరబడి పోరాడి సాధించిన కార్మిక చట్టాలను కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం రద్దుచేసి, కార్మికులను యాజమాన్యాలకు కట్టు బానిసలుగా మార్చే నాలుగు లేబర్ కోడ్లను తయారు చేసిందని ఆరోపించారు. వర్గానికి అత్యంత ప్రమాదకరమైన నూతన లేబర్ కోడ్లను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. సిఐటియు తోపాటు ఇతర కార్మిక సంఘాల ఆధ్వర్యంలో జూలై 9న చేపట్టిన సార్వత్రిక సమ్మెలో కార్మిక వర్గం పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ప్రస్తుతం పెరుగుతున్న ధరలకు అనుకూలంగా కార్మికులకు కనీస వేతనం 26వేల రూపాయల నిర్ణయించి అమలు చేయాలని డిమాండ్ చేశారు. కాంట్రాక్ట్, ఔట్సోర్సింగ్ ఫిక్స్ టర్మ్ ఎంప్లాయిమెంట్ అప్రెంటిస్, శిక్షణ వంటి రూపాలలో వివిధ పదకాల కింద పనిచేస్తున్న కార్మికులకు హై పెన్షన్ స్కీమ్ వర్తింపజేయాల్సిన బాధ్యత కేంద్ర ప్రభుత్వంపై ఉందని గుర్తు చేశారు. కార్మికులకు కనీస పెన్షన్ తొమ్మిది వేల రూపాయలు అందించేందుకు ప్రభుత్వం వెంటనే పార్లమెంటులో బిల్లు రూపొందించి అమలు చేయాలని డిమాండ్ చేశారు. వ్యవసాయ కార్మికులకు సహా అన్ని తరగతుల కార్మికులకు సామాజిక భద్రత కల్పించి, పాత పెన్షన్ పథకాన్ని పునరుద్ధరించాలని ప్రభుత్వానికి సూచించారు. కార్మిక సమస్యల పరిష్కారం కోసం జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె విజయం ద్వారా కేంద్ర ప్రభుత్వం మెడలు వంచేందుకు కార్మిక వర్గం ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వివిధ పరిశ్రమల కార్మికులు, కార్మిక సంఘ నాయకులు, తదితరులు పాల్గొన్నారు...

## జనావాసాల మధ్యలో సెల్ టవర్ నిర్మాణం ఆపాలి

మున్సిపల్ కమిషనర్ కు వినతిపత్రం అందజేసిన కాలనీవాసులు....



**ఆలేరు జూలై 5 (అఖండ భూమి న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మున్సిపాలిటీ పరిధిలోని ఏడవ వార్డు లోని సుభాష్ నగర్ కాలనీ జనవాసాల మధ్యలో నిర్మిస్తున్న టవర్ నిర్మాణాన్ని వెంటనే ఆపాలని కోరుతూ శనివారం నాడు కాలనీవాసులు మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ కు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజల ఆరోగ్యాలు, గర్భిణీ స్త్రీలు, చిన్నపిల్లలపై ఈ టవర్ వలన అనేక దుష్పరిణామాలు జరుగుతాయని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో పెట్టుకొని టవర్ నిర్మాణాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈ వినతి పత్రాన్ని ఫాక్స్ ద్వారా ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య, జిల్లా కలెక్టర్ హనుమంతరావు, మదన కలెక్టర్ భాస్కరరావు లకు పంపించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాలనీవాసులు గడ్డం విజయలక్ష్మి, తాళ్లపల్లి మహేష్, శాగంటి కృష్ణ, లావణ్య, ఎం యాదగిరి, బొడ్డు కృష్ణ హరి, రమాదేవి, తదితరులు పాల్గొన్నారు....

## దశదినకర్మలో పాల్గొన్న క్యామ



**ఇబ్రహీంపట్నం జూలై 5 (అఖండ భూమి న్యూస్):** రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీ పరిధిలోని షేరిగూడ కు చెందిన బొడ్డు రామ్ రెడ్డి దశదినకర్మ శనివారం నాడు జరిగింది. ఈ కార్యక్రమానికి భువనగిరి పార్లమెంటు నియోజకవర్గ ఇంచార్జి, బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు క్యామ మల్లేష్ హాజరై రాంరెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి, మన ధైర్యం కల్పించారు. ఈ కార్యక్రమంలో వివిధ రాజకీయ పార్టీల నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు....

## బాసర త్రిబుల్ ఐటీ కి ఎంపికైన ఆలేరు విద్యార్థులు




**ఆలేరు జూలై 5 (అఖండ భూమి న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణ కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థిని సౌమ్య బాసర త్రిబుల్ ఐటీ కి ఎంపిక అయినట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు దాసరి మంజుల తెలిపారు. శుక్రవారం నాడు విడుదల చేసిన ఫలితాలలో సౌమ్య ఎంపిక అయినట్లు చెప్పారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు, ఉపాధ్యాయులు సౌమ్యను ఘనంగా సత్కరించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు 2000 రూపాయల నగదును అందజేసి, ప్రత్యేక అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సౌమ్య మాతృమూర్తి, సోదరుడు, ఉపాధ్యాయులు, విద్యార్థులు సౌమ్యను అభినందించారు. 2024 25 విద్యా సంవత్సరంలో 542 మార్కులు సాధించి పాఠశాలలో ప్రథమ స్థానాన్ని దైవసం చేసుకున్నట్లు ఈ సందర్భంగా గుర్తు చేశారు. ప్రభుత్వ పాఠశాలలోనే నాణ్యమైన విద్యను అందిస్తున్నామని అన్నారు. ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయాల్సిన బాధ్యత మన అందరిపై ఉందని చెప్పారు.....